AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

aashithanews | akshithatelugudaily

ఆదివారం, ఆగస్టు 31, 2025 | సంపుటి : 15 సంచిక : 293 | పేజీలు : 9+8, వెల: రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : ఎం.దాస్

AKNR'S Technologies
Software Training with Placement
9493408587
# 109 1st Floor
Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
Mulesoft | Python Fullstack
Power-Bi | SQL DBA
Service Now | SAP FI/CO
Devops/Aws/Azure



## సిద్ధాంతానికి కట్టుబడ్డ యోధుడు

# సురవరం

### పేదల కోసం తపించిన మహానేత సురవరం

సురవరం ఆశయ సాధనకు కృషి

సురవరం సంస్మరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి





హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : పేదల జీవితాలలో మార్పు రావాలని.. వారి కోసం నిరంతరం శ్రమించిన గొప్ప నాయకుడు సురవరం సుధాకర్‌రెడ్డి అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తను నమ్మిన సిద్ధాంతాలను చివరి వరకు ఆచరించిన అవిశ్రాంత యోధుడని మిగతా 2లో..

## పిసి ఘోష్ కాదు..

# సిసిసి ఘోష్

### గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ నిరసన

ఎరవుల కొరతపై విమర్శలు

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్









హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న ఎరువుల సంక్షోభంపై భారత రాష్ట్ర సమితి వినూత్న నిరసన చేపట్టింది. గన్‌పార్క్ వద్ద అమరులకు నివాళి అర్పించి అసెంబ్లీకి వచ్చారు. అమరుల స్థూపం వద్ద కాసేపు నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇందులో భాగంగా కనీసం 15 రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆయన గన్‌పార్క్ వద్ద మీడియాతో మాట్లాడారు.. అసెంబ్లీ సమావేశాలు కనీసం 15 రోజులు లేదా అంతకు మించి నిర్వహించినా తాము సిద్ధమే అని కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశాన్ని సభలో పెట్టినా.. అన్నింటికీ సరైన సమాధానం ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని ఏ అంశం పైనన్కైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయ విస్తీర్ణంతో పాటు వ్యవసాయ సంక్షేమానికి మాజీ సీఎం కేసీఆర్ చేసిన కార్యక్రమాలు, పథకాల గురించి వివరిస్తామని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా సమాధానం చెబుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, అది కాంగ్రెస్ పార్టీ వేసుకున్న పీసీసీ ఘోష్ కమిషన్ అని కేటీఆర్ విమర్శించారు. వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని ఏ అంశం పైనన్కైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాము. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన మిగతా 2లో..

## చర్చించాల్సిన ఎజెండా ఖరారు

గుత్తా అధ్యక్షతన మండలి బిఏసి సమావేశం




హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అధ్యక్షతన, ఆయన ఛాంబర్ లో బిజినెస్ అడ్వైసరి కమిటీ, సమావేశం జరిగింది. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసన సభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు , డిప్యూటీ- ఛైర్మన్ బండ ప్రకాష్ , శాసన మండలి ప్రతిపక్షనేత మధుసూధనాచారి, చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి , ఎమ్మెల్సీలు మహేష్ కుమార్ గౌడ్, నెల్లికంటి సత్యం , తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ మిగతా 2లో..



## సీఎం రేవంత్‌తో సీఎస్ భేటీ

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు శాసనసభ చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణారావు సర్వీసును 7 నెలలు పొడిగిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ అయిన నేపథ్యంలో ముఖ్యమంత్రిని కలిశారు. తన సర్వీసును పొడగించినందుకు ఆయన సీఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## పరిమితి ఎత్తివేసి 42 శాతం

# రిజర్వేషన్లకు ఓకే

స్థానిక ఎన్నికలకు వర్తించేలా జీఓ

సెప్టెంబర్ లోనే స్థానిక సమరం

ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్‌ల పేర్లు సిఫార్సు

తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని నిర్ణయించింది. పంచాయతీ రాజ్ చట్టం 2018 సవరణకు ఆమోదం తెలిపిన కేబినెట్.. రిజర్వేషన్ల పరిమితిపై గత ప్రభుత్వం తెచ్చిన మిగతా 2లో..

## యూరియాపై బిఆర్ఎస్ డ్రామాలు

మండిపడ్డ వ్యవసాయ మంత్రి తుమ్మల



02

## ఆత్మనిర్భరత అత్యావశ్యకం

సఖ్యతగా ఉంటే సవాళ్లను అధిగమించవచ్చు

మారుతున్న అంతర్జాతీయ సమీకరణాలు

మోడీ చైనా పర్యటనపై సర్వత్రా ఆసక్తి

శాశ్వత మిత్రులు, శత్రువులు ఉండరన్న రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ అక్షిత ప్రతినిధి : ట్రంప్ సుంకాల బాదుడు వేళ అంతర్జాతీయ సమీకరణాలు మారు తున్నాయి. మోడీ చైనా పర్యటనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సందర్భంగా శాశ్వత మిత్రులు, శత్రువులు ఉండరని రాజ్‌నాథ్ సింగ్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం మిగతా 2లో..

## బీఏసీ నుంచి బిఆర్ఎస్ వాకౌట్

రెండు రోజులంటే ఎలా ?

వరదలపై చర్చిద్దామంటే బురద రాజకీయం !

బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : రెండు రోజులే అసెంబ్లీ నడిపిస్తామని ప్రభుత్వం అంటోందని, ప్రజా సమస్యలపై చర్చించకుండా పారిపోతున్నారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. బీఏసీ నుంచి వాకౌట్ చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వరదల గురించి చర్చిద్దామంటే బురద రాజకీయాలు చేస్తున్నారు. అసెంబ్లీ మిగతా 2లో..

## మేం అడిగితే ఇవ్వలేదే !

పీపీటీ సంప్రదాయమెక్కడ ?

సమస్యలపై చర్చకు సిద్ధం



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : ప్రతిపక్షాలకు అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చే సంప్రదాయం లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. భారత రాష్ట్ర సమితి హయాంలో తాము పీపీటీకి అవకాశం ఇవ్వాలని లేఖ ఇచ్చినట్లు గుర్తుచేశారు. అప్పుడు మిగతా 2లో..






## మాగంటి మాస్ లీడర్

మంచి మిత్రుడు

దివంగత ఎమ్మెల్యే గోపీనాథ్‌కు అసెంబ్లీ, మండలి సంతాపం

ఉభయ సభలు సోమవారానికి వాయిదా

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : తెలంగాణ శాసనసభ,మండలి సమావేశాలు ప్రారంభమ య్యాయి. నాలుగైదు రోజుల పాటు ఈ సమావేశాలు నిర్వహించే అవకాశాలున్నాయి. నూతనంగా ఎన్నికైన శాసనమండలి సభ్యులను మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సభకు పరిచయం చేశారు. అలాగే ఇటీవల మృతిచెందిన మండలి మాజీ సభ్యులు మాగం రంగారెడ్డి, రత్నాకర్ లకు సభ నివాళి అర్పించిన అనంతరం సోమవారానికి వాయిదే పడింది. అసెంబ్లీలో మరోవైపు ఇటీవల మృతి చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతికి సభ సంతాపం ప్రకటించింది. గోపీనాథ్ మృతిపట్ల సీఎం రేవంత్‌రెడ్డి మిగతా 2లో..

# యూరియాపై బిఆర్ఎస్ డ్రామాలు

## మండిపడ్డ వ్యవసాయ మంత్రి తుమ్మల



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** రాష్ట్రంలో యూరియా కొరత ఉందంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ చేసిన ఆందోళనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఫైర్ అయ్యారు. యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వం కారణమని మీకు తెలియదా అంటూ ప్రశ్నించారు. కేంద్రం వల్ల యూరియా కొరత ఉంటే మాపై విమర్శలు చేస్తారా అని బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా కావాలని చేస్తున్న డ్రామాగా ఆయన అభివర్ణించారు. రేవంత్ సర్కార్‌ను బద్నాం చేసేందుకే బీఆర్ఎస్ దిగజారుడు రాజకీయం చేస్తోందని విమర్శించారు. యూరియా సప్లైలో నిర్లక్ష్యంపై కేంద్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. యూరియాపై బీఆర్ఎస్ నేతలది కపట నాటకమని.. బీఆర్ఎస్ నాటకాలను రైతులు నమ్మరని అన్నారు. అనవసరంగా రైతులను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో యూరియా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారంబీఆర్ఎస్ నేతలు ఆందోళనకు దిగారు. ముందుగా వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ నేతలు.. యూరియా సమస్యను పరిష్కరించాలని వ్యవసాయ శాఖ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం తెలంగాణ సచివాలయం ముందు బైఠాయించి ఆందోళన చేశారు. ఈ ధర్నాలో హరీష్ రావు, కేటీఆర్, తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బీఆర్ఎస్ ఆందోళనతో సచివాలయం దగ్గర కాసేపు ఉద్రిక్తత నెలకొంది. దీనిపై మంత్రి తుమ్మల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపికి అనుకూలంగా బిఆర్ఎస్ కావాలనే ఆందోళన చేస్తోందన్నారు. ఎరువులు సరఫరా చేయని కేంద్రాన్ని నిలదీయకుండా గతంలో తాము అంతా గొప్పలు చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు.

# ఆత్మనిర్భరత అత్యావశ్యకం



(మొదటిపేజీ తరువాయి)

సంతరించుకున్నారు. ఆయా దేశాల మధ్య శాశ్వత మిత్రత్వం.. శత్రుత్వం అంటూ ఏవిరీ ఉండదని, అలాగే శాశ్వత మిత్రులు కాని, శత్రువులు కాని ఉండరని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కేవలం ఏ దేశానికి తగ్గట్లుగా ఆ దేశానికి ఉపయోగపడే శాశ్వత ప్రయోజనాలే ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే రక్షణరంగంలో ఆత్మనిర్భరత సాధించడం అత్యావశ్యకమని ఓ జాతీయ మీడియా సదస్సులో పాల్గొని మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడి ఆపరేషన్ సిందూర్ తదనంతర పరిణామాలు, ట్రంప్ టారిఫ్‌లు, ప్రధాని మోదీ చైనా పర్యటన నేపథ్యంలో భారత్ అనుసరిస్తోన్న వైఖరిని వెల్లడించారు. ప్రపంచం వేగంగా మారుతోంది. అదే సమయంలో కొత్త సవాళ్లు పుట్టుకొస్తున్నాయి. మహమ్మారులు, ఉగ్రవాదం, ప్రాంతీయ ఘర్షణలు వంటి వాటితో ఈ శతాబ్దం అత్యంత సవాలుతో కూడి ఉందని అర్థమవుతోంది. ఈనేపథ్యంలో మన వ్యూహాత్మక అవసరాల దృష్ట్యా.. ఆత్మనిర్భరత అనేది అత్యావశ్యకం అన్నారు. మనకు శాశ్వత శత్రువులు, మిత్రులు ఉండరు. శాశ్వత ప్రయోజనాలే ఉంటాయి. భారత్ ఎవరినీ శత్రువుగా పరిగణించదని కూడా వెల్లడించారు. మన రైతులు, వ్యాపారవేత్తల ప్రయోజనాలే మనకు ముఖ్యం. ప్రస్తుతం మారుతున్న భౌగోళిక రాజకీయాల కారణంగా రక్షణ పరంగా విదేశాలపై ఆధారపడటం సరైన ఎంపిక కాదని స్పష్టమవుతోందని అన్నారు. స్వావలంబన అనేది మన ఆర్థిక వ్యవస్థకు, భద్రతకు అత్యవసరం. 2014లో మన రక్షణ రంగం ఎగుమతుల విలువ రూ.700 కోట్లు ఇప్పుడది రూ.24వేల కోట్లకు చేరింది. ఈ గణాంకాలు చూస్తుంటే.. భారత్ ఒక కొనుగోలుదారుగానే మిగలకుండా ఎగుమతిదారుగా మారుతుందని వెల్లడవుతోంది. ఇక మన బలగాలు స్వదేశీ పరికరాలతో లక్ష్యాల కచ్చితత్వంతో చేసిన దాడులు.. దూరదృష్టి, సమన్వయానికి నిదర్శనం. అలాంటి సన్నద్ధత లేకపోతే ఏ మిషన్ విజయవంతం కాదని మంత్రి రాజ్ నాథ్ సింగ్ పేర్కొన్నారు. భారత్‌ను మిత్ర దేశం అంటూనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై సుంకాల మోత మోగించారు. రష్యా నుంచి ముడిచమురు కొంటున్న భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు గతంలో విధించిన 25 శాతానికి అదనంగా మరో 25 శాతం సుంకాలు విధించారు. అవి ప్రస్తుతం అమలవుతున్నాయి. ఈ తరుణంలోనే ఏడేళ్ల తర్వాత తొలిసారి ప్రధాని మోదీ చైనా పర్యటనకు వెళ్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది.అయితే ఆసియాలో బలమైన కూటమి ద్వారా అమెరికాను ఎదుర్కోవాలన్న అభిప్రాయం కూడా బలపడుతోంది. భారత్, చైనాలు సఖ్యతగా ఉంటే ఎలాంటి ఒత్తిళ్లనైనా తట్టుకోవచ్చు అంటున్నారు.

# బీఏసీ నుంచి బిఆర్ఎస్ వాకౌట్




(మొదటిపేజీ తరువాయి)

సమావేశాలు 15 రోజుల పాటు నిర్వహించాలని బీఏసీలో కోరాం. వరద నష్టాలు, ఎరువుల కొరత, గురుకులాల్లో వందకుపైగా మరణాలు, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి అసెంబ్లీలో చర్చించాలని కోరాం అని హరీశ్‌రావు తెలిపారు. వరదల మీద మాట్లాడుదామని అంటే.. వరదలు ప్రాధాన్యత కాదు బురద రాజకీయాలు మాట్లాడుకుందామని కాంగ్రెస్ ప్రభుత్వం అంటున్నదని హరీశ్‌రావు పేర్కొన్నారు. రెండే రోజులు అసెంబ్లీ జరిపి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోవాలని చూస్తుందని ఆయన ధ్వజమెత్తారు. వరదలు, ఎరువుల విరీద చర్చించాలని బీఏసీ సమావేశంలో మేం కోరాం. కానీ ఆ రెండింటి మీద చర్చించారట. అందుకే బీఏసీ నుంచి వాకౌట్ చేశాం. పదేండ్ల బీఆర్ఎస్ హయాంలో లేని సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చింది. వరదలు, యూరియా కొరతపై మాట్లాడాలని బీఆర్ఎస్ ప్రతిపాదించింది. ఈ రెండు అంశాలపై మాట్లాడాలని మేం కోరాం. వీటితో పాటు గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేక వైరల్ జ్వరాలతో బాధపడుతున్నారు. అంటు రోగాల మీద, గురుకులాల్లో కనీస సౌకర్యాలపై, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై, ఫోర్త్ సీటి పేరు విరీద జరుగుతున్న అక్రమాలు.. సీఎం కుటుంబ సభ్యుల పాత్రపై, ధాన్యం కుంభకోణంపై.. బాధ్యులపై, ప్రభుత్వ ఉద్యోగుల టీఏ, డీఏలు, పీఆర్సీపై, గోదావరి బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై, హైడ్రా కూల్చివేతలు పేదలు పడుతున్న భాదలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీస సౌకర్యాలపై చర్చించాలని కోరాం. వీటికి ప్రభుత్వం అంగీకరించలేదు. దురదృష్టం ఏంటంటే రెండే రోజులు అసెంబ్లీ జరుపుతామని అంటున్నారు. అంటే ఇవాళ రేపు, ప్రజా సమస్యల విరీద చర్చించకుండా సభను వాయిదా వేసుకొని పారిపోతున్నారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ప్రభుత్వ ధోరణి చూస్తే కాళేశ్వరం కమిషన్ రిపోర్టు పెట్టి బురద రాజకీయాలకు పాల్పడే ఆలోచనలో కనబడుతున్నారు. దాని విరీద చర్చకు సిద్ధం.. పీపీటీకి అవకాశం ఇవ్వండి.. ఒక్క రోజు కాదు నాలుగు రోజులు మాట్లాడుకుందాం అని చెప్పాం. కానీ కష్టాల్లో ఉన్న రైతులు, వరద బాధితులపై మాట్లాడాలంటే ముందుకు రావడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు విమర్శలు చేశారు. రేపు ఒక్క రోజే బీసీ బిల్లు, కాళేశ్వరం రిపోర్టుపై చర్చించి.. తర్వాత అసెంబ్లీ వాయిదా వేసుకుని పోతారట. ప్రజా సమస్యలు, రైతు సమస్యలపై ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదు. ఎరువుల మీద చర్చించడానికి, వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావడం లేదు. ప్రజాపాలన అంటే ప్రతిపక్షాల గొంతు నొక్కడమేనా..? ఎజెండా నిర్ణయించకపోవడమేనా..? ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. అర్థంపర్థం లేకుండా బీఏసీ సమావేశం జరిగింది. కేవలం బురద రాజకీయాలే తమకు ప్రాధాన్యత అన్న ధోరణిలో ప్రభుత్వం ఉందని హరీశ్‌రావు మండిపడ్డారు.

# సిద్ధాంతానికి కట్టుబడ్డ యోధుడు సురవరం



(మొదటిపేజీ తరువాయి)

కొనియాడారు. సమాజంలో అనాగరికాలు రూపుమాపేలా ఆయన ఎన్నో చైతన్య కార్యక్రమాలు చేపట్టారన్నారు.రవీంద్రభారతిలో నిర్వహించిన సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభకు సీఎం హాజరయి మాట్లాడారు. మొదటి తరంలో సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు వంటి వారు పాలమూరు జిల్లాకు వన్నెతెచ్చారు. రెండో తరంలో జైపాల్‌రెడ్డి, సురవరం సుధాకర్‌రెడ్డి వంటివారు రాజకీయాల్లో రాణించారు. జైపాల్‌రెడ్డి దక్షిణ భారత్ నుంచి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఎన్నికైన యువ ఎంపీగా ప్రజల్లో నిలిచిపోయారని అన్నారు. అదే కోవలో సురవరం సుధాకర్‌రెడ్డి కూడా గుర్తింపు తెచ్చుకున్ననేత అన్నారు. సిపిఐ కార్యదర్శిగా, ఎంపిగా ఆయన చిరస్మరణీయ సేవలు అందించారని అన్నారు. ఆయన సిద్ధాంతాలు ప్రజలకు అర్థమయ్యేలా చేస్తాం.ప్రజలకు సురవరం సుధాకర్‌రెడ్డి ఎప్పుడూ గుర్తుండేలా మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం అని అన్నారు. రాజకీయం అంటేనే అధికారం అన్నట్టుగా కొందరు వ్యవహరిస్తున్నారు. అధికారంలో ఉంటాం కానీ, ప్రతిపక్షంగా ఉండలేమన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఐదేళ్లు కూడా ప్రతిపక్షంగా వ్యవహరించేందుకు కొందరు ఇష్టపడట్లేదని పరోక్షంగా బిఆర్ఎస్‌పై విసుర్లు విసిరారు. కమ్యూనిస్టులు మాత్రం ఎన్నేళ్లు అయినా ప్రతిపక్షంలో ఉండేందుకు ఇష్టపడతారు. ప్రజల తరఫున మాట్లాడటం, పోరాడటం పెద్ద బాధ్యత. ప్రస్తుత రాజకీయాల్లో ప్రజల తరఫున పోరాడేందుకు నేతలు ముందుకు రావట్లేదు. సమస్యలపై పోరాడి.. ప్రజావ్యతిరేక ప్రభుత్వాలను దించడంలో కమ్యూనిస్టులు ముందున్నారని సీఎం వ్యాఖ్యానించారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం దిగిపోయినా కమ్యూనిస్టులే కారణమని తన నమ్మకం తనదని సిఎం అన్నారు. రవీంద్ర భారతిలో సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభకు హాజరయ్యారు రేవంత్. సురవరం చిత్రపటానికి నివాళి అర్పించారు.కమ్యునిస్టుల%శీ% టేనే ప్రతిపక్షమని అన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతం, ఆలోచన ఇంకా పెరగాలన్నారు రేవంత్. కమ్యునిజం అంటే లైబ్రరీలో దొరికే పుస్తకం కాదని.. కమ్యూనిస్టులంటేనే ప్రజల కోసం కొట్లాడే వాళ్లని అన్నారు. కమ్యూనిస్టులంటే ప్రజలకు ఓ భరోసా,నమ్మకం ఉందన్నారు. సురవరం ఉంటే ఓట్ చోరీపై మరింతగా పోరాడే వారన్నారు. మహారాష్ట్రలో నాలుగు నెలల్లో కొత్తగా కోటి మంది ఓటర్లు పుట్టుకొచ్చారని ఆరోపించారు సీఎం రేవంత్. బీహార్ లో 65 లక్షల కొత్త ఓట్లు వచ్చాయని చెప్పారు. ఓట్ల తొలగింపుతో ఈ సమస్యకు పరిష్కారం దొరకదన్నారు. సురవరం చివరి శ్వాస వరకు సీపీఐతోనే ఉన్నారని.. 65 సంవత్సరాల పాటు ఎర్రజెండా నీడనే ఉన్నారని కొనియాడారు రేవంత్. సురవరం సామాజిక చైతన్యం ఉన్నవారన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి సూచనతోనే తెలుగు యూనివర్శిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టామన్నారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, నారాయణ, మంత్రి జూపల్లి కృష్ణారావు, సీపీఎం నేత బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, గుమ్మడి నర్సయ్య, ప్రొ.హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు.






# పిసి ఘోష్ కాదు.. సిసిసి ఘోష్

(మొదటిపేజీ తరువాయి)

కాళేశ్వరం గురించి కూడా సమాధానం చెబుతాం. అసమ్మతి ఎమ్మెల్యేలకు సంబంధించిన అంశంలో స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారో చూద్దాం. ఇప్పటికే అసమ్మతి ఎమ్మెల్యేలకు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోంది, ఏ నిర్ణయం తీసుకుంటారో చూద్దాం అని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు శాసనసభను తమకు అనుకూలంగా ఉండేలా నడిపించే ప్రయత్నం చేస్తోంది. రైతుల సమస్యల పైన, రాష్ట్రంలో ఉన్న ఎరువుల సంక్షోభం పైన మాట్లాడటం లేదు. 10 సంవత్సరాల పాటు కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ రోజు కూడా ఇలాంటి ఎరువుల కొరత రాలేదు. రైతులు లైన్లలో నిలబడాల్సిన దుస్థితి రాలేదు. మరి ఎందుకు ఈరోజు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చెప్పులను లైన్లో పెట్టడం, ఆధార్



కార్డులను లైన్లో పెట్టే పరిస్థితి వచ్చింది? పండుగ రోజు కూడా రైతులు ఎరువుల కోసం లైన్లలో నిలబడి, వర్షంలో తడిసి ఇబ్బందులు పడే పరిస్థితి ఎందుకు వచ్చింది? పంట నష్టపోయిన రైతుల గురించి కానీ, భారీ వర్షాల వల్ల ఇబ్బందుల గురించి గానీ సుదీర్ఘంగా చర్చించే అవకాశం అసెంబ్లీలో ఇవ్వండి. రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ సంక్షోభం పైన అసెంబ్లీలో చర్చ పెట్టాలి అని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. 600కు పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. 75 లక్షల మంది రైతులు ఈరోజు అవస్థల్లో ఉన్నారు. రైతులకు కాంగ్రెస్ చేసిన మోసంపైన అసెంబ్లీలో చర్చ జరగాలి. ఆరు గ్యారెంటీ-ల నుంచి 420 హావిరీల అమలు వైఫల్యాల దాకా అన్ని అంశాలపైన చర్చిద్దాం. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారు, వాటి పైన చర్చ జరగాలి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తమకు అనుకూలంగా ఉండే ఒకటి రెండు అంశాల పైననే మాట్లాడే ప్రయత్నం చేస్తోంది. ప్రజల కష్టాలు, సమస్యల పైన చర్చలకు అసెంబ్లీ వేదిక కావాలి. కనీసం 15 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరగాలి. కాళేశ్వరంతో పాటు- అన్ని అంశాల పైన సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. పీసీ ఘోష్ కమిషన్ పైన కూడా కాంగ్రెస్ పార్టీకి సమాధానం చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాం అని కేటీఆర్ స్పష్టం చేశారు

# పరిమితి ఎత్తివేసి 42 శాతం రిజర్వేషన్లకు ఓకే

(మొదటిపేజీ తరువాయి)

ఆర్డినెన్స్ స్థానంలో ఈ అసెంబ్లీలో ప్రత్యేక బిల్లు ప్రవేశ పెట్టాలని నిర్ణయించింది. అసెంబ్లీ తర్వాత ప్రత్యేక జీవో తెచ్చి కులగణన ఆధారంగా తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చూస్తోంది. మొత్తానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెర దింపింది. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఎన్నికల కమీషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో శనివారం భేటీ అయిన తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు చేసింది. స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో పరిమితి ఎత్తివేయాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను గవర్నర్‌కు క్యాబినెట్ సిఫార్సు చేసింది. అసెంబ్లీ కమిటీ హాలులో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతో పాటు ఇటీవలి వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంపైనా చర్చించారు. పంటలు, రోడ్లు, ఇతర నష్టాలపై కేంద్ర ఆర్థికశాఖ సాయం కోరుతూ తీర్మానం చేశారు. కేబినెట్ వివరాలను మంత్రి పొంగులేటి మీడియాకు వివరించారు. మరోవైపు సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కూడా క్యేబినెట్ నిర్ణయం తీసుకుందని అన్నారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్‌లోగా జరపాలని కోర్టు ఆదేశించింది. మొత్తం రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి మించకూడదని గత ప్రభుత్వం 2018 ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. దీనిపై ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కు పంపింది. ప్రస్తుతం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉందన్నారు. ముస్లీం కోటా పేరుతో బీజేపీ బిల్లును అడ్డుకుంటోంది. రాష్ట్రపతి ఆమోదం తెలపకుండా ప్రధాని మోదీ సర్కార్ అడ్డుకుంటోంది. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపాలని ఢిల్లీలో నిరసన కూడా తెలిపినట్లు వెల్లడించారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను సిఫారసు చేస్తూ తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పుతో కేబినెట్ మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లను సిఫారసు చేసింది. అయితే కోదండరాం పేరుతో పాటు ఈ సారి అమీర్ అలీ ఖాన్ స్థానంలో అజారుద్దీన్ కు స్థానం కల్పించాలని నిర్ణయించారు. ఎమ్మెల్సీలుగా కోదండరాం, ఆమీర్ అలీఖాన్ నియామకాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ 2024 ఆగస్టులో సుప్రీంకోర్టులో సివిల్ అప్లికేషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్ ను విచారించిన సుప్రీం కోర్టు.. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంలో ప్రొఫెసర్ కోదండరాం, ఆమీర్ అలీ ఖాన్ కేసు విషయంలో 2025 ఆగస్టు 13 న స్టే విధించింది. 2024 ఆగస్టు 14న తాము ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల తర్వాత జరిగిన పరిణామాలు ఆ ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఉంటే ఎమ్మెల్సీల నియామకాన్ని రద్దు చేస్తామని వ్యాఖ్యానించింది. అయితే.. ఏదైనా తుది ఉత్తర్వులకు లోబడే ఉంటుందని స్పష్టం చేస్తూ.. తదుపరి విచారణను 2025 సెప్టెంబర్ 17కు వాయిదా వేసింది. ఈ క్రమంలో మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పేర్లను సిఫారసు చేసింది తెలంగాణ కేబినెట్.. ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను ఖరారు చేసింది. అయితే ఈ సారి అమీర్ అలీ ఖాన్ ప్లేసులో అజారుద్దీన్ కు అవకాశం కల్పించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో అజారుద్దీన్ కు ఎమ్మెల్సీ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. దీంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ తరపున కొత్త అభ్యర్థికి అవకాశం రానుంది. ఇకపోతే బీసీ రిజర్వేషన్లపై కేబినెట్‌లో కీలక చర్చ జరిగిందని, అసెంబ్లీలో రిజర్వేషన్ బిల్లులను ఆమోదిస్తాం అని పొంగులేటి అన్నారు. భారీ వర్షాలతో కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లింది. పంట, ఆస్తి, రహదారుల నష్టం అధికంగా జరిగింది. వరద నష్టాన్ని అంచనా వేయాలని అధికారులకు చెప్పాం. వర్షాల వల్ల జరిగిన నష్టం అంచనాల పై సెప్టెంబర్ 4న ఉన్నతాధికారుల సమావేశం నిర్వహిస్తాం అన్నారు.

# చర్చించాల్సిన ఎజెండా ఖరారు

(మొదటిపేజీ తరువాయి)

డా. నరసింహ చార్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మండలిలో చర్చించాల్సిన ఎజెండాను ఖరారు చేశారు. మండలికి సంబంధించి ప్రత్యేకంగా బిఎసి సమావేశం నిర్ణయం తీసుకోవడం విశేషం.

# మేం అడిగితే ఇవ్వలేదే !

(మొదటిపేజీ తరువాయి)

తమకు ఎందుకు అవకాశం ఇవ్వలేదని ప్రశ్నించారు. అప్పుడు లేని సంప్రదాయం ఇప్పుడు ఎలా ఉంటుందన్నారు. ప్రభుత్వం రూ.6,500 కోట్ల వడ్డీ కట్టట్లేదనే భారత రాష్ట్ర సమితి వాదన సరికాదని పేర్కొన్నారు. మరి వడ్డీలు ఆ పార్టీ నేతలు కడుతున్నారా ? అని ప్రశ్నించారు. ప్రజలను ఎంతోకాలం తప్పుదోవ పట్టించలేరని అన్నారు. మరోవైపు శాసనసభలో కాళేశ్వరంపై పీపీటీకి అవకాశం ఇవ్వాలని భారత రాష్ట్ర సమితి నేతలు డిమాండ్ చేస్తున్నారు. తాము పూర్తి ప్రజాస్వామికంగా వ్యవహరిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో చర్చకు అందరికీ పూర్తిస్థాయిలో అవకాశం ఇస్తామన్నారు. తప్పులు చేసినవారికి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఎందుకు అని భారత రాష్ట్ర సమితి నేతలను ప్రశ్నించారు. తెలంగాణలోనే కాదు.. దేశం మొత్తం యూరియా కొరత ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. యూరియా కోసం సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రానికి లేఖ రాశారని చెప్పారు. కేంద్ర మంత్రులతో మాట్లాడి ఒత్తిడి తెచ్చారన్నారు. తమ ఒత్తిడితోనే యూరియా కొంత సాధించినట్లు వివరించారు. తెలంగాణ అభివృద్ధే లక్ష్యమని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి అన్నారు. ఆమె పార్టీ నేతలతో కలిసి గన్ పార్క్ వద్ద నివాళి అర్పించి మాట్లాడారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని విమర్శించారు. తమ ప్రభుత్వం ఒక్కొక్క సమస్యను పరిష్కరిస్తోందని వివరించారు. వరదలతో నష్టపోయిన వాళ్లను ఆదుకోవాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం అన్ని పార్టీలు ముందుకు రావాలి. కేసీఆర్ ఎందుకు అసెంబ్లీకి రావడం లేదు. ఫామ్ హౌస్‌లో ఉండటంలో అర్థం ఏమిటి? అసెంబ్లీకి రాను.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని కేసీఆర్‌ను చెప్పమనండని విజయశాంతి అన్నారు.

# మాగంటి మాస్ లీడర్



(మొదటిపేజీ తరువాయి)

శాసనసభలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. విద్యార్థి రాజకీయాల్లో గోపీనాథ్ చురుగ్గా ఉండేవారని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు. 1985 నుంచి 1992 వరకు తెలుగు యువత అధ్యక్షుడిగా పని చేశారని, ఎన్టీఆర్‌కు విశ్వాస పాత్రుడిగా గోపీనాథ్‌కు సత్సంబంధాలు ఉండేవన్నారు. విద్యార్థి నేతగా, ప్రజాప్రతినిధిగా, సినీ నిర్మాతగా రాణించారని చెప్పారు. గోపీనాథ్ తనకు మంచి మిత్రుడని, సన్నిహితుడని గుర్తు చేసుకున్నారు. గోపీనాథ్ తనకు చిన్ననాటి నుంచే మిత్రుడని పేర్కొన్నారు. ఆయన మృతి తనను వ్యక్తిగతంగా తీవ్రంగా కలిచి వేసిందని గోపీనాథ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంతాప తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా సీఎం రేవంత్ మాగంటి గోపీనాథ్ జీవన ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. రాజకీయంగా పార్టీలు వేరైనా.. వ్యక్తిగతంగా నాకు మంచి మిత్రుడని తెలిపారు. ఆయన విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుకుగా ఉన్నారని అన్నారు. 1983లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో ఆయన తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారని.. 1985 నుండి 1992 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తెలుగు యువత అధ్యక్షుడిగా సేవలందించారని తెలిపారు. 1987-88 లో హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ డైరెక్టర్‌గా 1988-93లో జిల్లా వినియోగదారుల ఫోరం సభ్యుడిగా విశేష కృషి చేశారు. గోపీ ఎన్టీఆర్‌కు గొప్ప భక్తుడు. సినీరంగంలోనూ నిర్మాతగా రాణించారు. వరసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ఘనత సాధించిన వారిలో మాగంటి గోపీనాథ్ ఒకరని అసెంబ్లీలో సీఎం రేవంత్ తెలియజేశారు. చూడటానికి ఆయన క్లాస్ గా కనిపించినా జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఆయన మాస్ లీడర్ అని అన్నారు. గోపీనాథ్ అకాల మరణం వారి కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చిందని.. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌లు మాట్లాడుతూ గోపీనాథ్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గోపీనాథ్‌తో తనకు చిరకాల మిత్రుత్వం ఉందని శ్రీధర్ బాబు అన్నారు. తరువాత కేటిఆర్, ఇతర సభ్యులు మాట్లాడుతూ గోపీనాథ్ మృతికి సంతాపం ప్రకటించారు. అనంతరం సభ సోమవారానికి వాయిదా పడింది.

www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY
ఆదివారం, ఆగస్టు 31, 2025
www.aakshitha.com


# యూరియా లేక హరిగోస పడుతున్న అన్నదాతలు

**జిల్లాలో యూరియా కొరత లేకుండా చూడాలి**

**జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత**

**బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి, జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు.**




**ములుగు, అక్షిత బ్యూరో:**

యూరియా కొరత కారణంగా ములుగు జిల్లాలో రైతులు హరి గోస పడుతున్నారని, యూరియా కొరత లేకుండా చూడాలని బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి , జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర కు శనివారం వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ, ములుగు జిల్లాలో గత మూడు నెలల నుంచి యూరియా కొరతతో రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, వ్యవసాయ పనులు ముమ్మరం అందుకున్న నేపథ్యంలో, ప్రస్తుత పరిస్థితుల్లో యూరియా అత్యవసరం అయినందున రైతులు జిల్లాలోని ఫర్టిలైజర్లు, సొసైటీల చుట్టూ తిరిగినా ఎక్కడ యూరియా దొరకడం లేదని రైతాంగం ఆవేదన చెందుతున్నారని ఆమె తెలిపారు. యూరియా కోసం రైతులు క్యూలైన్లు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని, గంటల తరబడి ఉదయం నుండి సాయంత్రం వరకు క్యూలైన్లలో నిలబడిన ఒక బస్తా యూరియా కూడా దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పడుతున్న ఇబ్బందుల గురించి బడే నాగజ్యోతి జిల్లా కలెక్టర్ కు వివరించారు. రైతులకు యూరియా కొరత లేకుండా ఇబ్బందులు రాకుండా చూడాలని ఆమె కలెక్టర్ ను కోరారు.

అలాగే జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ రైతులు యూరియా బస్తాల కోసం ఉదయం నుంచి సాయంత్రం వరకు లైన్లో నిలబడే పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందని, అయినా కూడా యూరియా బస్తాలు దొరకడం లేదని దీంతో రైతులు నష్టపోతున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా రైతులకు సకాలంలో యూరియా బస్తాలు అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయక్, ములుగు మాజీ జెడ్పిటిసి సకినాల భవాని, కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు తుక్కాని శ్రీనివాస్, గోస్కుల లక్ష్మి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల భయంతో వణికి పోతున్న మర్లపాడు



**సత్తుపల్లి,అక్షిత న్యూస్ :**

ఇటీవల కాలంలో వీధి కుక్కలు పసి పిల్లలు, మహిళలు, విద్యార్థులు పలువురిపై దాడి చేసి గాయపర్చడం,వీధి కుక్కల దాడికి గురై కొందరు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు చోటు చేసుకున్నాయి.ఖమ్మం జిల్లా వేంసూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామ వ్యాపార కూడలిలో ప్రజలు విధి కుక్కలు గుంపులు గుంపులుగా ఏర్పడి ఎవరనీ కరవకుండా అరుస్తూ స్వైర విహారం చేస్తున్న వీధి కుక్కలను చూసి ప్రజలు భయంతో వణుకిపోతున్న దుస్థితి ఏర్పడింది.ప్రధాన రహదారిపై వెళ్లే వాహనాలకు అడ్డంకిగా మారి,వాహనాల వెంట పడుతున్న పరిస్థితి ఉంది. వాహనదారుల వెంట పడుతున్న నేపథ్యం ఉంది. ద్విచక్ర వాహనదారులు కాళ్ళు తమ ద్విచక్ర వాహనాల ఆయిల్ ట్యాంక్ పై పెట్టుకొని మరీ వెళ్తున్న స్థితి ఉంది.ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి వీధి కుక్కలను సంరక్షించే కేంద్రాలకు తరలించి ప్రజలను కాపాడాలని కోరుతున్నారు.

## బాలింగ్ సత్తయ్య మెమోరియల్ పౌండేషన్ ఆధ్వర్యంలో వినాయక మండపములకు బియ్యం పంపిణీ..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



వినాయక చవితి నవరాత్రుల లో భాగంగా శని వారం రోజు బాలింగ్ సత్తయ్య మెమోరియల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఓల్డ్ హాఫిజ్ పెట్ 109 డివిజన్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండ పాలకి తన తండ్రి గారైన కీర్తి శేషులు బాలింగ్ సత్తయ్య స్మారకార్థం బియ్యం సంచులను వినూత్న రీతిలో పంపిణీ చేసిన హాఫిజ్ పెట్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్. ఈ సందర్భంగా గౌతమ్ గౌడ్ మాట్లాడుతూ.. అన్ని దానాలలో అన్నదానం గొప్పదని అందుకే ప్రత్యేకంగా హాపిజ్ పేట్ డివిజన్ పరిధిలోని అన్ని వినాయక మండపాలకి అన్న సమారాధన కోసం బియ్యం ను భక్తితో పంపిణీ చేసాము అని తెలిపారు. సర్వ విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వర స్వామి వారి నవరాత్రుల కార్యక్రమంలో పాల్గొన్న భక్త మహాశయులకు తాము తలపెట్టే కార్యక్రమంలో విజయాలు సాధించాలని, వారికి స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళల ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, వెంకటేశ్, బాబు, భాస్కర్, మల్లేష్, సాయి, రంజిత్, రాకేష్, శ్రీధర్, కళ్యాణి, నికిల్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్‌గా అడపాల రామ్ రెడ్డి నియామకం

**డిండి / అక్షిత ప్రతినిధి :**



డిండి మండలం చెరుకుపల్లి గ్రామానికి చెందిన అడపాల రామ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ గా శనివారం నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన యూత్ కాంగ్రెస్ డిండి మండల ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ గా నియామకానికి సహకరించి ఎమ్మెల్యే బాలు నాయక్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రమోద్ రెడ్డి కి నియోజకవర్గ అధ్యక్షులు హరికృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రామ్ రెడ్డి నియామకం పట్ల గ్రామస్తులు, పలువురు అభినందనలు తెలిపారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిఏ తండ్రి రామచంద్ర రెడ్డి దశదిన కర్మ లో పాల్గున్న కొత్త కుర్మ శివ కుమార్

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్సనల్ అసిస్టెంట్ ( పి ఏ )జైపాల్ రెడ్డి తండ్రి రామచంద్రారెడ్డి ఇటీవల స్వర్గస్తులైనారు. శనివారం అచ్చంపేట నియోజకవర్గం లోని ఉప్పునూతల మండలం తిరుమలపూర్ గ్రామంలో వారి తండ్రి దిశదినకర్మలో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర నాయకులు కొత్త కురుమ శివకుమార్ తదితరులు పాల్గున్నారు.

## నాటిన మొక్కలను విద్యార్థులు సంరక్షించాలి

**కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి..**



**కోదాడ అక్షిత ప్రతినిధి**

విద్యార్థులు మొక్కలు నాటాడం తో పాటు వాటిని సంరక్షించాలని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి అన్నారు. శనివారం శ్రీ స్కూల్ పాఠశాల ఆవరణ లో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కు వృక్షాలే ప్రదానం అన్నారు. భవిష్యత్ తరాల కు మంచి వాతావరణం మొక్కల ద్వారానే సాధ్యం అవుతుం దన్నారు. కాలుష్య నివారణ కు ప్రతి విద్యార్థి కృషి చేయాలన్నారు. విద్యార్థులు తమ ప్రతి పుట్టిన రోజున మొక్కలు నాటాలన్నారు. మొక్కలే బహుమతులు గా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో, సీఈఓ చిలక రమేష్,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ హెచ్ పి ఎస్ అధ్యక్షుడిగా చిలుముల గోపి కిరణ్

**భద్రాద్రి కొత్తగూడెం/అక్షిత న్యూస్ .**



షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి (ఎస్సీ హెచ్ పి ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీకి కొత్త అధ్యక్షుడిగా చిలుముల గోపి కిరణ్ ఎన్నికయ్యారు.సింగరేణి హెడ్ ఆఫీస్ ఎస్సీ/ఎస్టీ ఉద్యోగుల కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఈ ఎన్నికలు జరిగాయి. జిల్లా ఉపాధ్యక్షురాలిగా కె. ఇందు కుమారి, ప్రధాన కార్యదర్శిగా బోగా మల్లికార్జున్, కార్యదర్శిగా కనుకుంట్ల రాకేష్, సలహాదారుడిగా మారెళ్లి విజయ్ కుమార్, మణుగూరు కన్వీనర్‌గా కాసిపెట్టి కృష్ణ, ఇల్లందు కన్వీనర్‌గా మేకల శంకర్ ఎంపికయ్యారు.సభకు ముఖ్య అతిథులుగా ఎస్సీ హెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మెర శ్రీనివాసు, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడ రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బొమ్మెర శ్రీనివాసు మాట్లాడుతూ, "తెలంగాణలో సగం భూభాగం ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నందున ఎస్సీ రిజర్వేషన్లు యథాతథంగా కొనసాగించాలి. రాష్ట్రం ఏర్పడ్డాక ఎస్సీ జనాభా పెరిగినందున రిజర్వేషన్‌ను 20% వరకు పెంచాలి" అని డిమాండ్ చేశారు.

అదేవిధంగా సెప్టెంబర్ 4, 2025న ఉదయం 11 గంటలకు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరగబోయే సభలో షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ పునరుద్ధరణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధ హక్కులను అమలు చేయాలని బలంగా కోరనున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో సామాజిక వర్గాల నాయకులు, మాజీ ఎంపీటీసీలు, జడ్పిటీసీలు, వివిధ పార్టీలు, సంఘాలకు చెందిన ప్రముఖులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

**వడ్డె శేఖర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్టూర్**

**వనపర్తి అక్షిత ప్రతినిధి :**



గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పది కాలాల పాటు గుర్తుండి పోయేలా, శాంతియుతంగా, ఘనంగా జరుపుకోవాలని గ్రామ వడ్డెర సంఘం అధ్యక్షులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే శేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ముందుగా జిల్లా, మండల,గ్రామ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతున్నానని, శనివారం రోజు ఈ నెల 27న వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమై సెప్టెంబర్ 6 న నిమజ్జనం చేయనున్నందున, వినాయక మండపాలు ఏర్పాటు చేసే భక్తులు, నిర్వాహకులు భక్తి శ్రద్దలతో, సురక్షిత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి మండపాల నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు.గణేష్ శోభాయాత్ర నిర్వహించే దారిలో గుంతలు పడిన రహదారులు, ప్యాచ్ వర్క్ రిపేర్ పనులు, గణేష్ నిమజ్జనం నిర్వహించే ప్రదేశాల వద్ద క్రేన్లు, బారికేడింగ్, వేదిక ఏర్పాట్లు అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ప్రణాళిక రూపొందించుకొని సమన్వయముతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతరం విద్యుత్ సరఫరా కొనసాగించాలని, మండపాల దగ్గరహోపరిశుభ్రత పాటించాలని, మండపాల దగ్గర ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని, ఫాగింగ్, సానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. విగ్రహాలు ఊరేగింపు సమయంలో వాహనాల్లో ఎటువంటి యాంత్రిక సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, నిమజ్జనం సమయంలో వేలాడేహోతీగలు,వంగి ఉన్న చెట్లు,తదితర వాటిని తొలిగించాలని తెలిపారు.పోలీస్ ల సూచనలు తప్పక పాటించాలని వడ్డే శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## వికలాంగుల ఆసరా లబ్ధిదారులకు పెన్షన్ వెంటనే పెంచాలి

**పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**




సెప్టెంబర్ తొమ్మిది లోపు కాంగ్రెస్ ప్రభుత్వ హామీ ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులకు 6000 రూపాయలు వెంటనే పెంచాలని సమస్త చేయూత పెన్షన్ దారులకు 4000 వేల రూపాయలు పెంచాలని లేకపోతే లక్షలాదిమంది పెన్షన్ దారులతో రేవంత్ రెడ్డితో తాడోపేడో తేల్చుకుంటామని కృష్ణ మాదిగ హెచ్చరికలు జారీ చేశారు.నేలకొండపల్లి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గ వికలాంగుల వృద్ధుల వితంతువుల చేయూత పెన్షన్ దారుల సన్నాహక గర్జనలో విహెచ్పిఎస్ జాతీయ రాష్ట్ర జిల్లా మండల నాయకత్వం సామినేని భవాని చౌదరి కట్టెకోల వెంకటేశ్వర్లు గౌడ బొజ్జ జీవరత్నం సీతారాములు చెరుకుపల్లి శ్రీను అజ్మీరా భారతి గుంజులూరి రాంబాబు ఇనుప ఉపేందర్ తోడేటి మల్లికార్జున్ రంగా వీరబాబు షేక్ సైదాబీ సయ్యద్ సైదాబీ ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ నాయకత్వం ఖమ్మం జిల్లా అధ్యక్షులు తూరు గంటి అంజయ్య మాదిగ మాదాసు వెంకన్న తోళ్ళ వెంకన్న పొట్ట పెంజర బాలస్వామి గుండె పంగు శ్రీకాంత్ పడిశాల నాగేశ్వరరావు లంజపల్లి గోవిందా సురేష్ భద్రం ఏంట్రాతి గోపాలరావు వీరస్వామి వడ్లమూడి వెంకటేశ్వర్లు పులిపాటి వెంకన్న వెంకట్రావు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## 30 ఏళ్లుగా విశిష్ట సేవలు

**పంతులు, ట్రెజరీ సేవలకు సెలవు**

**అంకిత భావానికి**

**మారుపేరు అబ్దుల్ హాఫీజ్**

**12 ఏళ్లు ఉపాధ్యాయునిగా 18 ఏళ్లు సబ్ ట్రెజరీ అధికారిగా సేవలు**

**తాను చేసింది అంతా అసత్య ఆరోపణలు...**

**తన ఫిర్యాదుని వెనుకకు తీసుకుంటున్నాను..**

**ఒక వ్యక్తి ప్రోత్బలంతో అసత్య ఆరోపణలు చేశాను**

**మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కర్ణాకర్ కు బహిరంగ క్షమాపణ కోరిన దండుగల కృష్ణ**

**ఇబ్రహీంపట్నం, అక్షిత ప్రతినిధి :**



రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో గత కొన్ని రోజులుగా మట్టి తరలిస్తున్న దండుగుల కృష్ణ ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కర్ణాకర్ పై శుక్రవారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన దానికి క్షమాపణ చెప్పడం జరిగింది. మంకాల కర్ణాకర్ తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన విషయంపై దండుగల కృష్ణ శనివారం వివరణ ఇస్తూ తను చేసిందంతా అసత్య ఆరోపణలని, తన ఫిర్యాదుని వెనక్కి తీసుకోవడం జరిగింది. ఒక ప్రముఖ పత్రిక విలేకరిని అని చెప్పుకునే ఒక వ్యక్తి ప్రోత్బలంతో ఆరోపణలు చేశానని వివరణ ఇచ్చారు. తాను ఉద్దేశపూర్వకంగా చేయలేదని, ఇలాంటి అసత్య ఆరోపణలు ఇంకెప్పుడూ చేయనని అందరికి సమక్షంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వైస్ చైర్మన్ మంకాల కర్ణాకర్ కు బహిరంగ క్షమాపణ కోరుతున్నానని తెలిపారు. ఆయన ప్రతిష్టకు ఎలాంటి భంగం కలిగిన దానికి పూర్తి బాధ్యత నాదేనని హామీ ఇచ్చారు.

## తమ కాలనీ వద్ద బస్సులు ఆపాలని ఆర్టీసి డిఎంకు వినతి పత్రం



**సత్తుపల్లి, అక్షిత న్యూస్ :**

ఖమ్మంజిల్లా వేంసూరు మండల పరిధిలోని వెన్నచేడు వెంకటాపురం గ్రామంలో గల కేసీఆర్ కాలనీ కి వెళ్ళే ప్రధాన రహదారి వద్ద ఆర్టీసీ బస్సులు ఆపేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ గ్రామ సీపీఎం శాఖ కార్యదర్శి దొడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం సత్తుపల్లి పట్టణంలోని ఆర్టీసీ డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి కి ప్రజల సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని ఇచ్చారు.ఈ సందర్భంగా సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి స్పందిస్తూ మహిళలకు ఉచితబస్సు ప్రయాణం పథకం ప్రవేశ పెట్టిన తర్వాత అన్ని బస్సులూ ఆపడం సాధ్యం కాదు కాబట్టి కాలనీ ప్రయాణికులకు కావలసిన అవసరమైన నిర్ణీత సమయం ఏదో తెలిపితే ఏవైనా రెండు బస్సులను నిలిపేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ బస్సు అధికారి కిన్నెర ఆనంద్,సీపీఎం మండల కమిటి సభ్యులు,టి.డబ్ల్యూ.జె.ఎఫ్ జిల్లా కమిటి సభ్యులు మల్లూరు చంద్రశేఖర్,సాధు శరత్ బాబు,కొండ్రు శ్రీను,టి.డబ్ల్యూ. జె.ఎఫ్.నేత గోదా నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

మానవ ప్రేరేపిత చర్యలతో పర్యావరణ విధ్వంసానికి తావిస్తుంది. ప్రకృతి విధ్వంసంతోనే వాతావరణంలో మార్పులు కల్గి పర్యవసానంగా తుఫానులు, వరదలు, కరువులు, భూకంపాలను చవిచూసే పరిస్థితి. ప్రకృతి విధ్వంసంపై ప్రజల్లో చైతన్యం కానరావడం లేదు. మన చేజేతులా ప్రకృతిని నాశనం చేస్తున్నాం. ఫలితం అనుభవిస్తున్నాం. మనం జీవించి ఉండగానే ఎన్నో విపత్తులను చూస్తున్నాం. ఎక్కడిక్కడ చెరువుల విధ్వంసం, ఆక్రమణలతో ఇప్పుడు ఇళ్లలోకి వరద నీరు వచ్చి చేరుతోంది.ఎందుకిలా జరిగిందో, జరుగుతుందో ఆలోచించడం లేదు. ఇల్లూవాకిలీ, పొలంగట్రా నీట మునిగాక ప్రభుత్వాలను నిందిస్తూ సాయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నాం. ప్రతి గ్రామంలో వందల ఏళ్ల క్రితం ఉన్న చెరువులు, గుట్టలు, వాగులు, వంకలను మాయం చేస్తున్నాం. మనకు లాభం జరిగిందా లేదా అన్న కోణంలోనే ఆలోచన చేస్తున్నాం. అదుకే ప్రకృతి ప్రకోపించి మన ఇళ్లనే మనముందే ముంచేస్తోంది. అందుకు తాజా వర్షాలే నిదర్శనం. చెరువుల వంకలు, వాగులు అలాగే ఉండివుంటే వచ్చిన నీరు వచ్చినట్లు మళ్లీ పోయేది. దానికి దారిలేకుండా చేసిన పాపానికి మనం ఫలితం అనుభవించాల్సిందే. తెలుగు రాష్ట్రాలతో పాటు ఉత్తరాది రాష్ట్రాలు జలప్రళయంతో విలవిల్లాడుతున్నాయి. నిజామాబాద్, మెదక్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో వరదలకు ప్రకృతి విధ్వంసం కారణమని గుర్తించాలి. ఇకపోతే క్లౌడ్ బరస్ట్‌తో కుంభవృష్టి కురుస్తోంది. ఉత్తరాదిలోని ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగ్, చమోలీ జిల్లాల్లో కుంభవృష్టి అనేక గ్రామాలను ముంచెత్తుతోంది.ఉత్తరాఖండ్‌లో తాజాగా మరోసారి క్లౌడ్ బరస్ట్ సభవించింది. అనేక చోట్ల ఇళ్లు కూలి అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాల్లో అనేక జిల్లాలకు సంబంధాలు తెగిపోయాయి. జమ్మూకశ్మీర్‌లో ఇప్పటివరకు 40 మంది ప్రాణాలు కోల్పోయారు. శ్రీనగర్, అనంత్‌నాగ్‌ల్లో నదులు ప్రమాదస్థాయిని మించి ఉప్పొంగడంతో, గండ్లుపడి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంజాబ్‌లో గ్రామాలన్నీ జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. వ్యవసాయ భూములు అదృశ్యమయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీలో కూడా భారీ వర్షపాతం నమోద్కెంది. యమునా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. న్కెరుతి పవనాల ప్రభావం తీవ్రంగా ఉంటోంది. ఈ ఆగస్టులో ఎప్పుడూ లేనంతగా క్లౌడ్ బరస్ట్ కారణంగా భారీ వర్షాలు ప్రారంభమయ్యాయి. హిమాలయ పర్వతాలు ప్రాంతాలు ఒరిగిపోయాయి. మైదానప్రాంతాల్లో గట్లు దెబ్బతిన్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంటపొలాలు నీట మునిగాయి. రైతన్నలు పూర్తిగా రోడ్డున పడ్డారు. తక్కువ సమయాల్లో

**మానవ ప్రేరేపిత చర్యలతో పర్యావరణ విధ్వంసానికి తావిస్తుంది. ప్రకృతి విధ్వంసంతోనే వాతావరణంలో మార్పులు కల్గి పర్యవసానంగా తుఫానులు, వరదలు, కరువులు, భూకంపాలను చవిచూసే పరిస్థితి. ప్రకృతి విధ్వంసంపై ప్రజల్లో చైతన్యం కానరావడం లేదు. మన చేజేతులా ప్రకృతిని నాశనం చేస్తున్నాం. ఫలితం అనుభవిస్తున్నాం. మనం జీవించి ఉ ండగానే ఎన్నో విపత్తులను చూస్తున్నాం. ఎక్కడిక్కడ చెరువుల విధ్వంసం, ఆక్రమణలతో ఇప్పుడు ఇళ్లలోకి వరద నీరు వచ్చి చేరుతోంది.ఎందుకిలా జరిగిందో, జరుగుతుందో ఆలోచించడం లేదు. ఇల్లూవాకిలీ, పొలంగట్రా నీట మునిగాక ప్రభుత్వాలను నిందిస్తూ సాయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నాం. ప్రతి గ్రామంలో వందల ఏళ్ల క్రితం ఉన్న చెరువులు, గుట్టలు, వాగులు, వంకలను మాయం చేస్తున్నాం. మనకు లాభం జరిగిందా లేదా అన్న కోణంలోనే ఆలోచన చేస్తున్నాం. అదుకే ప్రకృతి ప్రకోపించి మన ఇళ్లనే మనముందే ముంచేస్తోంది.**

# విధ్వంసంతోనే విపత్తు





ఎడతెరిపిలేని కుంభవృష్టి స్థానిక నేలకోతను పెంచుతుంది. కొండచరియలు విరిగిపడి సమీప నివాసాలను ధ్వంసం చేస్తున్నాయి. ఊళ్లకు ఊళ్లే కొట్టుకుపోతున్నాయి. పదుల సంఖ్యలో జనం మృత్యువాత పడుతున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో ప్రజలు ఆలోచించాలి. ప్రభుత్వాలు చర్చించాలి. కార్యాచరణకు దిగాలి. ప్రకృతి వైపరీత్యాల నుంచి అనుభవాలు నేర్చుకోవడం లేదు. మనం చేస్తున్న విధ్వంసం గురించి మాట్లాడకుండా, వాటిని విస్మరించి ప్రకృతి విపత్తును అసాధారణమైనదిగా చర్చిస్తున్నాం. కొండచరియలు విరిగి పడడానికి కూడా మనం చెట్లను తొలగించడం, బండలను పగులగొట్టడం అని తెలుసుకోవడం లేదు. దేశంలోని 16 రాష్ట్రాలు హిమాలయ రీజియన్ లోని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు, ఈశాన్యంలోని హిమాలయ పర్వత దిగువ భాగాలు, పశ్చిమ కనుమలు ఇవన్నీ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలుగా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధ్యయనంలో గుర్తించింది. రోడ్లు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలు, ఎలాంటి ప్రణాళిక లేకుండా సాగించే కొండ క్వారీ పనుల కారణంగా కొండచరియలు విరిగిపడడానికి కారణమవుతున్నాయని హెచ్చరించింది. హిమాలయ పర్వత ప్రాంతాల్లో ఇష్టం వచ్చినట్లుగా చెట్లను కూల్చివేశారు. దీంతో కొండలపై ఉన్న సారవంతమైన మట్టి వర్షాలకు కొట్టుకుపోయి, కొండచరియలు విరిగి పడుతున్నాయి. దీంతో పాటు పంట పొలాల్లోకి, ఇళ్లలోకి బురద ప్రవాహంలా వచ్చి చేరుతోంది. ఎన్నో ప్రాణాలు జలసమాధి అవుతున్నాయి. ఇవన్నీ స్వయం కృతాపరాధాలే. పర్యావరణ సున్నితమైన హిమాలయ రాష్ట్రాల్లో కొండవాలు ప్రాంతాలు అత్యంత బలహీనమైనవని, వాటిని తిరిగి పొందలేమని పర్యావరణ శాస్త్రవేత్తలు ఎన్ని హెచ్చరికలు చేసినా పెడచెవిన పెడుతున్నాం. ప్రజలు, ప్రభుత్వం చేస్తున్న విధ్వంసంగా దీనిని గుర్తించాలి. ప్రభుత్వాలు ఈ విధ్వంసాన్ని అడ్డుకోవడం లేదు. అలాగని ప్రజలు కూడా తమ వైఖరి మార్చుకోవడం లేదు. అంతెందుకు మనదగ్గర పోడు వ్యవసాయంతో అడవులను నరికివేస్తున్నాం. దీనిని అడ్డుకుని అడవులను పెంచాల్సిన బాధ్యతలను విస్మరించి, పోడు రైతులను ప్రోత్సహిస్తున్నారు. భారీ వర్షాల కారణంగా భూమి కోతకు గురికావడంతో ఆనకట్టల్లో పూడిక పేరుకు పోతోంది. వరదలతో దిగువ ప్రవాహాలు పెరుగుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు అదే పనిగా సంభవిస్తున్నా యనడానికి ఇదంతా మానవ తప్పిదమని గుర్తించడం లేదు. అవసరాల కోసం అడవులను నరికివేస్తున్నారు. కొండవాలు ప్రాంతాలను తొలగించడం, పరీవాహక ప్రాంతం కుదించుకుపోవడం, జనాభా పెరిగిపోతుండడం వీటన్నిటి ఫలితం ఎంతటి విధ్వంసాన్ని కలిగిస్తుందో ప్రత్యక్షంగా చూస్తున్నాం. ఈ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఒక ప్రణాళికతో ప్రకృతి విధ్వంసాన్ని ఆపితే.. కొంతయినా తగ్గించు కోవడం సాధ్యం కాగలదు. తరచుగా సంభవిస్తున్న ఈ విపత్తుల నివారణకు ముందస్తు ప్రణాళికలు ఆలోచించడం లేదు. ఇప్పటికీ సమయం మించిపోలేదు. దీనికంతటికీ కారణమైన పలు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. చెట్లను నరకడం, గుంతలను పిండిచేయడం, కొండవాలు ప్రాంతాలను ధ్వంసం చేయడం, అడవులను నరకడం తక్షణం ఆపాలి. కాలువల, చెరువులను పునరుద్ధరించాలి. అలాగే జనాభా నియంత్రణ కూడా జరగాలి. ఇదంతా పెరుగుతున్న జనాభా వల్ల కూడా జరుగుతోంది. మనిషి తన మనుగడ కోసం ప్రకృతిని విద్వంసం చేస్తున్నాడని గుర్తించి కఠిన నివారణ చర్యలకు పూనుకోవాలి. విధ్వంసాన్ని కట్టడి చేయగలిగితే పర్యావరణ సమతుల్యత జరిగి విపత్తులను కాసింత అరికట్టుకొనే పరిస్థితి ఉంటుంది.

## ఓటర్ల జాబితాపై మండల రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించిన మండల స్పెషల్ ఆఫీసర్ కె.అశోక్



**నాగారం అక్షిత న్యూస్:**

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తాజా ఓటర్ల జాబితాపై వివిధ రాజకీయ పార్టీల మండల నాయకులతో శనివారం సమావేశం నిర్వహించిన మండల స్పెషల్ ఆఫీసర్ కె. అశోక్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత ముఖ్యమని, అందుకే ప్రతి గ్రామపంచాయతీ పరిధిలోని అర్హులందరి పేర్లు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఒకే కుటుంబీకులు కలిగి ఉండి ఒక్కరిది వేరే వార్డులో ఆ కుటుంబ సభ్యునిది పేరు నమోదైతే మళ్లీ తిరిగి వారి కుటుంబీకుల వార్డులో పొందుపరుస్తామని తెలియజేశారు. వివిధ రాజకీయ పార్టీలు తమ స్థాయిలో గ్రామాల్లో జాబితా సరిగా ఉన్నది లేనిది పరిశీలించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలుపగలరని అన్నారు. పారదర్శకంగా జాబితా తయారీ జరగాలని వివిధ పార్టీల ప్రతినిధులు తమ తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ హరి కిషోర్ శర్మ, మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి కె.మారయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తొడుసు లింగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల బుచ్చిబాబు, కన్నెబోయిన వెంకట బిక్షం, పాశం యాదవరెడ్డి, గద్దల సైదులు, చిప్పలపెల్లి అంజయ్య, అనంతుల వెంకటయ్య,పాల్వాయి పరుశరాములు,బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, నాయకులు చిల్లర చంద్రమౌళి, ఈదుల కిరణ్, కూరం వెంకన్న,కన్నెబోయిన మల్లేష్, మంచినీళ్ళ మహేందర్, బిఎస్పి నాయకులు ఎర్ర రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పాత నేరస్తులపై నిరంతరం నిఘా ఉంటుంది

**సూర్యాపేట టౌన్, ఆగస్టు 29, అక్షిత న్యూస్:**



జిల్లా పోలీస్ స్టేషన్ లలోని రికార్డ్స్ నందు నమోదైన పాత నేరస్తులపై నిరంతరం నిఘా ఉంటుందని ఎస్పీ నరసింహ హెచ్చరించారు. శనివారం పట్టణంలో రవి కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నందు సూర్యాపేట డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఆయన చట్టాలు, వ్యక్తిగత ప్రవర్తన మార్పులు, చట్ట పరిధిలో నడుచుకోవడం వంటి అంశాల గురించి పాత నేరస్తులు, హిస్టరీ షీట్స్ కలిగిన వ్యక్తులు, గంజాయి కేసులో ఉన్న నిందితులు 200 మందికి అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పోలీస్ స్టేషన్ లలో ఒకసారి నేర ప్రవర్తన కలిగిన వ్యక్తిగా నమోదు చేయబడినట్లైతే భవిష్యత్తులో సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని, ఉద్యోగ ఉపాధి పొందడం, విదేశాలకు వెళ్లే క్రమంలో ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. గంజాయి మత్తులో భవిష్యత్తును కోల్పోవద్దని, యువతను సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదన్నారు. చెడు ప్రవర్తన కలిగిన వ్యక్తిగా రికార్డులో నమోదైన వ్యక్తి 10 సంవత్సరాల కాలంలో ఎలాంటి నేరానికి పాల్పడకుండా ఉంటే వారి పేర్లను పోలీస స్టేషన్ రికార్డుల నుంచి తొలగించడానికి తమ శాఖ ప్రయత్నిస్తుందని హామీ ఇచ్చారు. ఒక వ్యక్తిని మానసికంగా శారీరకంగా ఇబ్బందులకు గురి చేయడం నేరమన్నారు. మతాలకతీతంగా సంప్రదాయమైన ఉత్సవాలను ప్రజలందరూ కలిసిమెలిసి జరుపుకోవాలన్నారు. చట్టాలపై ప్రతి పౌరుడు కనీస అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో డిఎస్పి ప్రసన్నకుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్లు వెంకటయ్య, రాజశేఖర్, నాగేశ్వరరావు, నరసింహరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డివిజన్ పరిధి ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

### సుదీర్ఘకాలం సేవలు అందించడం గొప్పవిషయం

పోలీస్ డిపార్ట్మెంట్ సుదీర్ఘకాలం సేవలు అందించడం గొప్ప విషయని ఎస్పీ నరసింహ అన్నారు. శనివారం జిల్లాలోని కోదాడ పట్టణ 2 వ ఎస్ఐ లింగయ్య, స్పెషల్ బ్రాంచ్ ఎఎస్ఐ భిక్షం, తిరుమలగిరి ఎఎస్ఐ నర్సయ్య, తుంగతుర్తి హెడ్ కానిస్టేబుల్ గోపి నాయక్ ల ఉద్యోగ విరమణ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సత్కరించారు.

5

## మండలంలో ప్రజా సమస్యలపై అధికార యంత్రాంగం
# దృష్టి కేంద్రీకరించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్**

**మండల వ్యాప్త ప్రజా సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు మహాధర్నా**

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండల వ్యాప్తంగా అపరిస్కృతంగా పేరుకుపోయిన ప్రజా సమస్యల్ని వెంటనే పరిష్కరించి ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో ఇటీవల పోరు యాత్ర పేరుతో గ్రామాల్లో సర్వే నిర్వహించి గ్రామపంచాయతీ కార్యాలయాల ముందు ఆందోళన నిర్వహించి అనంతరం ఈరోజు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు మండల వ్యాప్తంగా ప్రజలతో సమీకరణ చేసి మహా ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం తహసీల్దార్ లాల్ బహదూర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జహంగీర్ మాట్లాడుతూ పాలకుల చిన్న చూపుకు, ప్రభుత్వ అధికార యంత్రాంగం నిర్లక్ష్యానికి రామన్నపేట నిలువెత్తు నిదర్శనం అని అన్నారు. గత కాలం నుండి దీర్ఘకాలికంగా అనేక సమస్యలు పేరుకుపోయినా ఏ ఒక్కటి పరిష్కారం చేయడం లేదని గ్రామాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న పాలకులు పెడ చెవిన పెట్టడం సరికాదని అన్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో ప్రధాన రోడ్లు ధ్వంసమై అస్తవ్యస్తంగా మారి ప్రయాణాలు నరక కూపంగా మారుతున్నాయని అన్నారు. ప్రభుత్వాసుపత్రిని వంద పడకలుగా మారుస్తామని హామీ తప్ప అమలయింది లేదన్నారు. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణ ప్రచార ఆర్భాటంగా మిగిలిపోయింది తప్ప పరిష్కారం చూపలేదని అన్నారు. మండలంలో ఏ ఒక్క గ్రామానికి బస్సు సౌకర్యం









లేదని బస్సులో రాక విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని వాపోయారు. గత ఐదు సంవత్సరాల నుండి ఏ ఒక్కరికి నూతన పెన్షన్ అందలేదని అనేకమంది పెన్షన్ అందక ఎదురుచూస్తున్నారని, అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు. ధర్మారెడ్డి పల్లి, పిలాయిపల్లి కాలువలో భూములు కోల్పోయిన రైతులకు ఇప్పటికీ నష్టపరిహారం అందలేదని వెంటనే వారిని గుర్తించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి పంట సంరక్షణ పై అవగాహన కల్పించాలని అన్నారు. రామన్నపేట ను నియోజకవర్గంగా పునర్నిర్మించాలని, డివిజనల్ స్థాయి ప్రభుత్వ ఆఫీసులో తరలిపోకుండా చూడాలని అన్నారు. మండలంలో అనేక గ్రామాల్లో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన దరఖాస్తులు తీసుకోవడం పక్కకు పెట్టడమే అవుతుంది తప్ప పరిష్కారానికి అధికార యంత్రాంగం చొరవ చూపడం లేదని, ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వివరిస్తున్న అధికారుల తీరు సరైన కాదని వెంటనే ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రజల్ని సమీకరించి మండల కేంద్రంలో మరో మహా పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బల్గురి అంజయ్య,వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, బోయిని ఆనంద్, కందుల హనుమంతు, జంపాల అండాలు, మండల కమిటీ సభ్యులు మీర్ ఖాజా అలీ, గన్నెబోయిన విజయభాస్కర్, భావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్, గొరిగే సోములు, ఎండి రషీద్, వేముల సైదులు, బొడిగె రజిత, తొలుపునూరి శ్రీనివాస్, ఆవనగంటి నగేష్, మేడి గణేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటపాక శివకుమార్, శాఖ కార్యదర్శులు మునికుంట్ల లెనిన్,తాళ్లపల్లి జితేందర్,గోగు లింగస్వామి, కూనూరు మల్లేశం, గంగాదేవి మల్లేశం, పావిరాల మత్స్యగిరి, కొమ్ము అంజమ్మ, జోగుల ధనలక్ష్మి, గంటపాక శ్రీకృష్ణ, పాశం రాంరెడ్డి, ఆముద ఆంజనేయులు, గుండాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల వైద్యానికి భరోసా
# సీఎం సహాయనిధి

**భీమ్ భరత్**

**మొయినాబాద్, అక్షిత న్యూస్ :**

సీఎం సహాయ నిధి పేదలకు వైద్యానికి భరోసా వంటిదని చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ అన్నారు. శనివారం సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ

అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయం పేదల వరం అని తెలిపారు. వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మండలం అధ్యక్షులు మాణయ్య , మాజీ ఎంపీటీసీ కేబుల్ రాజు , మార్కెట్ కమిటీ డైరెక్టర్ జైపాల్ రెడ్డి, బాకారం మాజీ



సర్పంచ్ వెంకట్ రెడ్డి, ఫిషర్ మెన్ మండల అధ్యక్షులు బిక్షపతి , విఠల్ యాదవ్, అజీజ్ నగర్ గ్రామ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి నరేందర్ మాజీ ఎంపీటీసీ గణేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి భార్గవ్ రామ్ దామర్ల పల్లీ మాజీ సర్పంచ్ బర్ల యాదయ్య, కొమరబండ గ్రామ అధ్యక్షులు సుభాష్ చంద్ర బోస్, మాధవ రెడ్డి, శ్రీ పాల్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ వర్ణంలో శ్రీ సిద్ది వినాయక స్వామి...

**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.**

పటాన్‌చెరు మండల పరిధిలోని రుద్రారంలో శ్రీ సిద్ధి గణపతి వినాయక చవితి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా నాలుగవ రోజు శ్రీకృష్ణ వర్ణం అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చాడు. ఈ సందర్భంగా దేవాలయంలో స్వామివారికి ఆలయ అర్చకులు జగదీష్ స్వామి,అజయ్ శర్మ,సంతోష్ పంతులు ప్రత్యేక అలంకరణలతో స్వామివారికి పంచామృత అభిషేకం,మహాలక్ష్మి హెూమం, మహా నైవేద్యం,మంగళహారతి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ ఎన్.లావణ్య మాట్లాడుతూ... వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా 4వ రోజు గణేష్ గడ్డ దేవాలయంలో ప్రత్యేక అలంకరణ అన్నదాన కార్యక్రమాలను నిర్వహించామన్నారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకునేందుకు విచ్చేస్తుండడంతో అన్ని సౌకర్యాలు సమకూరుస్తున్నామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది ఈశ్వర్, సోమేశ్వర్,సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.



## రాజస్థాన్ రాయల్స్‌కు

# బిగ్ షాక్..

**హెడ్‌కోచ్‌గా వైదొలిగిన ద్రవిడ్..!**




**రాజస్థాన్:** ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్ ముందు రాజస్థాన్ రాయల్స్‌కు బిగ్ షాక్. సుదీర్ఘ కాలానికి హెడ్‌కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన రాహుల్ ద్రవిడ్ అనూహ్యంగా పదవి నుంచి వైదొలిగాడు. స్క్వాడ్‌లో మార్పులపై ఊహాగానాలు వినిపిస్తున్న వేళ ఈ వెటరన్ అకస్మాత్తుగా కోచింగ్ బాధ్యతలకు బైబై చెప్పేశాడు. దాంతో.. మరికొన్నాళ్లు తమ ఫ్రాంచైజీకి కోచ్‌గా ఉంటాడని భావించిన రాజస్థాన్‌కు ఇది ఊహించని షాక్. ఈ దిగ్గజ ప్లేయర్ రాజీనామా చేశాడనే విషయాన్ని రాజస్థాన్ యాజమాన్యం ధ్రువీకరించింది.

'కొన్నేళ్లుగా రాజస్థాన్ రాయల్స్ జర్నీలో ద్రవిడ్ ఆటగాడిగా, కెప్టెన్‌గా, కోచ్‌గా కీలకంగా వ్యవహరిస్తూ వచ్చాడు. నవతరం క్రికెటర్లపై అతడి నాయకత్వం ఎంతో ప్రభావం చూపించింది. స్క్వాడ్‌లో విలువలు పెంపొందించాడు. ఫ్రాంచైజీలో ఒక మంచి సంస్కృతికి శ్రీకారం చుట్టాడు. రాజస్థాన్ ఫ్రాంచైజీ నిర్మాణాత్మక కూర్పులో ద్రవిడ్‌కు కీలక బాధ్యతలు అప్పగించాలనుకున్నాం.

కానీ, అతడు మాత్రం సున్నితంగా తిరస్కరించాడు. రాజస్థాన్ ఆటగాళ్లు, లక్షలాది మంది అభిమానులు కోచ్‌గా ద్రవిడ్ విశేషమైన సేవలకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నారు 'అని ఫ్రాంచైజీ ప్రకటనలో వెల్లడించింది. ద్రవిడ్ వైదొలగడంతో డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా ఉన్న కుమార సంగక్కరకు మళ్లీ కోచ్ పగ్గాలు అప్పగిస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి.

**చక్రాల కుర్చీలోంచే**

నిరుడు భారత జట్టుకు టీ20 వరల్డ్ కప్ అందించిన రాహుల్ ద్రవిడ్ 18వ సీజన్‌లో రాజస్థాన్ హెడ్‌కోచ్‌గా నియమితులయ్యాడు. సీజన్ ప్రారంభానికి ముందే ఎడమ పాదానికి గాయం కావడంతో చక్రాల కుర్చీలోంచే జట్టుకు సూచనలు, సలహాలు ఇచ్చాడు ద్రవిడ్. కానీ, అతడి మార్గనిర్దేశనంలో రాజస్థాన్ దారుణంగా విఫలైమంది. కెప్టెన్ సంజూ శాంసన్ గాయంతో కొన్ని మ్యాచ్‌లకు దూరమవ్వడం.. బౌలింగ్ యూనిట్ రాణించకపోవడంతో కేవలం నాలుగు విజయాలకే పరిమితమైంది.

## సెప్టెంబర్‌లో 40 డిగ్రీల ఎండ.. ఆసియాకప్ షెడ్యూల్‌లో మార్పులు..!



**న్యూఢిల్లీ:** ఆసియా కప్ పోటీలకు తటస్థ వేదికగా ఎంపికైన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో ఎండలు మండిపోనున్నాయి. ఎడారి దేశంలో అయినందున సెప్టెంబర్‌లో అక్కడ పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటే అవకాశముంది. ఒకవేళ అదే జరిగితే ఎండవేడికి ఆటగాళ్లు చెమటలు కక్కాల్సిందే. ఉక్కపోత.. వేడి గాలుల తీవ్రతతో ఇబ్బందులు పడాల్సి వస్తుంది. మెగా టోర్నీలో ఆటగాళ్లకు ఇలాంటి కష్టాలు రాకూడదని నిర్వాహకులు కీలక నిర్ణయం తీసుకున్నారు. 19 లీగ్ మ్యాచ్‌లతో పాటు ఫైనల్ ఫైట్ సమయంలోనూ మార్పులు చేశారు.

సెప్టెంబర్ 9 నుంచి యూఏఈ వేదికగా పదిహేడో సీజన్ ఆసియా కప్ షురూ కానుంది. అయితే.. ఈ నెల ప్రారంభం నుంచి అక్కడ పగటిపూట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతాయని, సాయంత్రం 6 గంటల వరకూ ఎండ తీవ్రత కొనసాగనుందని స్థానిక వాతావరణ శాఖ చెబుతోంది. అంతటి ఎండలో మ్యాచ్‌లు అంటే ఆటగాళ్లు హడలెత్తిపోతారు. అందుకే.. బీసీసీఐతో పాటు శ్రీలంక, అఫ్గనిస్థాన్, బంగ్లాదేశ్ బోర్డులు మ్యాచ్‌ల సమయాన్ని మార్చాలని నిర్వాహకులను కోరాయి. ఆసియా దేశాల బోర్డుల అభ్యర్థనపై సానుకూలంగా స్పందించిన యూఏఈ క్రికెట్.. డే-నైట్ మ్యాచ్‌ల షెడ్యూల్ మార్చింది.

ముందుగా ప్రకటించిన సమయానికి అరగంట ఆలస్యంగా మ్యాచ్‌లు జరపాలని నిర్ణయించింది. అంటే.. సాయంత్రం 6:30 గంటల నుంచి (భారత కాలమానం ప్రకారం రాత్రి 8 గంటలు)లకు డై-నైట్ మ్యాచ్‌లు మొదలవుతాయి. ఇదే విషయాన్ని బ్రాడ్‌కాస్టింగ్ సంస్థ అయిన సోనీ స్పోర్ట్స్‌కు తెలియజేశారు నిర్వాహకులు. అయితే.. ఒకేఒక మ్యాచ్ సమయం మాత్రం మారలేదు. సెప్టెంబర్ 15న ఆతిథ్య యూఏఈ, ఒమన్ జట్లు పగటిపూటనే అబుదాబీలోని జయెద్ క్రికెట్ స్టేడియంలో తలపడనున్నాయి.

**రెండు స్టేడియాల్లో..**

ఆసియాకప్‌లో రెండు గ్రూపుల్లోని ఎనిమిది జట్లు కలిపి లీగ్ దశ.. సూపర్ 4 స్టేజ్ వరకూ 19 మ్యాచ్‌లు ఆడుతాయి. సెప్టెంబర్ 9న అఫ్గనిస్థాన్, హాంకాంగ్ మధ్య ఆరంభ పోరు జరుగనుంది. మరుసటి రోజు భారత జట్టు, ఆతిథ్య యూఏఈని ఢీకొట్టనుంది. ఇప్పటివరకూ 8 పర్యాయాలు (ఏడుసార్లు వన్డే ఫార్మాట్, ఒకసారి టీ20 ఫార్మాట్) ఈ మెగా టోర్నీలో ఛాంపియన్‌గా నిలిచింది టీమిండియా. బ్యాటింగ్ యూనిట్ నిండా విధ్వంసక హిట్టర్లే ఉండడంతో మరోసారి టైటిల్‌తో మురిసిపోవాలనే పట్టుదలతో ఉంది.

## క్వార్టర్స్‌లోకి సాత్విక్-చిరాగ్ జోడి..

**వరల్డ్ చాంపియన్‌షిప్‌లో పతకం ఖాయం !**



**న్యూఢిల్లీ:** బ్యాడ్మింట్ వరల్డ్ చాంపియన్‌షిప్ లో భారత జోడికి పతకం ఖాయమైంది. శనివారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జోడి 21-12, 21-19 స్కోరుతో విజయం సాధించారు. మలేషియాకు చెందిన ఒలింపిక్ మెడలిస్టు జోడి ఆరన్ చియా, సోహ్ వూయి యిక్‌లపై గెలుపొందారు. సెమీస్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఇండియన్ జోడికి దాదాపు పతకం ఖాయమైనట్లే. పారిస్ ఒలింపిక్స్‌లో మలేషియా జోడి చేతిలో ఓడిన ఇండియన్ షట్లర్లు ఇవాళ ప్రతీకారం తీర్చుకున్నారు. కేవలం 43 నిమిషాల్లోనే ఈ మ్యాచ్‌ను ముగించారు.

మ్యాచ్ గెలవడం అద్భుతంగా ఉన్నట్లు చిరాగ్ తెలిపాడు. మలేషియా ప్రత్యర్థులతో ఆడడం ఉత్సాహంగా ఉన్నట్లు చెప్పారు. చాలా సార్లు గట్టి పోటీ ఎదుర్కోవాల్సి వచ్చిందని, అయితే ఇవాళ గెలవడం నిజంగా సంతోషంగా ఉన్నట్లు చిరాగ్ చెప్పాడు. 2022 ఈవెంట్‌లో సాత్విక్-చిరాగ్ జోడి బ్రాంజ్ మెడల్ గెలుచుకున్నది. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడు మరో పతకాన్ని గెలుచుకోనున్నారు.

ఏషియన్ గేమ్స్ చాంపియన్స్‌గా నిలిచిన భారత జోడి మెన్స్ డబుల్స్ సెమీఫైనల్లో 11వ సీట్ ప్లేయర్లు చెన్ బో యాంగ్, లియు యితో తలపడనున్నారు. సెమీస్‌లో ఆడుతున్నప్పుడు అండర్‌డాగ్స్ ఎవరూ ఉండరని చిరాగ్ అన్నాడు. మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు క్వార్టర్స్‌లో ఓడిన విషయం తెలిసిందే.




# బిజినెస్ Business

## సెప్టెంబర్‌లో సగం రోజులు బ్యాంకులు బంద్..

**న్యూఢిల్లీ:** కస్టమర్లకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ ప్రతి నెలా బ్యాంకు సెలవుల జాబితాను ముందుగానే జారీ చేస్తుంది. అందుకు తగ్గట్టుగానే సెప్టెంబర్ నెలకు సంబంధించిన సెలవుల జాబితా కూడా తాజాగా విడుదలైంది. కాగా, ఆ నెలలో పండుగలు, వారాంతాలతో కలిపి సగం రోజులు బ్యాంకులకు సెలవులు ఉన్నాయి. అయితే ఆర్‌బీఐ సెలవుల జాబితాలోని బ్యాంకు సెలవులు అన్ని రాష్ట్రాలకు వర్తించవు. ఆయా ప్రాంతీయ వేడుకలు, పండుగల ప్రకారం సెలవులు ఇస్తారు. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని బ్యాంకులకు పబ్లిక్ హాలిడేస్ మాత్రం కామన్ గా ఉంటాయి.




సెప్టెంబర్ 3 (బుధవారం) : కర్మ పూజ సందర్భంగా జార్ఖండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో సెలవు.

సెప్టెంబర్ 4 (గురువారం) : కేరళలో ఓనం మొదటి రోజు సందర్భంగా హాలిడే

సెప్టెంబర్ 5 (శుక్రవారం) : మిలాద్-ఉన్-నబీ సందర్భంగా అహ్మదాబాద్, ఐజ్వాల్, బేలాపూర్, బెంగళూరు, భోపాల్, చెన్నై, డెహ్రాడూన్, హైదరాబాద్, ఇంఫాల్, కాన్పూర్, లక్నో, ముంబై, నాగ్‌పూర్, న్యూఢిల్లీ, రాంచీ, శ్రీనగర్, తిరువనంతపురం, విజయవాడలో బ్యాంకులకు సెలవు.

సెప్టెంబర్ 6 (శనివారం): ఇంద్రజాత్ర సందర్భంగా సిక్కిం, జమ్ము, రాయ్‌పూర్, శ్రీనగర్‌లో బ్యాంకులు పనిచేయవు.

సెప్టెంబర్ 7 : ఆదివారం

సెప్టెంబర్ 12 (శుక్రవారం) : ఈద్ ఇ మిలాద్ ఉల్ నబీ సందర్భంగా జమ్ము, శ్రీనగర్ ప్రాంతాల్లో మూసి ఉంటాయి.

సెప్టెంబర్ 13 : రెండో శనివారం

సెప్టెంబర్ 14 : ఆదివారం

సెప్టెంబర్ 21 : ఆదివారం

సెప్టెంబర్ 22 (సోమవారం) : నవరాత్రి స్థాపన సందర్భంగా రాజస్థాన్‌లో బ్యాంకులకు సెలవు.

సెప్టెంబర్ 23 (మంగళవారం) : మహారాజా హరి సింగ్ జీ జన్మదినాన్ని పురస్కరించుకుని జమ్ము, శ్రీనగర్‌లో బ్యాంకులకు సెలవు.

సెప్టెంబర్ 27 : నాలుగో శనివారం

సెప్టెంబర్ 28 : ఆదివారం

సెప్టెంబర్ 29 (సోమవారం) : మహా సప్తమి/దుర్గాపూజ సందర్భంగా త్రిపుర, అస్సాం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో బ్యాంకులకు సెలవు ఉంటుంది.

సెప్టెంబర్ 30 (మంగళవారం) : మహా అష్టమి / దుర్గాష్టమి / దుర్గా పూజ సందర్భంగా త్రిపుర, ఒడిశా, అస్సాం, మణిపూర్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, బీహార్, జార్ఖండ్ రాష్ట్రాల్లో బ్యాంకులు పనిచేయవు.

## మహిళలకు ఊహించని దెబ్బ..

**రికార్డ్ స్థాయిలో పెరిగిన బంగారం ధర!**



**న్యూఢిల్లీ:** దేశంలో బంగారం ధరలు మళ్లీ పరుగులు పెడుతున్నాయి. మహిళలకు ఊహించని దెబ్బ కొట్టింది. తగ్గినట్లే తగ్గి ఒక్కసారిగా రికార్డు స్థాయిలో దూపుకుపోతోంది. తులం బంగారం ధర ఇప్పుడు లక్షా 5 వేల రూపాయల వరకు ఉంది. ఇటీవల కాలంలో స్థిర ఆదాయం సమకూర్చే కమోడిటీ మార్కెట్లపైపు పెట్టుబడిదారులు మొగ్గు చూపుతున్నారు. అందులో భాగంగా బంగారం ధరల్లో మార్పులు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నమాట. గత కొన్ని రోజులుగా పసిడి ధరలు ఊగిసలాడుతున్నాయి. శుక్రవారంతో పోలిస్తే శనివారం బంగారం ధరలు రికార్డు స్థాయిలో ఎగబాకింది. మరి దేశంలో తులం బంగారం ధర ఎంత పెరిగిందో తెలిస్తే మీరే షాకవుతారు.

శనివారం మధ్యాహ్నం సమయానికి బంగారం ధరల్లో భారీ మార్పులు చోటు చేసుకున్నాయి. తులం బంగారంపై ఏకంగా 1640 రూపాయలు పెరిగింది. దీని బట్టి చూస్తే ఇంకా ఎంత పెరుగుతుందో ఊహించవచ్చు. తగ్గినప్పుడు తక్కువ నమోదు అవుతున్నప్పటికీ పెరిగేటప్పుడు మాత్రం రెట్టింపు స్థాయిలో పెరుగుతోంది. ప్రస్తుతం 24 క్యారెట్ల బంగారం ధర రూ.1640 పెరిగి 1,04,950కు చేరుకుంది. అంటే దాదాపు రూ.లక్షా 5వేల వద్ద నమోదైనట్లే. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధరపై రూ.1200 పెరిగి 96,200 రూపాయల వద్ద ఉంది.

ఇక వెండి విషయానికొస్తే ఇది కూడా నేనెందుకు తగ్గాలి అన్నట్లు 1100 రూపాయలు పెరిగింది. ప్రస్తుతం కిలో వెండి ధర 1,21,000 ఉంది. ఇక హైదరాబాద్, కేరళ, చెన్నై నగరాల్లో అయితే మరింత ఎక్కువగా ఉంది. ఇక్కడ కిలో సిల్వర్ ధర 1,31,000 ఉంది.

ఇదిలా ఉంటే.. భారతదేశంలో బంగారం ధరలు సామాన్యులకు షాక్ ఇస్తున్నాయనే చెప్పాలి. ఇప్పటికే ఆకాశాన్నంటిన బంగారం ధరలు.. సామాన్యుడు సైతం కొనలేని పరిస్థితి ఉంది. సామాన్యుడు కూతురు పెళ్లి కోసం తులం బంగారం కొనాలంటేనే లక్షా 5 వేల వరకు చెల్లించుకునే పరిస్థితి ఉంది. అలాంటిది సామాన్యుడు కొనాలంటేనే భయపడిపోతున్నాడు. ఇక ఇప్పుడు పండుగ సీజన్ కొనసాగుతోంది. రానున్న రోజుల్లో దసరా, దీపావళి పండలు ఉన్నాయి. ఇంకా మరింత పెరిగే అవకాశం కనిపిస్తోందని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఆగస్టు నెలలో ధరలు తగ్గుతాయని చాలా మంది భావించినప్పటికీ అవేమి జరగలేదు.

**ధరలు పెరగడానికి కారణాలు ఏంటి?**

బులియన్ మార్కెట్ నిపుణుల ప్రకారం.. బంగారం ధరల పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి పెరగడం, డాలర్ విలువలో మార్పులు రావడం, అంతర్జాతీయ మార్కెట్లో బంగారం డిమాండ్ అధికంగా ఉండటం ఇవన్నీ ప్రధాన కారణాలు అని చెబుతున్నారు. అంతేకాదు ద్రవ్యోల్బణం పెరిగిన సందర్భాల్లో చాలా మంది పెట్టుబడిదారులు బంగారం వైపు మళ్లడం వల్ల ధరలు ఇంకా ఎగబాకుతున్నాయి. ఇక రానున్న పండుగ సీజన్‌లో భారత్‌లో బంగారం డిమాండ్ మరింత పెరుగుతుందని అంచనా.

## సెప్టెంబర్ 1 నుంచి మారనున్న బ్యాంకుల నియమాలు..

**ఇక ఛార్జీల మోత!**



**న్యూఢిల్లీ:** సెప్టెంబర్ 2025 ప్రారంభం సామాన్యులకు అనేక కొత్త మార్పులను తీసుకువస్తోంది. ఈ మార్పులు గృహ ఖర్చులు, బ్యాంకింగ్, పెట్టుబడి, రోజువారీ అవసరాలకు సంబంధించినవి. మీరు ఈ నియమాలను ముందుగానే తెలుసుకుంటే మీరు బడ్జెట్‌ను నిర్వహించగలుగుతారు. కానీ అనవసరమైన ఖర్చులను కూడా నివారించవచ్చు. సెప్టెంబర్ 1 నుండి అమలు చేయబోయే 5 ప్రధాన మార్పుల గురించి తెలుసుకుందాం.

ఇప్పటివరకు బంగారు ఆభరణాలపై మాత్రమే హాల్‌మార్కింగ్ అనే నియమం ఉండేది. కానీ సెప్టెంబర్ 1 నుండి ఈ నియమం వెండిపై కూడా వర్తిస్తుంది. అంటే ఇప్పుడు మీరు ఏ వెండి ఆభరణాలు లేదా పాత్రలను కొనుగోలు చేసినా దానికి ఖచ్చితంగా హాల్‌మార్క్ ముద్ర ఉంటుంది. ఇది వినియోగదారులకు స్వచ్ఛమైన నమ్మకమైన ఉత్పత్తులను అందిస్తుంది. నకిలీ వస్తువుల నుండి వారిని రక్షిస్తుంది. అయితే దీని కారణంగా వెండి ధరలలో కొన్ని హెచ్చుతగ్గులు ఉండవచ్చని ఆభరణాల వ్యాపారులు భావిస్తున్నారు. మీరు పెట్టుబడి ప్రయోజనాల కోసం వెండిని కొనాలని ఆలోచిస్తుంటే ధరలపై ప్రత్యేక నిఘా ఉంచడం ముఖ్యం.

దేశంలోని అతిపెద్ద బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన కార్డుదారులకు ఛార్జీలను పెంచాలని నిర్ణయించింది. కొత్త నిబంధనల ప్రకారం, ఒక కస్టమర్ ఆటో-డెబిట్ విఫలమైతే అతనిపై 2% జరిమానా విధించనుంది. దీనితో పాటు పెట్రోల్ పంపులలో అంతర్జాతీయ లావాదేవీలు, కార్డ్ చెల్లింపులకు మరిన్ని ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. అలాగే ఆన్‌లైన్ షాపింగ్‌లో అందుకున్న రివార్డ్ పాయింట్ల విలువ కూడా తగ్గవచ్చు. దీని అర్థం కార్డును ఉపయోగించడం ఇకపై మునుపటిలా చౌకగా, ప్రయోజనకరంగా ఉండదు.

సిలిండర్ ధరలు ప్రతి నెల ఒకటో తేదీన నిర్ణయిస్తారు. చమురు కంపెనీలు సెప్టెంబర్ 1న కొత్త ధరలను కూడా విడుదల చేస్తాయి. ఈ ధరలు అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధర, డాలర్, రూపాయి కదలికలపై ఆధారపడి ఉంటాయి. ధర పెరిగితే వంటగది బడ్జెట్ ప్రత్యక్షంగా ప్రభావితమవుతుంది. అయితే అది తగ్గితే, కొంత ఉపశమనం ఉండవచ్చు. వినియోగదారుల కళ్ళు మళ్ళీ గ్యాస్ సిలిండర్ల కొత్త రేట్లపై స్థిరపడ్డాయి.

# పోష్ చట్టం 2013 సమర్ధవంతమైన అమలు కోసం మహిళలకు వేధింపు రహిత పని ప్రదేశాల నిర్మాణం పై ఇంటర్ ఫేస్ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్. హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్ః**

సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం మహిళలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పురుషులతో సమానంగా కలిసి తిరిగే సమాజం కోసం చేపట్టింది అన్నారు మీరు పని చేసే ఉద్యోగంలో ఎలాంటి వేధింపులు ఉన్నా ఈ చట్టం మీకు ఉపయోగపడుతుంది అన్నారు. ఈ చట్టం గురించి మీరు పనిచేసే చోట , మీతో కలసి పనిచేసే మహిళలు అవగాహన కల్పించాలి అన్నారు

ప్రధానంగా ఈ చట్టం ఉద్దేశం వ్యక్తి ని శిక్షించడం కన్నా ఒక వ్యక్తి ని మార్చడం అని అన్నారు ఆశలు అందరూ కూడా మీయొక్క గ్రామంలో హెల్త్ క్యాంపు లో చేసినపుడు ఏమైనా విష జ్వరాలు వస్తే జిల్లా ఆసుపత్రి కి తరలించి మెరుగైన చికిత్స అందించాలని చెప్పారు ప్రధానంగా ఆశలు చేయాల్సింది జిల్లా ఆసుపత్రి లో నార్మల్ డెలివరీ లు అయ్యేలా చూడాలి అన్నారు గర్భిణీలు లు 9 నెలలు మన ఆసుపత్రి లో చెకప్ లు చేయించుకొని ప్రైవేట్ కి వెళ్తున్నారు అలా వెళ్తున్న వారిని గుర్తొచ్చి వారికి వాళ్ళ కుటుంబం సభ్యులతో కలిసి మాట్లాడి వాళ్ళకి ధైర్యం చెప్పి ప్రభుత్వ ఆసుపత్రి లో డెలివరీ అయ్యేలా చెయ్యాలి అని చెప్పారు




## రహదారికి మరమ్మతులు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలోని అధ్వాన్నంగా మారి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న మిర్యాలగూడ –భీమారం –సూర్యాపేట రోడ్డుపై స్పందించిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఎట్టకేలకు మరమ్మతులు చేయించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎంతో సమస్యగా ఉన్న మిర్యాలగూడ –భీమవరం– సూర్యాపేట రోడ్డు వర్షాకాలం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రహించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ వెంటనే స్పందించి రోడ్డు మరమ్మత్తు పనులు చేయించారు. దీంతో ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మియాపూర్ సి.ఐ. పి. శివ ప్రసాద్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**




మియాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. శివ ప్రసాద్ జన్మదిన వేడుక సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు. మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్,ఎం.బాబ్జీ,ఎం.ఆర్.కె. చౌదరి, వినోద్ చౌదరి, గోకినేపల్లి రమేష్ ,నాని,మన్నం సుబ్బానాయుడు, సింహా, అభిజీత్, లతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి, అభివృద్ధి, శాంతి, సౌభాగ్యానికి ప్రతీకగా ఒక మొక్కను బహూకరించారు. సిఐ శివప్రసాద్ నిండు నూరేళ్ళు వర్ధిల్లాలి అని ఆరోగ్యంగా, ఆనందంగా ఉండి, సమాజ సేవలో విజయవంతంగా ముందుకు సాగాలని మనసారా కోరుకుంటున్నాము అని ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్ ఆకాంక్షించారు.

## భగీరథ మంచినీళ్లు పైపుల లీకేజీ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ పట్టణం ఈదులగూడెం సెంటర్ ప్రక్కన వార్డు మొదటి వీధిలో మిషన్ భగీరథ మంచినీళ్లు పైపుల లీకేజీ అయి ప్రవహిస్తున్నది.దీనివల్ల పెద్ద గుంటలు పడి వాహనాలకు రాకపోకలకు పశువులు వెళ్లడానికి ఇబ్బంది ఏర్పడి ప్రమాదాలకు గురవుతున్నారు. ఆ గుంటలో రాత్రిపూట పడిన సందర్భాలు కూడా ఉన్నవి. మంచినీరు ఎక్కువగా వృధా అవుతున్నది, దాదాపు రెండు మూడు ఎకరాల పొలానికి సరిపోయే నీరు వృధా అవుతున్నదని అక్కడ ప్రాంత ప్రజలు చెప్తున్నారు. నీరు బ్యాక్టీరియాతో కలుషితమై వ్యాధులకు గురయ్యే అవకాశం కూడా ఉన్నది. మిషన్ భగీరథ ఇంజనీర్లు, మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి నీటి లీకేజీని అరికట్టి గుంటలను కూడా పూడ్చివేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి మల్లు గౌతమ్ రెడ్డి ఈదులగూడెం శాఖ కార్యదర్శి గాయం రమణారెడ్డి , డివైఎఫ్ఐ నాయకులు అంజద్, భవన నిర్మాణ కార్మికుడు బాల, ధనుంజయ నాయుడు. దుర్గారావు ప్రజలున్నారు

## సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం పాటించాలి

**-టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ**



**ఖమ్మం జిల్లా అక్షిత న్యూస్:**

సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం పాటించాలని టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ తీర్మానం చేశారు. నిన్న టీఎన్జీవోస్ భవన్ లో యూనియన్ ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశం యూనియన్ అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర టీజీఈ జేఏసీ కార్యాచరణ ప్రకారం సెప్టెంబర్ 1న ఖమ్మం జిల్లా ఐడిఓసి కార్యాలయం వద్ద ఉదయం 10:00 గంటలకు నల్ల బ్యాడ్జీలు నల్ల దుస్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయం. ఉద్యోగులందరూ పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని యూనియన్ పిలుపు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాష్ట్ర టీజీఇ జేఏసీ ఆధ్వర్యంలో జరిగే బస్సు యాత్రలో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు.సకల ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని తీర్మానం.ఆగస్టు 31న పదవీ విరమణ చేస్తున్న టీజీవో ఖమ్మం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ టీఎన్జీవోస్ యూనియన్ ఉపాధ్యక్షుడు ఆయుష్ ప్రకాష్ ని జిల్లా కార్యవర్గం తరఫున సన్మానించి అభినందనలు తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ టీజీఇహెయిట్స్ లో భాగస్వామ్యం కల్పించేందుకు జిల్లా కార్యవర్గం కృషి చేయాలని నిర్ణయం.ఈ సమావేశంలో కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ కేంద్ర సంఘం కార్యదర్శులు జెడ్ ఎస్ జైపాల్ విజయ్ కుమార్ గంగవరపు బాలకృష్ణ అసోసియేట్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్ కోశాధికారి వల్లపు వెంకన్న జిల్లా కార్యవర్గం యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు ఫోరం అధ్యక్ష కార్యదర్శులు మహిళా విభాగం కార్యవర్గం పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై అఖిలపక్ష సమావేశం.



**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై కొమురవెల్లి మండలంలో శనివారం అఖిలపక్ష సమావేశం జరిగింది. ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి అన్ని ప్రధాన రాజకీయ పార్టీల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు,పంచాయతీ కార్యదర్శులు అధికారులు హాజరయ్యారు.సమావేశంలో ఓటర్ల జాబితా,పోలింగ్ కేంద్రాలపై చర్చ జరిగింది. కొన్ని గ్రామాలలో ఓటర్ల పేర్లలో తప్పులు, పేర్లు లేకపోవడం వంటి అంశాలపై పార్టీల ప్రతినిధులు అభ్యంతరాలు తెలిపారు.ఈ సమావేశంలో లేవనెత్తిన అభ్యంతరాలన్నీ రికార్డులో నమోదు చేసి వీటిని జిల్లా పంచాయతీ అధికారి డిపిఓ కి పంపించి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకారం అభ్యంతరాల స్వీకరణకు నేటి తో గడువు ముగిసిందని అన్నారు, తుది ఓటర్ల జాబితా సెప్టెంబర్ 2న ప్రచురించబడుతుందని అన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థను బలపర్చడంలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలుచురుకుగాపాల్గొనాలని, పారదర్శకంగా ఎన్నికలు జరగడానికి అందరూ సహకరించాలని ఎంపీడీవో శ్రీనివాస్ వర్మ పిలుపునిచ్చారు.

## సమాజ సేవలో యువత ముందుండాలి

**మునగాల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు**

**తాడు వాయి అక్షిత ప్రతినిధి,ఆగస్టు 30**





మునగాల మండల లోని తాడు వాయి గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం పరిధిలో మునగాల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లే పల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పిచ్చి మొక్కలకు పిచికారి చేయించడం జరిగిందిఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లెపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామంలో ఎవరి ఇంటి ముందు వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వర్షాకాలంలో నీరు ఇంటి ముందు నిల్వ ఉంచకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలను కోరారు ఇట్టి కార్యక్రమంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం అర్చకులు సత్యనారాయణ శాస్త్రి కోట ఆలీబాబా కొలిశెట్టి నాగరాజు లొడంగి మహేష్ జిల్లెపల్లి వినయ్ కుంభం వీరబాబు కుంభం శ్రీను కోట వీరయ్య కోట వెంకన్న లడ్డు గ్రామపంచాయతీ సిబ్బంది ఏఎన్ఎం మయూరి తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలోని అభివృద్ధి పనులలోని భాగంగా ఇరిగేషన్,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారం తో ఎస్సీ కార్పొరేషన్ నుండి మంజూరైన 68 లక్షల నిధులతో సీసీ రోడ్లు మరియు డ్రైనేజ్ పనులకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శంకుస్థాపన





చేయడం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు నరాల కొండారెడ్డి మాట్లాడుతూ చింతలపాలెం మండల కేంద్రాన్ని అంచలంచలుగా అభివృద్ధి పనులు చేపిస్తూ ఉత్తమ మండలంగా తీర్చిదిద్దాలని అభివృద్ధి అంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిలకల శ్రీనివాసరెడ్డి , నంది రెడ్డి ఇంద్రారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు దొండపాటి వెంకటరెడ్డి,సామ్యా నాయక్,శంకరాచారి,సీనియర్ నాయకులు మార్తాల సీతారెడ్డి,మాజీ సర్పంచ్ వాంకుడోత్ హుస్సేన్ ,మాజీ ఎంపీటీసీ తోట అంజయ్య , షేక్ మతీన్ ,అంబటి రామకృష్ణారెడ్డి,గంధం. చంద్రయ్య,చింతిర్యాల సురేందర్,బాలచంద్రు, కొండలుబీ సోమయ్యబీ రాజుబీ మాజీ సర్పంచ్ గోనె అంకయ్య,భీమిశెట్టి పద్మ, గుడిసె వెంకటరెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ దొంగల కార్తిక్ యాదవ్ , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలకు నిలయం కొత్త లంకపల్లి గ్రామపంచాయతీ

**సత్తుపల్లి, అక్షిత న్యూస్**

ఖమ్మంజిల్లా పెనుబల్లి మండల పరిధిలోని లంకపల్లి గ్రామ సీపీఎం శాఖ ఆధ్వర్యంలో గత ప్రభుత్వ హయాంలో నూతనంగా ఏర్పాటు చేసిన కొత్త లంకపల్లి గ్రామ పంచాయతీలో ప్రజా సమస్యలపై సర్వే చేయడం జరిగింది. అనేక సమస్యలతో ప్రజలు అల్లాడిపోతున్నారు, కొత్త లంకపల్లి లో గిరిజనులు నివాసం ఉంటున్న ప్రాంతానికి మంచినీళ్లు వాటర్ ట్యాంక్ ద్వారా రాకుండా ఇబ్బందులకు గురౌతున్నారు. చెత్తాచెదారం రోడ్డు పక్కనే వేయడం వలన దోమలు ఈగలు విపరీతంగా పెరిగిపోయి చెడు వాసన రావడం ,చెడు దుర్వాసనకు విష జ్వరాలు, మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ వంటి జబ్బుల బారిన పడుతున్నారు ప్రజలు. గిరిజన పిల్లలు చదువుకుంటున్న పాఠశాల పూర్తిగా శిథిలావస్థకు చేరింది. సుందరయ్య కాలనీ మురికి నీటితో నిండిపోయింది. దీని వలన ప్రజలకు అనేక సీజనల్ వ్యాధులు,అంటు వ్యాధులు సంభవిస్తున్నాయి. ఈ సమస్యలు పరిష్కారం చేయాలని, గ్రామపంచాయతీ కార్యాలయం ముందు సిపిఎం నాయకత్వంలో






ధర్నా నిర్వహించి, గ్రామపంచాయతీ కార్యదర్శికి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు మాట్లాడుతూ కొత్త లంకపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని, అధికారులు వెంటనే స్పందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తిరుపతిరావు పాల్గొని మాట్లాడుతూ మంచినీటి సమస్య, మురుగునీటి సమస్య, చెత్తాచెదారం సమస్యలను పరిష్కారం చేయటంలో అధికారులు వైఫల్యం చెందుతున్నారని, గ్రిడ్ మరియు ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు తక్షణమే స్పందించి త్రాగునీటి వసతి కల్పించి,మురుగు నీరు నిల్వ లేకుండా సమస్యలకు పరిష్కారం కనుగొని పరిష్కరించాలని, గత ఐదు సంవత్సరాల నుంచి వాటర్ ట్యాంక్ పనిచేయకపోతే అధికారులు నిమ్మకుండిగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు తడికమళ్ళ చిరంజీవి, పోతిని కొరయ్య, పోతన బుచ్చాలు, చిలక రమణ, కాలసాని శ్రీనివాసరావు, గుడిమెట్ల బాబు, పోతిని సత్యనారాయణ, గొల్లమందల సరస్వతి,సర్దార్,వట్టిగ బజార్, పి. లక్ష్మయ్య, రేసు పద్మ, చిలకా రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాదారపు రేఖ శ్రీ పుట్టినరోజు అన్నదానం

**నార్కెట్ పల్లి, అక్షిత ప్రతినిధి,ఆగష్టు 30**




రాధారపు రాములు మనవరాలు, రాధారపు దశరథ–అరుణ కూతురు రేఖ శ్రీ పుట్టినరోజున నిరుపేదలకు బాటసారులకు, నిస్సహాయులకు బిక్షాటన చేసేవారికి 100 మందికి అన్నదానం చేయడం జరిగింది.దశరథ మాట్లాడుతూ నా కూతురు రేఖ శ్రీ పుట్టినరోజున నిజమైన నిరుపేదల మధ్య ఆకలి తీర్చినందుకు నా కూతురు క్షేమంగా దీవించినందుకు అందరికి నా మనసారా కృతజ్ఞతలు. 366రోజుల నుండి అన్నదానం చేయడం దైద నాగరాజుని అభినందనలు తెలియజేస్తూ శాలువాతో సత్కారించి, ఇక ముందు కూడా ఇలాగే ఇక్కడే ప్రతి కార్యం జరుపుకుంటాను అని తెలియజేస్తున్నాను,ఈ సంస్థ లో 4వ సారి అన్నదానం చేయడం.ఈ కార్యక్రమం లో నార్కెట్ పల్లి పట్టణ అధ్యక్షులు జెరిపోతుల భరత్, ఇడుకుల సంపత్ జిట్టా శ్రీకాంత్, కందటి ప్రదీప్ కుమార్, రాజారామ్,తదితరులు పాల్గొన్నారు

## పెద్ద చెరువుతో పెద్ద రోగాలు

**నారాయణగూడెం అక్షిత ప్రతినిధి**



సూర్యాపేట జిల్లా మునగాల మండలం నారాయణగూడెం గ్రామంలో విష జ్వరాలతో ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలు మునగాల మండల కేంద్రానికి సంబంధించిన చెరువు వల్ల నారాయణ గూడెం గ్రామంలోని ప్రజలు అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు అట్టి గ్రామం మునగాల చెరువు యొక్క నీరు దగ్గరగా రావడం వల్ల గ్రామంలోని ప్రజలు డెంగ్యూ,మలేరియా రక్త కణాల తగ్గుదల లాంటి రోగాలతో సతమతం అవుతున్నారు కార్పొరేట్ హాస్పిటల్స్ కి వెళ్లి వైద్యం చేయించుకునే స్తోమత లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు తక్షణమే చెరువు వాటర్ తగ్గించి నారాయణగూడెం ప్రజలను రోగాల బారినుండి కాపాడవలసిందిగా గ్రామ ప్రజలు తమ గోడును వెళ్ళబోసుకుంటున్నారు.

## యూత్ ఫర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత బ్యాగులు, నోట్ బుక్ లు, పంపిణీ




**పీఏ పల్లి, అక్షిత ప్రతినిధి:**

యూత్ ఫర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో పి ఏ పల్లి మండల కేంద్రంలోని బాలాజీనగర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యందు విద్యార్థులకు ఉచిత బ్యాగులు, నోట్ బుక్ లు, ఇతర స్టేషనరీ సామగ్రి పంపిణీ చేసారు. ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి ఎ.వెంకటయ్య. వారు మాట్లాడుతూ గ్రామీణ పేద విద్యార్థులకు యూత్ ఫర్ సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యం లో చేయూతనివ్వడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు. ఇటువంటి సేవా కార్యక్రమాల వలన విద్యాభివృద్ధికి దోహదం చేస్తుందని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేతావత్ మూనా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీష్, జైశంకర్, రవి, యుగంధర్, యూత్ ఫర్ సేవా వాలంటీర్ మెగావత్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమోషనల్ స్టోరీ లైన్‌లో ఘాటీ

### విడుదల కోసం అభిమానుల ఆసక్తి



స్టార్ బ్యూటీ అనుష్క శెట్టి లీడ్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం 'ఘాటి' ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసింది. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి తెరకెక్కిస్తున్న ఈ చిత్రం ఎప్పుడు ఎప్పుడు విడుదల అవుతుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఈ సినిమా పలు కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చింది. ఇక ఇప్పుడు ఈ చిత్రం సెప్టెంబర్ 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అయింది. ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్స్ కూడా శరవేగంగా జరుపుతున్నారు. ఈ క్రమంలో ఈ చిత్రం తాజాగా సెన్సార్ పనులు కూడా ముగించుకుంది. కాగా ఈ సినిమాకు సెన్సార్ బోర్డు యూ/ఎ సర్టిఫికెట్ జారీ చేసింది. ఈ సినిమాలో శీలవతి పాత్రలో అనుష్క స్టన్నింగ్ పర్ఫార్మెన్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకోనుందని చిత్ర యూనిట్ చెబుతోంది. ఈ చిత్ర రన్-టైమ్‌ను 2 గంటల 37 నిమిషాలకు లాక్ చేశారు మేకర్స్. కాగా ఈ సినిమాలోని యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులను థ్రిల్ చేస్తాయని చిత్ర యూనిట్ వెల్లడించింది. ఈ సినిమా కథ ఎమోషనల్ జర్నీగా ప్రారంభమై, ఇంటర్వెల్ వరకు సున్నితంగా నడిచినప్పటికి, ఇంటర్వెల్ తర్వాత మాత్రం ఆడియన్స్‌ను పూర్తిగా షాక్‌కు గురిచేయడం ఖాయం అంటున్నారు. ఇంటర్వెల్ తర్వాత కథ ఒక్కసారిగా అతి తీవ్ర యాక్షన్ మోడ్ లోకి వెళ్లి, గంజాయి మాఫియా నేపథ్యం పై రగిలే కథతో ప్రేక్షకులను సీట్ ఎడ్జ్‌లో కూర్చోబెట్టనుందట. కోట్లాది అభిమానులను సంపాదించుకున్న అనుష్క పెద్దగా సినిమాలు చేయక పోవడంతో, ఆమె అభిమానులు కొత్త సినిమా కోసం చాలా రోజులుగా ఎదురు చూస్తున్నారు.




## మళ్లీ గ్లామరస్ రోల్స్..

### కమ్ బ్యాక్ ఎంట్రీకి కంగనా రనౌత్ ప్లాన్..?

ఓ వైపు సినిమాలు, మరోవైపు పాలిటిక్స్.. ఇలా ప్లాట్‌ఫాం ఏదైనా తనదైన బోల్డ్ కామెంట్స్‌తో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తుంటుంది బాలీవ్డు భామ కంగనరనౌత్. చివరగా ఎమర్జెన్సీ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన ఈ బ్యూటీ గ్లామరస్ రోల్స్ చేయక చాలా కాలమే అవుతుంది. అయితే ఈ బ్యూటీ మళ్లీ తనలోకి గ్లామర్ యాంగిల్‌ను చూపించేందుకు రెడీ అవుతుందన్న వార్త ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. బీటౌన్ సర్కిల్‌లో రౌండప్ చేస్తున్న తాజా కథనాల ప్రకారం కంగనారనౌత్ డైరెక్టర్లు వికాస్ బహల్, ఆనంద్ ఎల్ రాయ్‌తో మరోసారి కలిసి చేయబోతుందట. కంగనారనౌత్ ఈ సారి హిట్ ప్రాజెక్టుల సీక్వెల్స్‌తో ట్రాక్‌పైకి వచ్చేలా క్వీన్ 2, తను వెడ్స్ మను 3 సినిమాలను సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు ప్లాన్ చేస్తుందని తాజాగా ఓ వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో చక్కర్లు కొడుతోంది. కంగనా ఈ ఏడాది నవంబర్ నుంచి క్వీన్ సీక్వెల్ షురూ చేయనుందని సమాచారం. వికాస్ బాల్ ఇప్పటికే క్వీన్ సీక్వెల్ రెడీ చేశాడని.. ప్రస్తుతం యూకేలో లొకేషన్ల వేటలో ఉన్నాడని బాలీవుడ్ సర్కిల్ సమాచారం. సీక్వెల్ మొదటి పార్ట్ లాగే ఇండియాతోపాటు ఓవర్సీస్ బ్యాక్‌డ్రాప్‌లో కొనసాగనుందని తెలుస్తోంది. ఇక క్వీన్ 2 పూర్తి చేసిన తర్వాత తను వెడ్స్ మను 3ను సెట్స్‌పైకి తీసుకెళ్లాలని ఫిక్స్ అవగా.. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ కూడా పూర్తయినట్టు ఇన్ సైడ్ టాక్. తేరే ఇష్క్ మే తర్వాత ఆనంద్ ఎల్ రాయ్ చేయబోయే ప్రాజెక్ట్ ఇదేనని బీటౌన్ సర్కిల్ సమాచారం. మొత్తానికి ఓ వైపు ఎంపీగా రాజకీయాల్లో బిజీగా ఉన్న కంగనారనౌత్.. ఇక సీక్వెల్స్‌తో మళ్లీ ఫాంలోకి రావాలని గట్టిగానే ప్రయత్నిస్తున్నట్టు తాజా కథనాలు క్లారిటీ ఇచ్చేస్తున్నాయి.

## మిరాయ్ చిత్రంపై అంచనాలు పెంచిన ట్రైలర్

ఈ మధ్యకాలంలో వందల కోట్ల బడ్జెట్‌తో రూపొందుతున్న సినిమాలు కూడా గ్రాఫిక్స్ విషయంలో నెటిజన్లను మెప్పించలేక ట్రోలింగ్ బారిన పడుతున్నాయి. కానీ యంగ్ హీరో తేజ సజ్జ పరిమిత బడ్జెట్‌లోనూ వావ్ ఫ్యాక్టర్ ఉన్న విజువల్ సినిమాలతో సూపర్ హీరోగా ఎదుగుతున్నాడు. 'హనుమాన్' తర్వాత ఆయన జాగ్రత్తగా సినిమాలు ఎంచుకుని, పాన్ ఇండియా ప్రేక్షకులకు యూనివర్సల్ కంటెంట్ అందిస్తున్నాడు. తాజాగా, కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన 'మిరాయ్' ట్రైలర్ రిలీజ్ అయింది. కేవలం మూడు నిమిషాల - ట్రైలర్ మాత్రమే అయినా, సినిమాపై అంచనాలను విపరీతంగా పెంచింది. ప్రారంభం నుండి ముగింపు వరకు ప్రతి ఫ్రేమ్ గూస్‌బంప్స్ ఇచ్చేలా ఉంది. ఈ మధ్యకాలంలో ఇంత యునానిమస్ పాజిటివ్ రెస్పాన్స్ పొందిన -ట్రైలర్ మరొకటి రాలేదని చెప్పాలి. -ట్రైలర్‌లో హీరో తేజ సజ్జ, విలన్ కోసం వెతికే తొమ్మిది శక్తివంతమైన గ్రంథాలు, వాటిని అడ్డుకునే యోధుడి పోరాటం, ఎనర్జిటిక్ యాక్షన్ స్టంట్స్, అడ్వెంచర్ ఎలిమెంట్స్ అందించిన విధంగా సన్నివేశాలు ఉ న్నాయి. యోధుడిగా కనిపించబోతున్న తేజ.. మరోసారి సూపర్ హీరోగా -ట్రైలర్‌తో సక్సెస్ అయ్యాడు. -ట్రైలర్ చివర్లో శ్రీరాముడు షాట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విజువల్ ఎఫెక్ట్స్ విషయంలో సోషల్ మీడియాలో ప్రశంసలు పొందుతోంది. ఈ సినిమాలో డైనమిక్ హీరో మంచు మనోజ్, సీనియర్ హీరోయిన్ శ్రియ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మొత్తంగా, ఈ ఫాంటసీ యాక్షన్-అడ్వెంచర్ సినిమా పాన్ ఇండియా ప్రేక్షకులకు అంచనాలను పెంచుతూ, సెప్టెంబర్ 12న బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేయడానికి సిద్ధంగా ఉంది.




## దసరా కానుకగా పవన్ కళ్యాణ్ ఓజీ

### సువ్విసువ్వి పాటకు వేలాది లైక్‌లు

హరిహర వీరమల్లు చిత్రంతో నిరాశపరిచిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఓజీ చిత్రంతో ఫ్యాన్స్‌కి మంచి కిక్ ఇవ్వబోతున్నాడు. ఈ సినిమా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న ' ఓజీ ' చిత్రం దసరా కానుకగా సెప్టెంబర్ 25న రిలీజ్ కానుంది. నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్లో తెరకెక్కుతోన్న 'అఖండ 2' చిత్రం దసరాకి వస్తుందని ముందు ప్రచారం జరిగినా, అది రేసు నుంచి తప్పుకోవడంతో 'ఓజీ'కి మరింత ప్లస్ కానుంది. సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మించారు. పీరియాడికల్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా రానున్న ఈ చిత్రంలో పవన్ సరసన ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తోంది. ఎప్పుడో రావాల్సిన ఈ చిత్రం పవన్ కళ్యాణ్ బిజీ షెడ్యూల్ కారణంగా కాస్త ఆలస్యమైంది. చివరికి అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని సెప్టెంబర్ 25న రిలీజ్‌కి సిద్ధమైంది. ఓవర్సీస్‌లో ఒకరోజు ముందుగానే ప్రీమియర్ షోలు పడనున్నాయి. ఇందుకోసం ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ కూడా మొదలయ్యాయి. ఈ చిత్రానికి సంబంధించి స్టోరీ లైన్ ఒకటి బలంగా వినిపిస్తోంది. అదే నిజమైతే 'ఓజీ' బ్లాక్‌బస్టర్ కావడం ఖాయం అంటూ ఫ్యాన్స్ చెప్పుకొస్తున్నారు. సోషల్‌మీడియాలో వినిపిస్తోన్న సమాచారం ప్రకారం ... ముంబయి అండర్ వరల్డ్ నుండి పూర్తిగా మాయమైన 'ఓజస్



గంభీర' మళ్లీ తిరిగి రావడం, చీకటి ప్రపంచాన్ని శాసిస్తోన్న నిరంకుశ శత్రువైన ఓమి భావుని మట్టి కరిపించి తన సామ్రాజ్యాన్ని మళ్లీ ఎలా హస్తగతం చేసుకున్నాడన్నది చిత్ర కథగా తెలుస్తుంది. ఓజస్ గంభీర ప్రత్యర్థుల్ని ఎంత కిరాతకంగా హతమార్చాడు, నమ్మక ద్రోహానికి పాల్పడిన వారిని ఎలా శిక్షించాడు వంటి సీన్స్‌ని సుజీత్ చాలా అద్భుతంగా తెరకెక్కించాడట. పదేళ్లు కనిపించకుండా పోయిన ఓజస్ ఎక్కడికి వెళ్లాడు, ఏం చేశాడు అన్నది ఏ మాత్రం గెస్ చేయలేరట. కథ వినడానికి రొటీ-న్‌గానే ఉన్నా సుజీత్ టేకింగ్ సినిమాని మరో స్థాయికి తీసుకెళతాడని ముచ్చటించుకుంటున్నారు. వినాయక చవితి సందర్భంగా రిలీజ్ చేసిన 'సువ్వి సువ్వి' సాంగ్‌లో అయితే పవన్ లుక్ ఫ్యాన్స్‌కి తెగ నచ్చేసింది అని చెప్పాలి. ఈ మూవీ కోసం ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## రోషన్ కనకాల 'మోగ్లీ' గ్లింప్స్..

### ఆకట్టుకుంటున్న రగ్గడ్ లుక్

యువ కథానాయకుడు రోషన్ కనకాల తన తాజా చిత్రం 'మోగ్లీ 2025'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. సందీప్ రాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. తాజాగా, ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా చిత్ర యూనిట్ ఒక గ్లింప్స్‌ను విడుదల చేసింది. ఈ గ్లింప్స్‌ను మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ లాంచ్ చేసి చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ గ్లింప్స్‌లో హీరో నాని వాయిస్ ఓవర్‌తో ప్రారంభం కావడం విశేషం. ఇందులో రోషన్ కనకాల రగ్గడ్ అవతారంలో, పూర్తి కొత్త లుక్‌లో కనిపించి అందరినీ ఆకట్టుకున్నాడు. కథానాయికగా సాక్షి మడోల్కర్, విలన్‌గా బండి సరోజ్ కుమార్ మంచి ఇంపాక్ట్ క్రియేట్ చేశారు. 2025లో అటవీ నేపథ్యంతో సాగే ఒక ప్రేమకథగా ఈ సినిమా రూపొందు తున్నట్లు గ్లింప్స్‌లో చూపించారు. అటవీ సన్నివేశాలు, గ్రాఫిక్స్ సినిమాపై ఆసక్తిని పెంచే విధంగా ఉన్నాయి. ఈ చిత్రానికి కెమెరామెన్‌గా రామ మారుతి.ఎం, సంగీత దర్శకుడిగా కాలభైరవ పని చేస్తున్నారు. ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించే అవకాశం ఉంది.



## చిరుతో...వెంకటేశ్ చేరేది అప్పడే



'మన శంకరవరప్రసాద్ గారు'గా సంక్రాంతి బరిలో సందడి చేయనున్నారు కథానాయకుడు చిరంజీవి. ఆయన -టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. నయనతార కథానాయిక. హీరో వెంకటేశ్ ఇందులో ప్రత్యేక పాత్రలో సందడి చేయనున్నట్లు- అనిల్ ఇప్పటికే ప్రకటించారు. ఈ సినిమా కోసం ఆయన వచ్చే నెల మధ్య నుంచి సెట్లోకి అడుగు పెట్టనున్నట్లు- సమాచారం. హైదరాబాద్‌లో మొదలు కానున్న ఈ కొత్త షెడ్యూల్ కోసం ఇప్పటికే సన్నాహాలు మొదలయ్యాయి. ఈ కథలో వెంకీ పాత్రకు ఎంతో ప్రాధాన్యత ఉందని.. చిరుతో పాటతో పాటు- యాక్షన్ సీక్వెన్స్‌లోనూ భాగమయ్యే అవకాశముందని ప్రచారం జరుగుతోంది. వినోదం, యాక్షన్ అంశాల మేళవింపుతో సాగే ఈ కుటుంబ కథా చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతమందిస్తున్నారు.

## సంక్రాంతి బరిలో స్టార్ హీరోల సినిమాలు



టాలీవుడ్‌లో సీజన్ అంటేనే సినిమాల పండుగ అని చెప్పాలి. ముఖ్యంగా సంక్రాంతి సమయంలో ప్రేక్షకులు థియేటర్ల వైపు పరుగులు తీస్తారు. ఆ క్రేజ్ దృష్ట్యా పెద్ద హీరోలు, స్టార్ డైరెక్టర్లు, ప్రముఖ బ్యానర్లు అన్నీ ఈ సీజన్‌లోనే తమ సినిమాలను రిలీజ్ చేయాలని చూస్తుంటారు. కానీ ఇలాంటి హై వాల్యూ సీజన్‌లో ఎక్కువ సినిమాలు ఒకేసారి వస్తే అవి ఒకదానితో ఒకటి క్లాష్ అవ్వ డం తప్పదు. ఎందుకంటే మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'మన శంకర వరప్రసాద్ గారు'మూవీ సంక్రాంతి రేసులో ఉన్న విషయం తెలిసిందే. మరోవైపు పాన్-ఇండియా స్టార్ ప్రభాస్ కూడా 'రాజా సాబ్' సినిమాను జనవరి 9న రిలీజ్ చేస్తామని అధికారికంగా ప్రకటించారు. ఇంత లోనే నందమూరి బాలకృష్ణ నటిస్తున్న 'అఖండ 2' అనుకోకుండా వాయిదా పడింది. సెప్టెంబర్ 25న రిలీజ్ అవ్వాల్సిన ఈ చిత్రం ఇప్పుడు సంక్రాంతి సీజన్‌కి మళ్లే అవకాశం ఉంది. అంటే 2004లో లానే మళ్లీ చిరంజీవి, బాలకృష్ణ, ప్రభాస్ సినిమాలు ఒకేసారి బరిలోకి దిగే పరిస్థితి కనిపిస్తోంది. అంటే 2026 సంక్రాంతి కూడా తెలుగు సినిమా అభిమానుల కోసం ఒక మరపురాని బాక్సాఫీస్ ఫెస్టివల్ అవుతుందనడంలో సందేహం లేదు.

## అల్లు అరవింద్ ఇంట విషాదం

### అల్లు రామలింగయ్య సతీమణి కన్నుమూత

### భౌతిక కాయం సందర్శించి నివాళి అర్పించిన ప్రముఖులు



అల్లు అరవింద్ ఇంట విషాదం నెలకొంది. ఆయన తల్లి, దివంగత అల్లు రామలింగయ్య భార్య కనకరత్నమ్మ (94) కన్నుమూశారు. గత కొంతకాలం గా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతోన్న ఆమె శనివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఈ వార్త తెలిసిన వెంటనే చిరంజీవి కుటుంబం అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్నారు. ప్రస్తుతం రామ్ చరణ్, అల్లు అర్జున్‌లు షూటింగ్ నిమిత్తం మైసూర్, ముంబయిలో ఉన్నారు. మధ్యాహ్నం వారు హైదరాబాద్ చేరుకున్నారు. కనకరత్నమ్మ మరణవార్త తెలుసుకున్న సినీ ప్రముఖులు ఆమె పార్థివదేహానికి నివాళులు అర్పించేందుకు అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన నివాసం వద్ద బందోబస్తు ఏర్పాటుచేశారు. మా అత్తయ్య.. దివంగత అల్లు రామలింగయ్య భార్య కనకరత్నమ్మ శివైక్యం చెందడం ఎంతో బాధాకరం. మా కుటుంబాలపై ఆమె చూపిన ప్రేమ, ధైర్యం, జీవిత విలువలు ఎప్పటికీ మాకు ఆదర్శం. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని చిరంజీవి అన్నారు.

# దాతలను సన్మానించిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు

**కోదాడ అక్షిత ప్రతినిధి**



దాతల సహకారంతో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకుంటున్నామని కమిటీ నిర్వాహకులు అయినాల ఉపేందర్ రావు అన్నారు గోపయ్య అన్నపూర్ణ నగర్ లో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు గణేశ ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు

అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన లడ్డు పాట పాడిన కమిటీ సభ్యుడు గంగరాజు కి లడ్డును కమిటీ నిర్వాహకులు అయినాల ఉపేందర్ రావ్ చేతుల మీదుగా అందజేశారు అదేవిధంగా విగ్రహ దాత కందిబండ వెంకన్న అన్నదాత వేమూరి వెంకట కృష్ణ మర్రి ఎర్రయ్య గుగులోతు సత్య నాయక్ ఎత్తపు యశ్వంత్ కొండ రాంబాబు లను ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు అయినాల ఉపేందర్రావ్ నిగిడాల వెంకట సీతారామయ్య పాయిలి లక్ష్మీనరసయ్య కన్నెబోయిన నాగేశ్వరరావు సుధా ప్రకాష్ కొట్టం శ్రీను వేమూరి మధు కన్నెబోయిన కన్నయ్య సీజర్ల సత్యనారాయణ బాలమషి రాజేందర్ దేవరంగుల ఆంజనేయులు కన్నెబోయిన వెంకటేశ్వర్లు తోట రమేష్ పాయిలి శ్రీనివాసరావు మేకల గంగరాజు ఎడవల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# విఘ్నేశ్వర స్వామికి పూజలు చేస్తున్న ఇన్స్పెక్టర్ మన్మధకుమార్

## విఘ్నేశ్వరస్వామి కి ప్రత్యేక పూజలు

**చౌటుప్పల్,అక్షిత ప్రతినిధి:**



చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ రోడ్డులో శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రక్కన శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాత్రికేయులు ఏర్పాటుచేసిన శ్రీ వినాయక స్వామికి శనివారం చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ జి మన్మధ కుమార్,ఎస్సై యాదగిరి గౌడ్,సీనియర్ పాత్రికేయులు దోనూరు రాంరెడ్డి లు ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవంతుని పట్ల ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.అదేవిధంగా చౌటుప్పల్ పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక స్వామికి మాజీ వార్డు సభ్యుడు,మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బత్తుల విప్లవ కుమార్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం నిర్వహించిన అన్నదానం కార్యక్రమంను ఎస్సై యాదగిరి గౌడ్ తో కలిసి విప్లవ కుమార్ దంపతులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

# చెరువు కుంటలో పడి యువకుని మృతి

## శవాన్ని బయటకు తీసిన రెస్క్యూ టీం

**చేర్యాల అక్షిత ప్రతినిధి:**





చేర్యాల మండలం వేచరేణి గ్రామంలోని చెరువు కుంటలో ప్రమాదవశాత్తు గ్రామానికి చెందిన ఎగుర్ల సాయిబాబు (30) శుక్రవారం సాయంత్రం వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో దారి మార్గంలో ఉన్న కుంటలో ప్రమాదవశాత్తు జారీ పడినట్లు కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ సమాచారం తెలిసిన వెంటనే చేర్యాల కొమురవెల్లి పోలీసులు చేరుకుంటా పరిసర ప్రాంతాల్లో వెతికిన ఫలితం లేకపోవడంతో సిద్దిపేట జిల్లా కేంద్రం నుండి రెస్క్యూ టీం సిబ్బంది చేరుకొని స్థానిక యువకులు సహాయంతో శవాన్ని బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని చేర్యాల మాచురికి తరలించారు. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

### ఘటన స్థలాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

ఇట్టి విషయాన్ని తెలుసుకున్న సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ శనివారం వెచరేని గ్రామంలో ఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలను పరిశీలించారు. జరిగిన ఘటనపై నివేదికను ఉన్నత అధికారులకు అందజేసి ప్రభుత్వం నుండి రావలసిన అన్ని రకాల సహాయ సహకారాలు మృతుని కుటుంబానికి అందే విధంగా చూస్తామని ఆయన తెలిపారు. ఈ గాలింపు చర్యలను చేర్యాల తహసిల్దార్ దిలీప్ నాయక్, సిఐ శ్రీను, కొమరవెల్లి ఎస్సై రాజు, ఆర్ ఐ రాజేందర్ రెడ్డి, తదితరులు పర్యవేక్షించారు.

# తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా కమిటీ ఎన్నిక



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా కమిటీని శనివారం నాడు ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు సుల్తాన్ యాదగిరి మహిళా విభాగం అధ్యక్షురాలు కోతి మాధవి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజేంద్ర ప్రసాద్ ప్రకటించారు.

జిల్లా అధ్యక్షునిగా లింగంపల్లి మురళి ప్రధాన కార్యదర్శిగా తిరుమలగిరి మండలం తొండ గ్రామానికి చెందిన షేక్ చాంద్ పాషా ను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మలి దశ తెలంగాణ ఉద్యమకారుల హక్కుల కోసం తాము నిరంతరం కృషి చేస్తూ ఉద్యమ కారులను చైతన్యమంతం చేస్తామని అన్నారు. ఈ నెల 12 న ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం తాము జిల్లా వ్యాప్తంగా ఉద్యమకారులను తరలిస్తామని వారు చెప్పారు. ఈ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

# క్రీడలను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలి

## మండల విద్యాధికారి వాసం ప్రభాకర్

**నాగారం అక్షిత న్యూస్ :**



శారీరక, మానసికఉల్లాసానిచ్చే క్రీడాలను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని వర్ధమానుకోట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండలస్థాయి స్కూల్గేమ్స్ ఫెడరేషన్ ఆద్వర్యంలో నిర్వహించిన క్రీడల ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం మండల స్థాయి క్రీడల్లో అండర్%-%14 బాలుర కబడ్డీ విభాగంలో ప్రథమ బహుమతి ఎంజేపీ నాగారం, ద్వితీయ జడ్పీహెచ్ఎస్ ఫణిగిరి, బాలికల విభాగంగాలో కబడ్డీ ప్రథమ బహుమతి కేజీబీవీ నాగారం, ద్వితీయ జడ్పీహెచ్ఎస్ ఈటూరు, అండర్%-%17 బాలుర కబడ్డీ విభాగంగా ప్రథమ ఎంజేపీ నాగారం, ద్వితీయ జడ్పీహెచ్ఎస్ వర్ధమానుకోట, బాలికల విభాగంలో ప్రథమ జడ్పీహెచ్ఎస్ ఈటూరు, ద్వితీయ జడ్పీహెచ్ఎస్ వర్ధమానుకోట, అండర్%-%14 బాలుర ఖోఖో విభాగంలో ప్రథమ ఎంజేపీ నాగారం, ద్వితీయ జడ్పీహెచ్ఎస్ ఫణిగిరి, బాలికల విభాగంలో ప్రథమ జడ్పీహెచ్ఎస్ ఈటూరు, ద్వితీయ జడ్పీహెచ్ఎస్ పసునూర్, అండర్%-%17 బాలుర ఖోఖో విభాగంలో ప్రథమ ఎంజేపీ నాగారం, ద్వితీయ జడ్పీహెచ్ఎస్ పసునూర్, బాలికల విభాగంలో ప్రథమ జడ్పీహెచ్ఎస్ ఈటూరు, ద్వితీయ జడ్పీహెచ్ఎస్ వర్ధమానుకోట, అండర్%-%14 వాలీబాల్ విభాగంలో ప్రథమ ఎంజేపీ నాగారం, ద్వితీయ జడ్పీహెచ్ఎస్ ఫణిగిరి, అండర్%-%17 విభాగంలో ప్రథమ ఎంజేపీ నాగారం, ద్వితీయ జడ్పీహెచ్ఎస్ నాగారం పాఠశాలలు గెలుపొందినట్లు తెలిపారు. అనంతరం కబడ్డీ, ఖో%-%ఖో, వాలీబాల్ ఆటలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎం.ఐలయ్య, విద్యుత్ ఏఈఈ మహేంద్ర కుమార్, దాతలు యారాల రాంరెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఎండీ బురహనొద్దీన్, ఎస్జిఎఫ్ సెక్రెటరీ యాకయ్య, మాజీ ఎంపిటిసి ఈరేటి స్వప్న అంజయ్య, ఫిజికల్ డైరెక్టర్లు కృష్ణమూర్తి, రమేష్, కలమ్మ, మహేశ్వరి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# భక్త జనం పరవశం

## ఆకట్టుకునే అలంకారంలో గణనాథుడు

## ఇందిరమ్మ కాలనీలో వినాయక మండపంలో పూజలు

## భాస్కర్ రావు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ పట్టణంలోని పలు వార్డుల్లో నవరాత్రోత్సవాల సందర్భంగా వివిధ రూపాల్లో ఏర్పాటు చేసిన గణనాథుల ప్రతిమలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. పలు చోట్ల గణేష్ మండపాలు సినిమా సెట్టింగ్ లను సైతం తలపిస్తున్నాయి. భక్త జనం పరవశం పొందుతున్నారు. గణనాథులను భక్తులు భారీగా దర్శించుకుని పూజలు నిర్వహిస్తున్నారు. 6వ





వార్డు ఇందిరమ్మ కాలనీ లో మాజీ కౌన్సిలర్ స్రవంతి సాధినేని శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పూజ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు. భాస్కర్ రావు వెంట టీఎస్ ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి, నల్లగొండ జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మట్టపల్లి సైదయ్య యాదవ్, ఐల వెంకన్న, వింజం శ్రీధర్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, మాలావత్ రవీందర్ నాయక్, వర్కాల సురేష్, సాధినేని నాగేశ్వర రావు, కోల నాగరాజు, శివ,సుధాకర్, చిన్న,కాలని వాసులు, మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సహకరించండి

## చేర్యాల ఎంపీడీవో చిలుముల శ్రీనివాస్

**చేర్యాల అక్షిత ప్రతినిధి:**



స్థానిక సంస్థల ఎన్నికలకు వివిధ రాజకీయ పార్టీలు సహకరించాలని చేర్యాల ఎంపీడీవో చిలుముల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. శనివారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఓటర్ లిస్టు, ఎన్నికల నిర్వహణపై మండల స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులు పలు సూచనలు చేశారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ.. ఓటరు జాబితా ముసాయిదా నోటిఫికేషను విడుదల చేసినట్లు తెలిపారు. అందులో ఏమైన అభ్యంతరాలు ఉంటే 30న శనివారం సాయంత్రం లోపు స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయంలో లిఖితపూర్వకంగా తెలియజేయాలన్నారు. ఎంపీడీఓగా వాటిని పరిశీలించి తగు సవరణలు చేసి తుది జాబితా ప్రచురణ కోసం జిల్లా పంచాయతీ అధికారికి సమర్పిస్తామన్నారు. సెప్టెంబర్ 2వ తేదీన వార్డు వారీగా తుది ఫొటోతో కూడిన ఓటర్ జాబితాను ప్రచురించనున్నట్లు తెలిపారు. ఒక వార్డులోని ఓటు మరో వార్డులో ఉంటే వాటిని వెంటనే తెలియజేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జాబితా షెడ్యూల్ పై గ్రామ పంచాయతీలోని వార్డులు వారీగా తయారు చేసిన జాబితాపై అవగాహన కల్పించారు.

ఈసమావేశంలో ముంజె మల్లేశం (కాంగ్రెస్), ఆనంతుల మల్లేశం (బీఆర్ఎస్), బూరుగు సురేష్ (బీజేపీ), అందే అశోక్ (సీపీఐ), కొంగరి వెంకట్ మావో సీపీఐ (ఎం), ఒగ్గు రాజు (టీడీపీ) అఖిలపక్షాల నాయకులు బండకింది అరుణ్ కుమార్, ఈరి భూమయ్య, వడ్లకొండ సంజీవులు, అందే నాని బాబు, రంగు శివ శంకర్, కాశెట్టి పాండు, ఆరుట్ల వినీత్, నంగి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

## బిబిబిఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటి సభ్యురాలు మేడబోయిన మమత

**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్ ః**




పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని సెప్టెంబర్ 2న వేలాది మంది విద్యార్థులతోటి చలో కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయాలని, అసెంబ్లీ సమావేశాల్లో స్కాలర్షిప్లు విడుదలపై చర్చ జరగాలని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటి సభ్యురాలు మేడబోయిన మమత అన్నారు.. ఈరోజు భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు పాల్గొన్నారు సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మేడబోయిన మమత. పాల్గొన్నారు. గత ఆరు సంవత్సరాల నుంచి పెండింగ్ లో ఉన్న 8150 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ రాక విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఉందని, సెప్టెంబర్ 2న రాష్ట్రవ్యాప్తంగా జరుగు కలెక్టరేట్ ముట్టడిలో వేలాది మంది విద్యార్థులు పాల్గొని ప్రభుత్వాన్ని చలానం రావడం కోసం, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు అన్నారు అదేవిధంగా భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని జిల్లాలో అన్ని గ్రామాలకు బస్ సౌకర్యం కల్పించాలని సంక్షేమ హాస్టలకు సొంత భవనాలు నిర్మించాలని గురుకులాలు విద్యార్థులకు న్యాయమైన భోజనం అందించాలని గురుకులాలకు సొంత భవనాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల రాహుల్ దరావత్ జగన్ నాయక్ జిల్లా సహాయ కార్యదర్శి పుట్టల ఉదయ్ హిందు రాణి తదితరులు పాల్గొన్నారు...

# శ్రీ గణేష్ ఉత్సవాల సందర్భంగా శ్రీ మహా అన్నదాన ప్రసాద వితరణ

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**



తిరుమలగిరి పట్టణ కేంద్రం చౌరస్తా లో శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజ్ నరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మి లాల్ నాయక్ ,పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దుంపల కృష్ణా రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాపాక సోమేష్, గాదర బోయిన ఉప్పలయ్య, వేణు రావు, వ్యాపారవేత్తలు పసుపర్తి సత్యనారాయణ తాటి చెట్టి రమేష్, సామ ఆంజనేయులు, గజ్జి ఉపేందర్, గుండా ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్కేటింగ్ పోటీలలో ప్రతిభ కనబర్చిన శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ విద్యార్థులు..




**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.**

కొండాపూర్ శ్రీరామ్ నగర్ కాలని "బి' బ్లాక్ లో ఉన్న "శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్" పాఠశాలనుండి విద్యార్థులు స్కేటింగ్ పోటీలకు వెళ్ళారు ఆర్. జె ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్కేటింగ్ సంస్థ నిర్వహించిన, సెవెంత్ ఆర్. జె ఇంటర్ స్కూల్ రోలర్ స్కేటింగ్ కాంపిటీషన్ 2025 లో 12 మంది విద్యార్థులు విజయం సాధించారు. ఈ పోటీలలో ఏడునుండి 15 సంవత్సరాలలోపు విద్యార్థులు పాల్గొని ఇద్దరు మొదటి బహుమతిని, ఆరుగురు ద్వితీయ బహుమతిని నలుగురు తృతీయ బహుమతులను పొందారు.

పాఠశాల ప్రిన్సిపాల్ సుధా మాట్లాడుతూ చదువు లతో క్రీడలు ఒక భాగమైన స్కేటింగ్ లో తమ విద్యార్థులు విజయం సాధించినందుకు ఆనందంగా ఉందని అన్నారు. విద్యార్థులను ఈ సందర్భంగా ఆమె అభినందించారు.

# మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం



**చేర్యాల అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలం వేచరేణి గ్రామంలో శుక్రవారం రాత్రి ప్రమాదవశాత్తు కుంటలో పడి ఎగుర్ల సాయిబాబు మృతి చెందడం జరిగింది. ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, సాయిబాబు మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ, మృతుని కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేర్యాల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అనంతల మల్లేశం, మాజీ ఎంపీపీ వుల్లంపల్లి కరుణాకర్, వేచరేణి గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఏనుగుల దుర్గయ్య, ఎంపీటీసీ లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు

# మాగంటి గోపీనాథ్ ప్రజల మనిషి

**ఆయన కుటుంబానికి అండగా ఉంటాం**

**సంతాప చర్చలో కెటిఆర్ వెల్లడి**




**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**

జీవించినంత కాలం మాగంటి గోపీనాథ్ మాస్ లీడర్, డైనమిక్ లీడర్‌గా పని చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. శాసనసభలో మాగంటి గోపీనాథ్ సంతాప తీర్మానం సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఈ సభలో సోదరుడు, సహచరుడు, హైదరాబాద్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపీనాథ్ సంతాప తీర్మానం ప్రవేశపెట్టాల్సి వస్తదని కలలో కూడా అనుకోలేదు. జీవించి ఉన్నంతకాలం ఆయన అనారోగ్యం గురించి చెప్పుకోలేదు. గుమ్మనంగా ఉంటూ తన వ్యక్తిగతమైన ఆరోగ్య విషయాలను చాలా రహస్యంగా ఉంచారు. కానీ పబ్లిక్ పరంగా చాలా యాక్టివ్‌గా ఉండేవారు. హైదరాబాద్ నగరంలో జూబ్లీహిల్స్ అంటేనే సంపన్నులు నివసించే ప్రాంతం అని పేరు. కానీ అక్కడ ఉండేది మొత్తం పేద ప్రజలు. బస్తీలతో కూడిన ఏరియా. అలాంటి ఏరియాను మాగంటి గోపీనాథ్ ఎంతో అభివృద్ధి చేశారని కేటీఆర్ కొనియాడారు. హైదరాబాద్‌లోని హైదర్‌గూడలో గోపీనాథ్ జన్మించారు. ఇక్కడే చదవుకుని ఉస్మానియాలో డిగ్రీ చేశారు. ఎన్టీఆర్‌కు వీరాభిమానికిగా టీడీపీలో అడుగుపెట్టారు. బషీర్‌బాగ్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ నివాసం ఉండేది మేం. ప్రస్తుతం ఉన్న అమర జ్యోతి ముందు ఓ కటౌట్ కనబడేది.. నిలువెత్తు కృష్ణుడు, రాముడు రూపంలో ఎన్టీఆర్ కటౌట్ ఉండేది.. దాని కింద మాగంటి గోపీనాథ్ అని రాసి ఉండేది. అప్పటు–÷–నంచే తనకంటూ ఒక ప్రత్యేకత సంపాదించుకున్నారు గోపీనాథ్ అని కేటీఆర్ తెలిపారు. విద్యార్థి దశ నుంచి క్రియాశీలంగా రాజకీయాల్లో ఉన్నారు గోపీనాథ్. ఒక పార్టీని, నాయకుడిని నమ్ముకుంటే.. ఎన్టీఆర్ నాయకత్వంలో.. కేసీఆర్ నాయకత్వంలో కష్టమొచ్చినా నష్టమొచ్చినా పని చేశారు. ఎమ్మెల్యేగా సేవలందించారు. హ్యాట్రిక్ కొట్టడం ఎమ్మెల్యేలకు అంత సులువు కాదు. అది గోపీనాథ్‌కు సాధ్యమైంది. మాదాపూర్ ఏరియాలో చాలా చిన్న ఇంట్లో గోపీనాథ్ నివాసం ఉన్నారు. గోపీనాథ్ ఎప్పుడూ కూడా గుమ్మనంగా ఉండేవారు. ముగ్గురు పిల్లలు 21 ఏండ్ల లోపే. ఎవరూ సెటిల్ కాలేదు పెళ్లిల్లు కాలేదు. ఆయన ఇల్లు చూసి బాధపడ్డాం. బతుకమ్మ చీరలను ప్రారంభించే కంటే ముందు.. తన నియోజకవర్గంలో బతుకమ్మ పండుగకు చీర పెట్టే సంస్కృతి తీసుకొచ్చారు గోపీనాథ్. నియోజకవర్గంలో గోపన్న అని పిలుచుకుంటారు. ప్రజలతో నిత్యం మమేకమయ్యేవారు గోపీనాథ్ అని కేటీఆర్ గుర్తు చేశారు.

ఎస్పీఆర్ హిల్స్‌లో ఓ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే.. దాన్ని అడ్డుకుని పిల్లలకు గ్రౌండ్‌గా తీర్చిదిద్దారు. బతుకమ్మ వేడుకలు, రంజాన్, క్రిస్మస్ వేడుకలను ఆ గ్రౌండ్‌లో నిర్వహించారు. బతికినంత కాలం మాస్ లీడర్‌గా డైనమిక్‌గా ఉన్నారు. స్పందించే గుణం ఎక్కువ గోపీనాథ్‌కు. కేసీఆర్‌కు నమ్మిన విధేయుడిగా పని చేశారు. ఆయన మరణం పార్టీకి, జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి తీరని లోటు–. గోపీనాథ్ కుటుంబానికి మా పార్టీ పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

## వినాయక నిమర్జనం కోసం కావలసిన ఏర్పాటు చేయాలని వినతి



**నార్కట్ పల్లి, అక్షిత ప్రతినిధి, ఆగస్టు 30 :**

వినాయక నిమర్జనం సమయం దగ్గర పడుతున్న సందర్భంగ నార్కట్ పల్లిలోని పెద్ద చెరువులో చిన్న పెద్ద అని తేడా లేకుండా నిమజ్జనం చేయడం కోసం ప్రత్యేకమైన ఏర్పాటు చేయాలని నార్కట్ పల్లి బిజెపి మండల అధ్యక్షులు మేడ బోయిన శ్రీనివాస్ యాదవ్ స్థానిక ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ నెంబర్ నడింపల్లి శ్రవణ్ కుమార్, మండల కార్యదర్శి బేక్కంటి గణేష్, బీజేవైఎం మండల నాయకులు రామలింగం పాల్గొన్నారు.

## కరాటే బెల్టు టెస్ట్ టోర్నీకి కొమ్మూరికి ఆహ్వానం



**చేర్యాల అక్షిత ప్రతినిధి:**

జపాన్ కరాటే షో టో ఫెడరేషన్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 14న రాష్ట్రస్థాయి 'బెల్టు టెస్ట్ టోర్నీ' నిర్వహిస్తున్న సందర్భంగా, శనివారం చేర్యాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జనగామ డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి నీ, అసోసియేషన్ అధ్యక్షులు 'డాక్టరేట్', 'సేవా రత్న' అవార్డు గ్రహీత సీనియర్ కరాటే కోచ్ సెన్సాయి ఎమ్మెస్ పాషా కలిసి బెల్ట్ టెస్ట్ టోర్నీకి ఆహ్వానించి కొమ్మూరిని శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ పోటీలకు వివిధ జిల్లాల నుండి 500 మంది క్రీడాకారులు 100 మంది కరాటే మాస్టర్లు పాల్గొంటారని పాషా తెలిపారు. అనంతరం డాక్టరేట్, సేవ రత్న అవార్డు అందుకున్న పాషాను కొమ్మిరి ప్రతాపరెడ్డి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరాటే వైస్ ప్రెసిడెంట్ ఎల్లా దాసు, ఎల్లా గౌడ్, డైరెక్టర్ ప్రభాకర్, జిల్లా జనరల్ సెక్రటరీ చింతల మల్లేశం, నవీన్, నవనీత, శిరీష అలాగే బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజె మల్లేశం, చేర్యాల మండలం అధ్యక్షులు కొమ్ము రవి, నాని, దాసరి శ్రీకాంత్, టౌన్ జనరల్ సెక్రటరీ చింతల మల్లేశం, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సీనియర్ నాయకులు ఆడేపు చంద్రయ్య, పాల లక్ష్మీనారాయణ, తడక లింగం, మామిడాల నాగరాజు, ముత్యాల తార యాదగిరి, గూడ రాజిరెడ్డి, బుట్టి బిక్షపతి, సుద్దాల లక్ష్మణ్, మైనార్టీ సెల్ నాయకుడు జహూర్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి సన్నద్ధం



**త్రిపురారం, అక్షిత న్యూస్ :**

త్రిపురారం కేంద్రంలోని వివిధ గ్రామాల బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించిన నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఏ రకంగా పని చేసుకోవాలి. ప్రజల్లోకి ఏ విధంగా వెళ్లాలి. ఏ అంశాలు ప్రజల్లో చర్చ పెట్టాలి అనే విషయాలు చర్చించి, అదేవిధంగా సరైన అభ్యర్థులను ఎన్నుకోవాలని నాయకులను,కార్యకర్తలను స్థానిక సంస్థలు ఎన్నికలకు సమానత్వం చేసే కార్యాచరణ చేసిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మాజీ ట్రైకర్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్ర నాయక్,మండల హడా కమిటీ అధ్యక్షులు పామోజ్ వెంకటాచారి,మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాసరెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ కామర్ల జానయ్య, బీ ఆర్ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## యువత సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుకు రావాలి

**: ఎస్పీ రావుల గిరిధర్**



**వనపర్తి అక్షిత ప్రతినిధి :**

యువత చదువుతో పాటు సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుకు రావాలనీ జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.గురువారం రాత్రి మండల పరిధిలోని జగత్ పల్లి గ్రామంలో జై భవానీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ ఉత్సవ పూజకు ఎస్పీతో పాటు, వనపర్తి ఎక్సైజ్ సీఐ వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మొదట పూజ కార్యక్రమంలో పాల్గొని గ్రామస్థులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గ్రామస్థులను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ,జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని అనుకున్నది సాధించి తీరాలని సూచించారు.దేవుళ్ళ పేరుతో ర్యాలీలలో డీజేలు పెట్టుకొని కొందరు యువత మద్యం తాగి మన సంప్రదాయానికి చెడ్డపేరు తెస్తున్నారని అన్నారు.దిన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు. సంస్కృతిక కార్యక్రమాలతో పూజలు నిర్వహించి భక్తి శ్రద్ధలతో వినాయకుని నిమజ్జనం చేయాలని సూచించారు.ర్యాలీలలో డీజేలకు అనుమతి లేదని,ఎవరు పెట్టిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో జై భవానీ యూత్ సభ్యులు ముంత మల్లేష్,చవ్వ సురేష్, శశిధర్ రెడ్డి,చవ్వ రాజు, నెల్లికంటి శశిధర్ రెడ్డి,శివ, ప్రకాష్,బాలరాజు, చవ్వ శివ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలను తరలించవద్దు

**తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు**



**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి:**

అడ్డగూడూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో, తహసిల్దార్, ఎంఈఓ కార్యాలయాలను మండల కేంద్రం నుంచి తరలించవద్దని శనివారం అడ్డగూడూర్ తహసిల్దార్ శేషగిరిరావు కు బిఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు స్థలం 276 సర్వే నెంబర్లు ఎకరం భూమి, 149 సర్వే నెంబర్లు 30 గుంటలు గతంలోనే కేటాయించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు మండల కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో నిర్మించాలని నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించాలని అన్నారు. ఈకార్యక్రమంలో దర్శనాల అంజయ్య, పొన్నాల వెంకటేశ్వర్ల,చౌగోని సత్యం గౌడ్, పూలపల్లి జనార్దన్ రెడ్డి, కుమార స్వామి, సైదులు,ఖమ్మం పరమేష్,బాలెంల బాబు మహాజన్, ,గజ్జెల్లి రవి, జక్కుల యాదగిరి, ఎలందర్,నాగయ్య,గూడెపు నరేష్, పోలేపాక అబ్బులు, వరిగడ్డి లోకేష్,మందుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరి మండలంలో మండల స్థాయి బాల బాలికలకు ఆటల పోటీలు



**అక్షిత న్యూస్ అనంతగిరి**

మండల స్థాయి ఎస్ జి ఎఫ్ ఆటల పోటీలు అండర్ 17 అండర్ 14 బాల బాలికలకు సంబంధించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శాంతినగర్ లో శనివారం రోజు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ చదువుతోపాటు ఆటలు చాలా ముఖ్యమని తెలియజేసినారు శనివారం రోజు జరిగిన క్రీడా పోటీలలో గెలుపొంది డివిజన్ స్థాయికి సెలెక్ట్ అయిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శాంతినగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం గోవిందరెడ్డి శ్రీధర్ ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ సైదులు మరియు వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఓటర్ జాబితా పై రాజకీయ నాయకులతో సమావేశం



**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి:**

అడ్డగూడూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఓటర్ల జాబితాపై వివిధ రాజకీయ పార్టీల మండల నాయకులతో అడ్డగూడూరు ఎంపీడీవో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ పరిధిలోని అర్హులందరి పేర్లు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుప్త నిధుల కోసం దేవాలయంలో తవ్వకాలు




**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**

మునుగోడు నియోజకవర్గం మర్రిగూడెం మండలం సారంపేట గ్రామ శివారులోని 500 సంవత్సరాల పురాతన శ్రీ స్తంభగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలోని కళ్యాణ మండపంలో గుప్తనిధుల కోసం గుర్తుతెలియని దుండగులు శుక్రవారం అర్ధరాత్రి తవ్వకాలు జరిపారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకుని పోలీసులకు సమాచారం అందించారు. దీనిపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఘనంగా వినాయకుడి నిమజ్జనం

**భక్తిశ్రద్ధలతో భజన పాటలతో నిమజ్జన కార్యక్రమం**

**రంగారెడ్డి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి**



**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:**

వినాయక నిమజ్జనం అత్యంత వైభవంగా, ఘనంగా జరిగాయి. రంగారెడ్డి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సత్తు వెంకట రమణారెడ్డి తన నివాసంలో ఏర్పాటు చేసుకున్న వినాయకునికి కుటుంబ సభ్యులతో భక్తిశ్రద్ధలతో మూడు రోజులు ఘనంగా పూజలు చేశారు. శనివారం సాయంత్రం కుటుంబ సభ్యులతో భజన పాటలతో,భక్తి శ్రద్ధలతో తుర్కయంజాల్ మాసబ్ చెరువులో వినాయకుడి కి నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## డాక్టర్ చెరుకు సుధాకర్ ని సన్మాంచిన ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి చింత సైదులు



**నార్కట్ పల్లి అక్షిత న్యూస్ :-**

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్ జన్మదిన వేడుకల సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి చింత సైదులు కలిసి హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**చేర్యాల అక్షిత ప్రతినిధి:**

చేర్యాల కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం చేర్యాల పట్టణానికి చెందిన ఆడెపు శ్రీరాములు 47500, ఉట్లపల్లి నాగరాజు 27,000, ఇప్పకాయల లక్ష్మీ 14,500, రూపాయల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, మంచాల చిరంజీవులు, పట్టణ మహిళా అధ్యక్షురాలు వంగ జయ,తోళ్ల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

ఆదివారం | 31 | ఆగస్టు | 2025 | పేజీలు: 08



## మిర్యాల ప్రగతికి నిధులివ్వండి

### రేవంత్‌ను కోరిన బత్తుల



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి : పారిశ్రామిక ప్రగతిని సంతరించుకున్న మిర్యాలగూడ ప్రగతికి నిధులివ్వాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. మిర్యాలగూడ నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతిన్నప్పటికి ఎన్నో సంవత్సరాలుగా అభివృద్దిలో వెనుకబడి ఉందన్నారు. నియోజకవర్గంలో శ్రామికులు , కార్మికులు, గిరిజనులు అధికంగా ఉన్నారని నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టితో నిధులు మంజూరు చేయాలని కోరారు. అందుకు సానుకూలత వ్యక్తం చేశారు.



## మాతృ భాషకు తగిన ప్రేరణ

### సాంకేతికతను పుణికి పుచ్చుకోవాలి

### ఉర్దూ జర్నలిస్టులకు 100 కంప్యూటర్లు

### మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి





హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : ఉర్దూ జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి 100 కంప్యూటర్లు సమకూర్చడానికి, వెనుకబడిన తరగతులు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ..మిగతా 2లో

## బత్తాయి పంటను కాపాడుకుందాం

### రైతు సంక్షేమ కమీషన్ చైర్మన్ కోదండ రెడ్డి





నల్గొండ, అక్షిత ప్రతినిధి : నల్గొండ జిల్లాలో బత్తాయి పంటను కాపాడేందుకు ప్రభుత్వానికి సూచనలు చేస్తామని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి అన్నారు. కమీషన్ రెండు రోజుల నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఉదయాదిత్య భవన్లో బత్తాయి రైతులు ,ఉద్యాన శాఖ అధికారులు,శాస్త్ర వేత్తలతో బత్తాయి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, సూచనలు, సలహాలపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమిషన్ పర్యటనలో భాగంగా నల్గొండ జిల్లాలో నిడమనూరు ..మిగతా 2లో

## వంద శాతం లక్ష్యాలను సాధించాలి

### కొత్త స్థానంలో నూతన ఉత్సాహంతో పని చేయాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

### విజయవంతంగా జరిగిన 148 సెర్ప్ ఉద్యోగుల బదిలీ



ఖమ్మం/అక్షిత బ్యూరో : కొత్త స్థానంలో నూతన ఉత్సాహంతో పని చేసి వంద శాతం లక్ష్యాలను సాధించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్థానిక టిటిడిసి భవనంలో శనివారం జరిగిన సెర్ప్ ఉద్యోగుల బదిలీ కార్యక్రమంలో ..మిగతా 2లో

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్, అక్షిత బ్యూరో: వృద్ధులు, దివ్యాంగులు ప్రత్యేక ప్రజావాణిలో అందించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు సత్వరంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శనివారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వయోవృద్ధులు, దివ్యాంగులకు నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణికి హాజరై వృద్ధులు, దివ్యాంగుల నుంచి పలు దరఖాస్తులు స్వీకరించారు. అర్జీదారులు అందించిన ప్రతి దరఖాస్తును ..మిగతా 2లో

# వంద శాతం లక్ష్యాలను సాధించాలి



మొదటి పేజీ తరువాయి...

పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి శ్రీజ మాట్లాడుతూ సెర్ప్ ముఖ్య కార్యనిర్వహణాధికారి మార్గదర్శకాలు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఖమ్మం జిల్లాలో సెర్ప్ ఉద్యోగుల బదిలీలు విజయవంతంగా పూర్తి చేసామని అన్నారు. జిల్లాలో 94 మంది యల్ 2 పది మంది యల్ 1, 44 మంది యంయస్ సి మొత్తం 148 మంది సెర్ప్ ఉద్యోగులను వారు కోరుకున్న స్థానంలో సీనియారిటీ బట్టి కౌన్సిలింగ్ ద్వారా బదిలీ చేయడం జరిగిందని అన్నారు.సెర్ప్ ఉద్యోగులు నూతన స్థానంలో ఉత్సాహంతో పనిచేసి వారికి కేటాయించిన లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్ సన్యాసయ్య అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారిణి ఆర్ జయశ్రీ డిపిఎం ఏపీఎంలు సెర్ప్ ఉద్యోగులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి




మొదటి పేజీ తరువాయి...

క్షుణ్ణంగా పరిశీలించి అర్హత మేరకు పరిష్కరించాలని అన్నారు.గత నెల ప్రజావాణి సందర్భంగా వచ్చిన సమస్యల పరిష్కారంపై కలెక్టర్ ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. వృద్ధులు, దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పట్ల నిర్లక్ష్యం వహించకూడదని, పెండింగ్ దరఖాస్తులు ఆయా శాఖల అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# బత్తాయి పంటను కాపాడుకుందాం



మొదటి పేజీ తరువాయి...

మండలంలోని కొన్ని గ్రామాలలో బత్తాయి తోటలను పరిశీలించడమే కాకుండా, రైతులతో మాట్లాడడం జరిగిందని, నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న బత్తాయి మార్కెట్ ను సందర్శించి రైతులు, సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకొన్నట్లు చెప్పారు. బత్తాయి రైతుల సమస్యలను, అభిప్రాయాలను క్రోడీకరించి సమగ్రమైన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని తెలిపారు. భవిష్యత్తులో బత్తాయి పంటను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని చెప్పారు. నల్గొండ జిల్లాలో బత్తాయి రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నట్లు కమిషన్ దృష్టికి వచ్చిందని, ముఖ్యంగా మార్కెట్లో మధ్య దళారీలు వ్యవస్థ, సౌకర్యాలు లేకపోవడం, నిర్వహణ లోపం తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. బత్తాయి మార్కెట్లో అన్ని సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత మార్కెటింగ్ శాఖపై ఉందని, రైతులు మార్కెట్ కు పంటను తీసుకొచ్చే విధంగా చూడాల్సిన అవసరం ఉందని, పక్కనే ప్రైవేట్ మార్కెట్ నిర్వహించడం జరుగుతున్నదని, ప్రయివేట్ మార్కెట్ ను ప్రభుత్వ మార్కెట్ తో అనుసంధానం చేయాలని, నల్గొండలో బత్తాయి మార్కెట్ రైతులకు దగ్గరగా ఉండడమే కాకుండా, నమ్మకంగా ఉంటుందని ,ఈ మార్కెట్ ను ఇలాగే కొనసాగించాలని అన్నారు. హైదరాబాదు లాంటి దూర ప్రాంతానికి బత్తాయిని తీసుకువెళ్లడం రవాణా ఖర్చులతో పాటు, రైతులకు ఇబ్బంది కరంగా ఉంటుందని అన్నారు. సాంప్రదాయ పంటగా ఉన్న బత్తాయి పంటను నిర్లక్ష్యం చేస్తే రాబోయే కాలంలో నల్గొండ జిల్లాలో బత్తాయి పంట కనబడకుండా పోతుందని, అందువల్ల రైతులు సైతం ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి రైతు ఉత్పత్తి సంఘాలుగా ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని చెప్పారు.జిల్లా కలెక్టర్ అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఏ రకంగా బత్తాయి మార్కెట్ ను కాపాడవచ్చో ఆలోచించి తగు నిర్ణయం తీసుకోవాలని, బత్తాయి పండించే క్షేత్రాలకు వెళ్లి పరిశీలించి ఒక నివేదిక సమర్పించాలని సూచించారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపుతున్నారని ప్రభుత్వం వీరికి సహకరించి ధ్రువీకరణ వ్యవస్థ ఏర్పాటు చేస్తే అటు వినియోగదారునికి, ఇటు రైతులకు బాగుంటుందని సూచించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ ఆదేశాల మేరకు బత్తాయి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఒక నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి సమర్పిస్తామని, బత్తాయి రైతులకు లాభం చేకూర్చే విధంగా శాస్త్రీయమైన పద్ధతిలో ఒక ప్రణాళికను రూపొందిస్తామని, బత్తాయి రైతుల సూచన మేరకు బత్తాయిని పాఠశాలలు, హాస్టల్స్ కు పంపిణీ చేసే విషయమై ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. జిల్లాలో ఉద్యాన పంటలకు సంబంధించి ప్రత్యేకంగా క్లస్టర్ ఏర్పాటు చేయాలని, ఎక్స్టెన్షన్ ఆఫీసర్లను నియమించాలని జిల్లా కలెక్టర్ కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. భూవివాదాల పరిష్కారం లో భాగంగా సాదా బైనామాల సమస్యలపై స్థానిక సమస్యలపై పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇస్తామన్నారు. కొండమల్లేపల్లి లో ఉన్న ఉద్యాన పరిశోధన కేంద్రాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. కమిషన్ సభ్యులు భూమి సునీల్ మాట్లాడుతూ బత్తాయి రైతులను కాపాడేందుకు రైతు ఉత్పత్తి సంఘాల ఏర్పాటు, ఆర్థిక చేయూతను అందిస్తే బాగుంటుందని అన్నారు.మరో సభ్యురాలు భవాని మాట్లాడుతూ బత్తాయి పంటను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, రైతులు ప్రభుత్వంపై ఆధారపడకుండా ప్రైవేట్ పరంగా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు పై ఆలోచించాలని చెప్పారు. మరో సభ్యులు వెంకన్న యాదవ్ మాట్లాడుతూ బత్తాయి నర్సరీలను ప్రభుత్వ ఆధ్వర్యంలో బలోపేతం చేయాలని, కొండమల్లేపల్లి ఉద్యాన పరిశోధన క్షేత్రంలో సిబ్బందిని పెంచి పటిష్టం చేయాలని, చీడపీడలపై నిష్ణాతులను పిలిపించి అధ్యయనం చేయించాలని అన్నారు. మరో సభ్యుడు కేవీయన్ రెడ్డి మాట్లాడుతూ మల్లేపల్లి ఉద్యాన పరిశోధన కేంద్రాన్ని పటిష్టం చేసే విధంగా ప్రభుత్వానికి సూచనలు చేస్తామని, బత్తాయి రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని చెప్పారు.

డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ బత్తాయి మొక్కల లోపం వల్ల ఎక్కువ మంది రైతులు నష్టపోతున్నట్లు తాము గుర్తించామని,అలాగే చీడ పీడలు, వారి విపరీతంగా పెరిగిపోవడం వంటి కారణాలను గుర్తించామన్నారు.కొండమల్లేపల్లిలోని ఉద్యాన పరిశోధన కేంద్రాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని, రైతులు ఎదుర్కొంటున్న చీడపీడల సమస్యను దూరం చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ సమావేశానికి హాజరైన బత్తాయి రైతులు, రైతు ఉత్పాదక సంస్థల ప్రతినిధులు నంద్యాల నరసింహారెడ్డి, రాంరెడ్డి, కర్నాటి లింగారెడ్డి ,నూకల వెంకటరెడ్డి, అశోక్ రెడ్డి, అంజిరెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, జంగం రాజు ,సత్యనారాయణ రెడ్డి తదితరులు మాట్లాడుతూ నల్గొండలో బత్తాయి మార్కెట్ ను కాపాడాలని, మధ్య దళారి వ్యవస్థను నిర్మూలించాలని, సిట్రస్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని ,బత్తాయి పంటను స్థానికంగానే అమ్మేలా చూడాలని,ప్రభుత్వ హాస్టళ్లు , పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు, ఆసుపత్రులకు బత్తాయిని ప్రభుత్వపరంగా సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, బత్తాయి పండించే రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్ సౌకర్యాలు కల్పించాలని, బత్తాయికి మార్కెట్ సౌకర్యాలు కల్పించాలని, ప్రభుత్వ ఆధ్వర్యంలో మంచి నర్సరీల ఏర్పాటుచేసి నాణ్యమైన మొక్కలు సరఫరా చేయాలని, ఇప్పటి వరకు బత్తాయి పంటలు వేసిన నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, బత్తాయి రైతులను ఉపాధి హామీకి

అనుసంధానం చేయాలని, బత్తాయిలో రసాయన ఎరువులు వాడకుండా బయో మందులు వాడే విధంగా చేయాలని, ఉద్యాన శాఖ ద్వారా బత్తాయి పంటలు పండించే రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు ఇచ్చే విధంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, బత్తాయి పంటకు మద్దతు ధర కల్పించాలని, నల్గొండలో బత్తాయి ఫెస్టివల్ నిర్వహించాలని, ఇతర ప్రాంతాల మార్కెట్ లతో అనుసంధానం చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ జెడి బాబు మాట్లాడారు. అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్, నారాయణ అమిత్ ,రాష్ట్ర

జిల్లా ఉద్యాన శాఖ ఉపసంచాలకులు సుభాషిని, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, మార్కెటింగ్ శాఖ అధికారి ఛాయాదేవి, వ్యవసాయ కమిషన్ ఓ ఎస్ డి గోపాల్ ,ఆర్డీవోలు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, ఉద్యాన శాఖ అధికారి అనంతరెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# మాతృ భాషకు తగిన ప్రేరణ



మొదటి పేజీ తరువాయి...

అంగీకరించారని ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దన్ తెలిపారు. తెలంగాణ మీడియా అకాడమీ హైదరాబాదులో నిర్వహిస్తున్న ఉర్దూ జర్నలిస్టుల పునఃచరణ తరగతుల ప్రారంభ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి మార్గదర్శకత్వంలో రాష్ట్ర జర్నలిస్టులకు ముఖ్యంగా ఉర్దూ జర్నలిస్టుల నైపుణ్యాన్ని పెంచే విధంగా ఈ శిక్షణా తరగతులు ఉపయోగపడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని ఉర్దూ జర్నలిస్టుల కోసం ఉర్దూ అకాడమీ ద్వారా సహాయం చేయడానికి తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మాతృభాషకు తగినంత ప్రేరణ,



ఆదరణ ఇవ్వాలని అన్నారు. యూరప్ ఖండంలోని ఫ్రెంచ్, జర్మనీ, క్యూబా, ఇటలీ దేశాల ప్రజలు ప్రభుత్వం వారి మాతృభాషలో అన్ని కార్యకలాపాలు చేస్తున్నారని అన్నారు. మన రాష్ట్ర అధికారిక భాషలైన తెలుగు, ఉర్దూ భాషలకు మనమంతా ప్రాధాన్యత నిచ్చి అన్ని కార్యకలాపాలు మాతృభాషలోనే చేయాలని తెలిపారు. మీడియా అకాడమీ జిల్లాలలో పనిచేస్తున్న జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నదని, ఇప్పటి వరకు నాగర్ కర్నూల్, సిద్దిపేట, వరంగల్ జిల్లాలలో తరగతులు నిర్వహించామని, హైదరాబాద్ మీడియా అకాడమీ ఆడిటోరియంలో మేడ్చల్ మల్కాజ్ గిరి, రంగారెడ్డి జిల్లాల జర్నలిస్టులకు, గిరిజన జర్నలిస్టులకు ప్రత్యేకంగా తరగతులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. సెప్టెంబర్, 3వ తేదీన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఫ్యాక్ట్ చెక్, సైబర్ నేరాలపై ప్రత్యేక వర్క్ షాప్ అకాడమీ నిర్వహిస్తున్నదని ఈ సందర్భంగా తెలియజేశారు.ప్రముఖ ఉర్దూ జర్నలిస్ట్ మాజీద్ మాట్లాడుతూ, జర్నలిస్టులు ఆధునిక టెక్నాలజీని నేర్చుకుంటూ తమ రిపోర్టింగ్లో మెలుకువలు పెంచుకోవాలని అన్నారు. పాత తరంలో జర్నలిస్టు అంటే నిజం తెలిపేవాడు అనే అభిప్రాయము ఉండేదని మెల్లమెల్లగా అది పల్చబడుతున్నదని అన్నారు.

కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యాధికారులు సమయపాలన పాటించాలి

## కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ జిల్లాలోనీ ప్రభుత్వ ఆసుపత్రులు సీకేఎం , ఎంజీఎం వరంగల్, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నర్సంపేట, ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట, సూపరింటెండెంట్ , ఆర్ ఎం ఓ లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశం వరంగల్ కలెక్టరేట్ చాంబర్లో డాక్టర్ సత్య శారద కలెక్టర్ అధ్యక్షతలో జరిగినది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న సేవలు తెలుసుకొని వాటిలో ఉన్న సమస్యలను అధిగమించడానికి పరిష్కార మార్గాలను తెలిపారు. సికేఎం ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు అందుతున్న సేవల్లో అంతరాయాన్ని అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రేడియాలజిస్ట్, మత్తు డాక్టర్లు ,కొరత ఉండటం వలన సేవలు అందించడానికి అంతరాయం జరుగుతున్నది అందువలన వెంటనే స్పందించి ఎంజిఎం నుండి రేడియాలజిస్టను, మత్తు డాక్టర్లను డిప్యూటీషన్ పైన సీకేఎం లో పనిచేయడానికి ఆదేశాలు జారీ చేశారు. %వీ+వీ% ఆసుపత్రికి రెగ్యులర్ సూపరింటెండెంట్ ఏర్పాటుకు డీఎంఈ హైదరాబాద్ వారి తో మాట్లాడి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఇందులో పని చేసే డాక్టర్లు సమయపాలన పాటించాలని, ప్రతి రోజు డాక్టర్ల పేర్లు ,డిపార్ట్మెంట్ ,సెల్ నెంబర్ డిస్ప్లే చేయాలని ఆదేశించినారు. ఎవరైనా సమయపాలన పాటించకుంటే వారి పైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు .

ఎంజీఎం లో ఇన్ఫ్రాస్ట్రక్చర్ అవసరం ఉన్నందున అట్టి ఇన్ఫారాస్ట్రక్చర్ కొరకు మంత్రులను లేదా డిఎంఈని సంప్రదించి తగిన సదుపాయాలు కల్పించడానికి ప్రయత్నం చేస్తామని తెలిపినారు. ప్రజలు వారి ఆరోగ్య అవసరాల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చినప్పుడు వారికి తగిన వైద్య సేవలు అందించాలని, జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల సిబ్బంది సమన్వయముతో పనిచేసి సమయపాలన పాటించి ఉన్నతమైన సేవలు అందించాలని తెలిపారు.

ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగులు కార్యస్థానంలో ఉంటూ సమయపాలన పాటించి సేవలందించాలని, ఎవరైనా నిర్లక్ష్యం చేసినట్లయితే వారి పైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, ఎంజీఎం సూపరిం టెండెం ట్ కిషోర్, డిప్యూటీ డాక్టర్ మురళి , సీకేఎం హాస్పిటల్ ఇంచార్జ్ సూపరిండెంట్ డాక్టర్ ఆర్ ఎం ఓ డాక్టర్ మురళి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నర్సంపేట సూపర్డెంట్ డాక్టర్ కిషన్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహనదాస్, ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట సూపర్డెంట్ డాక్టర్ నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై అఖిలపక్ష సమావేశం



**భద్రాద్రి కొత్తగూడెం/ అక్షిత ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై మణుగూరులో శు క్రవారం అఖిలపక్ష సమావేశం జరిగింది. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి అన్ని ప్రధాన రాజకీయ పార్టీల ప్రతినిధులు, గ్రామ కార్యదర్శులు, పంచాయతీ అధికారులు హాజరయ్యారు. సమావేశంలో ముసాయిదా ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాలపై చర్చ జరిగింది. కొన్ని గ్రామాలలో ఓటర్ల పేర్లలో తప్పులు, పేర్లు లేకపోవడం వంటి అంశాలపై పార్టీల ప్రతినిధులు అభ్యంతరాలు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలు దూరంగా ఉన్నాయని, వాటిని ప్రజలకు అనువుగా మార్చాలని సూచించారు.

సమావేశంలో లేవనెత్తిన అభ్యంతరాలన్నీ రికార్డులో నమోదు చేయబడ్డాయి. వీటిని జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ)కి పంపించి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకారం అభ్యంతరాల స్వీకరణకు నేటి తో గడువు ముగిసిందని, తుది ఓటర్ల జాబితా సెప్టెంబర్ 2న ప్రచురించబడుతుందని వెల్లడించారు.

ప్రజాస్వామ్య వ్యవస్థను బలపర్చడంలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు చురుకుగా పాల్గొనాలని, పారదర్శకంగా ఎన్నికలు జరగడానికి అందరూ సహకరించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

# చెట్లను నాటుదాం పర్యావరణం కాపాడుదాం

## గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లో చెట్లను నాటే కార్యక్రమం





**వరంగల్, అక్షిత బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్లో 25 డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమన్ డివిజన్ ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమం లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టిందని, ప్రతి ఒక్కరు కూడా ఒక మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అలీ మహిళలు పాల్గొన్నారు.

37 వ డివిజన్ వన మహోత్సవం 100 రోజుల ప్రణాళిక లో భాగంగా ఉద్యాన విభాగం, ఇంచార్జ్ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ లోని ముదిరాజ్, పెరిక స్మశాన వాటికలలో స చెట్లను నాటారు. కార్యక్రమం లో కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్, స్థానిక కుల పెద్దలు సంగరబోయిన చందర్, మేకల కుమార్,ఆరసం రాంబాబు, ఇట్నేని ప్రతాప్,శిరబోయిన సారంగపాణి, చింతం రమేష్,

# స్థానిక వ్యాపారులను ఆదరించాలి



**సూర్యాపేట టౌన్, ఆగస్టు 30, అక్షిత న్యూస్:** స్థానికంగా ప్రజావసరాలకు అనుగుణంగా ఏర్పాటు చేసిన వివిధ రకాల దుకాణాలు, షాపింగ్ మాల్స్ ను వినియోగదారులు ఆదరించాలని మాజీ రాజ్యసభ సభ్యులు, సూర్యాపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ విజ్ఞప్తి చేశారు. శనివారం పట్టణంలోని ఎం జి రోడ్డులో నూతన గండూరి బ్రదర్స్ షాపింగ్ మాల్ లో పట్టు చీరల విభాగాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గండూరి పావని కృపాకర్ దంపతులు పట్టణంలోని 45 వ వార్డ్ కౌన్సిలర్ గా ప్రజలకు సేవలు అందిస్తూనే అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, గత 20 ఏళ్ళుగా వస్త్ర వ్యాపారంగంలో అనుభవం కలిగి, పట్టణం క్లాత్ మర్చంట్ అసోసియేషన్ కు అధ్యక్షుడిగా విశేషమైన సేవ కార్యక్రమాలు చేపడతున్నారని పేర్కొన్నారు.

# ద్వారకాపురికాలనీలో డ్రైనేజీ లేక ప్రజల అవస్థలు



**సత్తుపల్లి,అక్షిత న్యూస్ :** సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపురి కాలనీలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా డ్రైనేజీలు లేక ఎక్కడి నీళ్లు అక్కడే నిల్వ వుండి దోమలు ఈగలు విపరీతంగా పెరిగిపోతున్నాయని డ్రైనేజీని చివరిదాకా పొడిగించబడటం వల్ల వీధి చివరి ప్రజల ఇళ్ళ వద్ద చెత్తాచెదారంతో కూడిన వ్యర్థాలు చేరి మురుగు నీటితో, దుర్గంధ వాసనతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఇటువంటి సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు.ద్వారకాపురి కాలనీలో సిపిఐ ఆధ్వర్యంలో ఇండ్లు దెబ్బతిన్న డ్రైనేజీ లేని ప్రాంతాలను సిపిఐ బృందం శనివారం సందర్శించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ విష జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఇటీవల కురిసిన భారీ వర్షాలతో చెత్తాచెదారం , వ్యర్థాలు డ్రైనేజీలో కొట్టుకుని వచ్చి వీధి చివరిఇళ్ల వద్ద చేరడం వల్ల దోమలుఈగలు విపరీతంగా పెరిగిపోయి విష జ్వరాలు పెరిగే ప్రమాదం ఉన్నందున ప్రతి వీధిలో శానిటేషన్ బ్లీచింగ్ పౌడర్ దోమల మందు పిచికారి చేయాలని, అదేవిధంగా హెల్త్ క్యాంప్ నిర్వహించాలని డ్రైనేజీ లేని ప్రదేశాల్లో డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని ఇండ్ల పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వికలాంగుడైన నార్లపాటి సూరయ్య ఇంటి పై నుంచి 33 కెవి విద్యుత్ లైన్ వెళ్తున్నందున దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదు అన్నట్టుగా ప్రజా ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసినా విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇందిరమ్మ ఇల్లు కట్టుకోలేకపోతున్నాను అంటూ ఆవేదన వెలిబుచ్చారు అని తెలిపారు. విద్యుత్ అధికారులు స్పందించి సూరయ్యకు ఇల్లు కట్టుకునే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.వికలాంగుడైన సూరయ్య పట్ల మానవతా దృక్పథంతో అధికారులు ఆలోచించాలని లేదంటే ఇట్టి విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకు పోతామని నిర్లక్ష్యం చేస్తే అధికారులపై చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి పాలకుర్తి వీరయ్య, పట్టణ కమిటీ సభ్యులు ఎర్రజాల రాజశేఖర్, పెయింటింగ్ యూనియన్ నాయకులు భాస్కర్ డేనియల్, రాజు ,సూరయ్య ,వెంకట్ ,ప్రసాద్, రామ్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ కాలనీలో మౌళిక వసతులు కల్పించాలి

జాజిరి శ్రీనివాస్



**సత్తుపల్లి,అక్షిత న్యూస్ :** గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలో ఎలాంటి మౌళిక వసతులు కల్పించకుండా 20 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించి ఇల్లు లేని పేదలను ఎంపిక చేసి హడావుడిగా ఇచ్చినా అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చి 20 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలోకి పేదలు గృహ ప్రవేశం చేసి నివాసం ఉండలేని పరిస్థితి నెలకొని ఉన్నదని సిపిఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ అన్నారు. పార్టీ సభ్యులు డబుల్ బెడ్రూం లబ్ధిదారుల తో కలిసి కాలనీలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ( ఎం ) జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సిపిఐ (ఎం ) సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. అనంతరం జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రజలు ఉపయోగించక పోవడం తో ఇండ్లలో కంప చెట్లు పెరిగాయన్నారు, ఇండ్లు శిధిలావస్థ లోకి చేరుతున్నాయి అన్నారు. ఈ కాలనీలో ప్రధానంగా విద్యుత్ మీటర్లు, వాటర్ కనెక్షన్స్, సి.సి రోడ్లు, డ్రైనేజీలు వంటి ప్రధానమైన మౌళిక వసతులు కల్పించకపోవడం వలన డబుల్ బెడ్ రూం లబ్ధిదారులు ఇండ్ల లోకి రావడానికి ఇష్టపడటం లేదని, భయపడుతున్నారు అని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి డబుల్ బెడ్ రూమ్ కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. గ్రామంలో అత్యధిక మంది పేదలు సొంత ఇల్లు లేక ఇబ్బంది పడుతున్నారు అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు జనంపూడి సునందరావు, కావూరి వెంకటేశ్వరరావు, బెజవాడ లక్ష్మీనారాయణ, నాగమణి, వెంకటయ్య, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ లిస్ట్‌పై అఖిలపక్ష సమావేశం



**నడిగూడెం, అక్షిత న్యూస్:** వచ్చే గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల కొరకు వార్డుల వారిగా గ్రామపంచాయతీ కార్యాలయం నందు ముద్రించిన ఓటర్ లిస్ట్ పై నడిగూడెం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్ అధ్యక్షతన శనివారం అన్ని పార్టీల మండల అధ్యక్షులు, కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు.సమీక్షలో పలువురు నాయకులు మాట్లాడుతూ ఓటర్ లిస్టు తప్పులు తడకగా ఉందని, ఒకే కుటుంబానికి సంబంధించిన కుటుంబ సభ్యుల ఓట్లు వేరు వేరు వార్డులలో ఉన్నాయని అలాంటి ఓట్లను సవరించాలని అధికారులకు సూచించారు.ఓటర్ లిస్టులో సవరణలు కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, డీఎఫ్ఓ సతీష్ కుమార్,తహసిల్దార్ రామకృష్ణారెడ్డి, ఎంపీఓ విజయ్ కుమారి, సూపరింటెండెంట్ సయ్యద్ ఇమామ్,అఖిలపక్ష నాయకులు దున్న శ్రీనివాస్, పల్లా నర్సిరెడ్డి,బెల్లంకొండ సత్యనారాయణ,బండారు వీరబాబు,మిట్టగడుపుల మోష పాల్గొన్నారు.

## అన్నదానం పుణ్యకార్యం

**కమిటీ నిర్వాహకులు అయినాల ఉపేందర్రావు**



**కోదాడ అక్షిత ప్రతినిధి:** అన్నదానం పుణ్య కార్యమని గోపయ్య అన్నపూర్ణ నగర్ గణేష్ ఉత్సవం కమిటీ నిర్వాహకులు అయినాల ఉపేందర్ రావు అన్నారు శనివారం గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యుల దాతల సహకారంతో పూజా కార్యక్రమాలు వేద పండితుల చేత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని గణపతి ఆశీస్సులు అందరిపై ఉండాలని వారన్నారు అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన లడ్డు పాట పాడిన కమిటీ సభ్యుడు గంగరాజు కుటుంబానికి లడ్డును కమిటీ నిర్వాహకులు అయినాల ఉపేందర్ రావ్ చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు అయినాల ఉపేంద్రరావ్ నిగిడాల వెంకట సీతారామయ్య పాయిలి లక్ష్మీనరసయ్య కన్నెబోయిన నాగేశ్వరరావు సుధా ప్రకాష్ కొట్టం శ్రీను వేమూరి మధు కన్నెబోయిన కన్నయ్య సీజర్ల సత్యనారాయణ బాలమషి రాజేందర్ దేవరంగుల ఆంజనేయులు కన్నెబోయిన వెంకటేశ్వర్లు తోట రమేష్ పాయిలి శ్రీనివాసరావు మేకల గంగరాజు ఎడవల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## సెప్టెంబర్ 1 న 356 మంది ఎన్‌సిడబ్ల్యూఏ ఉద్యోగులకు పదోన్నతులు





**భద్రాద్రి కొత్తగూడెం/ అక్షిత ప్రతినిధి.:** సింగరేణి సంస్థలో ఎన్‌సిడబ్ల్యూఏ ఉద్యోగులకు ఆదివారం పదోన్నతులు లభించనున్నాయి. ఈ పదోన్నతులు ఖాళీల భర్తీ, సర్వీస్ లింక్డ్ (ఎస్ ఎల్ పి) ప్రమోషన్స్, క్యాడర్ స్కీమ్ పథకాల కింద అమలవనున్నట్లు సంస్థ జనరల్ మేనేజర్ (పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్, డైరెక్టర్ (పిఏ) గౌతమ్ పొట్రు సూచనల మేరకు, అర్హత కలిగిన ఉద్యోగులకు ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత తేదీ సెప్టెంబర్ 1వ తేదీ నాటికే పదోన్నతి పత్రాలు అందజేయాలని ఆదేశించారు.

ఈ ఆదేశాల ప్రకారం సంస్థ వ్యాప్తంగా మొత్తం 356 మంది ఎన్‌సిడబ్ల్యూఏ ఉద్యోగులకు పదోన్నతి పత్రాలు ఆదివారం నాడు అందజేయనున్నారు. ఏరియాల వారీగా చూస్తే కార్పొరేట్ ఏరియాలో 31 మంది, కొత్తగూడెం ఏరియాలో 35 మంది, ఇల్లందు ఏరియాలో 13 మంది, మణుగూరు ఏరియాలో 26 మంది, ఆర్‌జి-1 ఏరియాలో 26 మంది, ఆర్‌జి-2 ఏరియాలో 41 మంది, ఆర్‌జి-3 ఏరియాలో 16 మంది, భూపాలపల్లి ఏరియాలో 42 మంది, శ్రీరాంపూర్ ఏరియాలో 68 మంది, మందమర్రి ఏరియాలో 40 మంది, బెల్లంపల్లి ఏరియాలో 11 మంది, ఎస్‌టిపిపి విభాగంలో 7 మందికి పదోన్నతులు లభించనున్నాయి. మొత్తం మీద సింగరేణి సంస్థలోని 356 మంది ఎన్‌సిడబ్ల్యూఏ ఉద్యోగులకు పదోన్నతులు కలగనున్నాయి.

## "స్థానిక సంస్థలలో యువతకు అవకాశం కల్పించాలి"

**యువజన కాంగ్రెస్ డిమాండ్**



**భద్రాద్రి కొత్తగూడెం/ అక్షిత ప్రతినిధి:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు 20 శాతం రిజర్వేషన్ కల్పించాలని డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్యకు వినతిపత్రం అందజేశారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్ నేతృత్వంలోని బృందం శుక్రవారం వీరయ్యను కలిసి ఈ డిమాండ్‌ను ఉంచింది. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పిలుపునకు ప్రతిస్పందిస్తూ యూత్ కాంగ్రెస్ నాయకులు ఎల్లప్పుడూ ఆందోళనలు, ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమాల్లో ముందుంటారని గుర్తుచేశారు. గతంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం రాబోయే ఎన్నికల్లో యువతకు 20 శాతం సీట్లు కేటాయించాలని కోరారు.

డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య సానుకూలంగా స్పందించి, యువజన కాంగ్రెస్ డిమాండ్‌ను పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు యెదారి ప్రదీప్, గుంపుల రవితేజ, సూరవుడెడ్డి తరుణ్ రెడ్డి, పాల సత్యనారాయణ రెడ్డి, గులాం మతిన్, కసనబోయిన రామ్మూర్తి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



# ఓటర్ జాబితా పరిశీలన అభ్యంతరాల గడువు పొడిగించాలి

**మరణించిన వారి పేర్లు ఓటర్ జాబితాలో నుండి ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసిన తొలగించడం లేదు**



**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి:** ఒకే కుటుంబం ఓట్లు వివిధ వార్డులో ఉన్నాయి. ఒకే కుటుంబం ఓట్లు ఒకే వార్డులో ఉండాలి.ఒక గ్రామం లోని కొన్ని కుటుంబాల ఓట్లు మరొక గ్రామంలో ఉన్నాయి.ఓటర్ జాబితాలో ఉన్న అవకతవకలను సరి చేయాలి.

శనివారం ఓటరు జాబితా పై పాలక వీడు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం ఎండిఓ లక్ష్మీ అధ్యక్షతన జరిగినది.



ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ ఓటర్ జాబితాను 28వ తారీకు గ్రామ పంచాయతీల ప్రదర్శించి, అభ్యంతరాలు ఏమైనా ఉంటే 30వ తారీకు లోపు ఇవ్వమని చెప్పడం ఎలా అని ఆయన ప్రశ్నించారు.ఓటర్ జాబితా పై పరిశీలనకు అభ్యంతరాలకు మరింత గడువు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఓటరు జాబితాలో తప్పులు తడకగా ఉన్నాయని ఆయన అన్నారు.

అంతేకాకుండా గ్రామంలో మరణించిన వారి ఓట్లను బిఎల్ఓ లు ఎన్నిసార్లు తొలగించమని చెప్పినా వారి ఓట్లు జాబితాలో నుంచి తొలగించలేదని ఆయన అన్నారు. అంతేకాకుండా ఓటర్ జాబితాలో ఒక గ్రామం ఓట్లు మరొక గ్రామంలో కొన్ని కుటుంబాల వారి ఉన్నాయని, వాటిని పరిశీలించి తొలగించాలని కోరారు. గడువును పెంచి గ్రామాల వారిగా అఖిలపక్ష పార్టీల తో సమావేశాలు నిర్వహించి, అనర్హుల ఓట్లను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గ్రామంలో మరియు ఇతర గ్రామాల్లో ఓట్లు ఉన్న వారిని పరిశీలించి అతను కోరుకున్న గ్రామంలోని ఓటు ఉంచాలని మిగతా ఉన్నచోట తొలగించాలని ఆయన కోరారు.

## ఉద్యోగులకు పదవీ విరమణ సహజమే



**దుబ్బాక అక్షిత ప్రతినిధి :** ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణలు సహజమేనని జడ్పీ సీఈఓ రమేష్,డిపిఓ దేవకీ దేవి లు అన్నారు.రాయపోల్ మండల మండల ఎంపీడీవోగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన బాలయ్య కి మండలం లోని ఓ ప్రైవేట్ పంక్షన్ హాల్లో శనివారం సన్మాన కార్యక్రమ సభ ఏర్పాటు చేశారు.ఈ సభకు అధ్యక్షులు గా మండల ప్రత్యేక అధికారి గా బాబు నాయక్ వ్యవహరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులు పనిచేస్తున్నప్పుడు చేసిన సేవలే చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు.ఎంపీడీవో వృత్తి అనేది ఎంతో గొప్పనైనది అన్నారు.ఎన్నో ఆటుపోట్లకు ఎదుర్కొని పంచాయతీరాజ్ వ్యవస్థలో ఎన్నో ఇబ్బందులున్నా వాటిని అన్నింటినీ యెర్కొని గ్రామాల అభివృద్ధి లో తనవంతు పాత్ర పోసిస్తూ,ప్రభుత్వం అమలు చేసే అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తూ ప్రజల మన్ననలు పొందిన గొప్ప వ్యక్తి బాలయ్య అన్నారు.కేవలం సంవత్సరనర కాలంలోనే ఇంత మంది ఆప్యాయతలను సంపాదించుకోవడం గొప్ప విషయమన్నారు. రాయపోల్ మండలంలో సిబ్బంది లేకపోయినప్పటికి బాధ్యతతో పనిచేసిన వ్యక్తన్నారు. బాలయ్య శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో గడపాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ సత్యనారాయణ రెడ్డి, ఎఓ నరేష్,వైద్యాధికారి మహారాజ్,ఎంపీడీవోలు స్వర్ణలత, మచ్చేందర్, శ్రీనివాస్, మురళీధరన్ శర్మ,దిశా కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ అనిత శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ యాదగిరి,సెక్రెటరీ లు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాల దొంగల ముఠాను అదుపులోకి తీసుకున్న జగద్గిరిగుట్ట పోలీసులు

**నిందితుల వద్ద 42 లక్షల విలువ గల (22) ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

**కాస్ట్లీ బైకులు మాత్రమే ముఠా టార్గెట్**



**అక్షిత న్యూస్ / గాజులరామరం:** ఒక వైపు యజమానులు రాత్రి పూట బైక్‌లను లాక్ వేసి సురక్షితంగా ఉంచామని నిద్రపోతుంటే%'%' మరోవైపు దొంగల గ్యాంగ్ మాత్రం ఖరీదైన బైకులపై కన్నేసి క్షణాల్లో ఎత్తుకెళ్తోంది. తాజాగా జగద్గిరిగుట్ట పోలీసులు అలాంటి దొంగల ముఠాను అదుపులోకి తీసుకుని, రూ.42 లక్షల విలువైన 22 బైకులను స్వాధీనం చేసుకున్నారు. కేటీఎం డ్యూక్, రాయల్ ఎన్ఫీల్డ్, పల్సర్, యమహా ఆర్15, హోండా యూనికార్న్ వంటి కాస్ట్లీ బైకులే ఈ ముఠా టార్గెట్‌గా ఎంచుకోవడం గమనార్హం. ఆగస్టు 24న రాత్రి 7 నుంచి 8 గంటల మధ్య జగద్గిరిగుట్ట వైన్‌షాప్ దగ్గర ఓ కేటీఎం డ్యూక్ 250 బైక్ దొంగిలించబడింది. బైక్ యజమాని గాఫుర్ రాజా (35) ఫిర్యాదు మేరకు జగద్గిరిగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు కొనసాగిస్తుండగా ఈ నెల 29న పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తున్న



సమయంలో నంబర్ ప్లేట్ లేకుండా బైక్‌పై వెళ్తున్న శ్రీధర్ (26) అనుమానాస్పదంగా కనిపించడంతో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. తనిఖీ చేస్తే అది దొంగిలించిన కేటీఎం బైక్ అని తేలింది. విచారణలో శ్రీధర్ తన సహచరులు కౌశిక్ (21) , మనికంఠ (20) , శ్రీనివాస్ (28) తో కలిసి బైక్ దొంగతనాలు చేస్తున్నట్లు ఒప్పుకున్నాడు. వీరు దొంగిలించిన బైకులను షేక్ నాగూర్ వలి అనే రిసీవర్‌కి విక్రయించినట్లు వెల్లడించాడు.

**ఐదుగురు నిందితులు అరెస్టు**

శనివారం పోలీసులు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు . వీరితో పాటు వివిధ ప్రాంతాల నుంచి కేటీఎం డ్యూక్, రాయల్ ఎన్ఫీల్డ్, పల్సర్, యమహా ఆర్15, హోండా యూనికార్న్ వంటి 22 బైకులను స్వాధీనం చేసుకున్నారు.

**ఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎన్ని ?**

కేపీహెచ్‌బీ పీఎస్ పరిధిలో %–% 8 బైకులు
అల్లాపూర్ పీఎస్ %–% 1 బైక్
బోరబండా పీఎస్ %–% 1 బైక్
జగద్గిరిగుట్ట పీఎస్ %–% 2 బైకులు
సెక్షన్ 106 %దీమీూ%లో %–% 10 బైకులు

**పోలీసుల కృషి ప్రశంసనీయం**

ఈ కేసు విజయవంతం కావడానికి బాలానగర్ డీసీపీ కె. సురేష్‌కుమార్, ఏసీపీ పి. నరేష్‌రెడ్డి, సీఐ కె. నర్సింహ , డిఐ నరేంద్ర రెడ్డి మార్గదర్శకత్వంలో జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ క్రైమ్ స్టాఫ్ కృషితో నిందితులను పట్టుకొని, విలువైన దొంగలించిన వాహనాలను తిరిగి స్వాధీనం చేసుకోవడంలో పోలీసుల అప్రమత్తత ప్రశంసనీయమని ఏసీపీ విలేకరుల సమావేశంలో తెలిపారు.

## ‘రిచ్ మ్యాక్స్’ గోల్డ్ అండ్ హెూమ్ లోన్స్ ప్రారంభం..

**నర్సంపేట ప్రజలకు తక్కువ వడ్డీపై రుణాలు**

**నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్**



**నర్సంపేట, అక్షిత ప్రతినిధి:** నర్సంపేటలోని వరంగల్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ‘రిచ్ మ్యాక్స్ గోల్డ్ లోన్ %డ% హెూమ్ లోన్స్’ కార్యాలయాన్ని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ప్రాంత ప్రజల ఆర్థిక అవసరాలను తీర్చడంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తక్కువ వడ్డీ రేట్లు, వేగవంతమైన సేవల ద్వారా ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు.

అనంతరం, సంస్థ తరపున రూ.5,000 చెక్కును ఒక పేద దివ్యాంగ విద్యార్థికి పాలాయి శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల పార్టీ అధ్యక్షుడు కత్తి కిరణ్, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ పాలాయి రవి, కాంగ్రెస్ నాయకులు పూల్లుల మాధవ రెడ్డితో పాటు స్థానిక ప్రముఖులు, వ్యాపారవేత్తలు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిచ్ మ్యాక్స్ నిర్వాహకులు మాట్లాడుతూ, తమ సంస్థ ద్వారా బంగారంపై రుణాలతో పాటు, ఇంటి రుణాలు కూడా సులభమైన పద్ధతిలో అందిస్తామని తెలిపారు.

# రైతులకు తప్పని తిప్పలు

## యూరియా కోసం మనుషులకు బదులు బీరు సీసాలు,మందు సీసాలు,చెప్పులు





**దుబ్బాక అక్షిత ప్రతినిధి :** యూరియా కోసం రైతులకు తిప్పలు తప్పడం లేదు. యూరియా కోసం రైతులు సొసైటీల వద్ద పడి కాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంది. రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో లేకపోవడంతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు అరకోరగా వస్తున్న యూరియా కోసం రైతులు ఎగబడుతున్నారు. తొగుట మండల కేంద్రంతో పాటు, కాన్గల్ గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి శనివారం ఉదయం యూరియా లోడ్ వస్తుందన్న విషయం తెలుసుకున్న ఆ సహకార సంఘ పరిధిలోని రైతులు ఉదయం నుండే యూరియా కోసం మనుషులకు బదులు బీరు సీసాలు, మందు సీసాలు,చెప్పుల తో క్యూ లైన్ లో యూరియా కోసం వేచి ఉన్నారు.

# విశ్రాంత ఉద్యోగులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెట్టాలి

## వరంగల్,సీపీ





**వరంగల్, అక్షిత బ్యూరో:** పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారులు తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ సుధీర్ఘ కాలం పని చేసి పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదివారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు.పదవీ విరమణ పొందిన వారిలో , ఎస్. ఐలు యాకుబ్ మొహినుద్దీన్, మహమ్మద్ అలీ, రాధే శ్యామ్ శర్మ, యాదగిరి, నందమ చారి, ఏ.ఎస్. ఐలు జీలాని, సురేందర్, హెడ్ కానిస్టేబుళ్ళు ముత్తయ్య, యాకుబ్ పాషా, శ్రీనివాస్ వున్నారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మీ సేవలు నేటి తరం పోలీసులకు అదర్శంగా నిలుస్తుందని, నేటి ఈ ప్రశాంత వాతావరణానికి మీ సేవలే కారణమని, మీ అందించిన సేవలు మరువమని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపిలు రవి, శ్రీనివాస్, ఏసీపీ సురేంద్ర,ఆర్. ఐలు సతీష్,స్పర్జన్ రాజ్,శ్రీనివాస్, శ్రీధర్ చంద్రశేఖర్, ఆర్. ఎస్. ఐ శ్రవణ్ తో పాటు పదవీ విరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### పోలీస్ జాగిలాని కి పదవీ విరమణ కార్యక్రమం

వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో 12 వసంతాలు సేవలందించిన పోలీస్ జాగిలం బ్రోనో కు పోలీస్ అధికారులు పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సుధీర్ఘ కాలంగా సేవలందించిన బ్రోనో ను ఘనంగా సత్కరించారు. ట్రాకర్ జాగిలంగా గుర్తించబడిన బ్రోనో పోలీస్ శాఖలో చేరిన నాటి నుండి 15 కేసులు నిందితులను గుర్తించడంతో పాటు జాతీయ పోలీస్ డ్యూటీ మీట్లలో బ్రోనో పలు పతకాలను సాధించింది. ప్రస్తుతం దీని శిక్షకుడిగా ఏ. హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ వ్యవహరించారు.

## రైతులకు ప్రభుత్వం తక్షణమే

# న్యాయం చేయాలి

### చెన్నారావుపేటలో బీఆర్ఎస్ ధర్నా.. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్



**నర్సంపేట అక్షిత ప్రతినిధి :** రైతులకు ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ చెన్నారావుపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఎం.ఆర్.ఓ. కార్యాలయం ఎదుట జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొనిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత రెండు నెలలుగా రైతులు యూరియా కోసం పడిగాపులు కాస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సకాలంలో ఎరువులు అందకపోవడంతో రైతులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. యూరియా






లేకపోవడంతో పత్తి, మొక్కజొన్న లాంటి పంటల ఎదుగుదల ఆగిపోయింది అని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ప్రభుత్వం మోసం చేసిందని, కేవలం 40% మందికి కూడా రుణమాఫీ జరగలేదని అన్నారు.

### ప్రభుత్వం బకాయిలు చెల్లించాలి

కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పి మూడు నెలలైనా ఆ మాట నిలబెట్టుకోలేదని పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించారు. సన్నధాన్యం అమ్ముకున్న రైతులకు బోనస్ డబ్బులు ఇంతవరకు అందలేదని పేర్కొన్నారు. చెన్నారావుపేట మండలంలో 2,311 మంది రైతులకు రూ. 5.96 కోట్లు, నర్సంపేట నియోజకవర్గంలో 28,500 మంది రైతులకు రూ. 29.50 కోట్లు బోనస్ బకాయి ఉన్నాయని తెలిపారు. అంతేకాక, రాష్ట్రంలో రూ. 1,266 కోట్లు, ఉమ్మడి వరంగల్ జిల్లాలో రూ. 258 కోట్లు, వరంగల్ జిల్లాలో రూ. 66 కోట్లు బకాయి ఉందని ఆయన వెల్లడించారు.

వెంటనే రుణమాఫీని పూర్తి చేసి, బోనస్ బకాయిలు చెల్లించాలని, యూరియా కొరతను తీర్చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాత కొత్తగూడెం ప్రాథమిక హెల్త్ సెంటర్లో ఉన్న

# సమస్యలు పరిష్కరించాలి

### రెండు సంవత్సరాలుగా హాస్పిటల్ అభివృద్ధి నిధులు నిలిపివేత

### సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు

**భద్రాద్రి కొత్తగూడెం/ అక్షిత న్యూస్:** పాత కొత్తగూడెం ప్రాథమిక హెల్త్ సెంటర్ లో గల సమస్యలను పరిష్కరించాలని సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు డిమాండ్ చేశారు. పాత కొత్తగూడెంలో గల ప్రాథమిక హెల్త్ సెంటర్లో ఉన్న సమస్యలు సిపిఎం బృందం అధ్యయనం చేసింది.

ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ హాస్పిటల్లో ఇద్దరు నర్సులు అవసరం ఉండగా ఒక్కరు మాత్రమే పనిచేస్తున్నారని, స్వీపర్ రిటైర్ అయ్యారని కొత్త స్వీపర్ పోస్టు ఇంకా మంజూరు కాలేదని తెలియజేశారు. అలాగే మినరల్ ఆర్వో వాటర్ ప్లాంట్ రిపేర్ లో ఉన్న పట్టించుకోవడంలేదని, డ్రగ్స్ స్టోర్ రూమ్ వర్షం వస్తే కురుస్తుందని దీనివలన మెడిసిన్ తడిసే ప్రమాదం ఉందని అన్నారు. హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ ద్వారా రావలసిన నిధులు రెండు సంవత్సరాల నుండి రాకపోవడం వలన హాస్పిటల్ అభివృద్ధి పనులు జరగడంలేదని, కనీసం ప్రహరీ గోడ కూలిపోతే నిర్మించడానికి కూడా డబ్బులు లేని దుస్థితి ఉందని ఆరోపించారు. ప్రహరీ గోడ లేకపోవడం వలన కుక్కలు పందులు పశువులు స్వైర విహారం చేస్తున్నాయని దీనివలన హాస్పిటల్ కి వచ్చే రోగులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్పిటల్ సాయంత్రం నాలుగు గంటల వరకే ఉంటుందని తర్వాత పాత






కొత్తగూడెం రెండు వార్డుల ప్రజలకు ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చిన మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న పెద్ద ఆసుపత్రికి రావాల్సిందేనని అన్నారు అందుకని హాస్పిటల్లో 24 గంటలు వైద్య సదుపాయం అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

హాస్పిటల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేసి హాస్పిటల్ మరమ్మత్తులు చేయించాలని ఆర్వో వాటర్ ప్లాంట్ మరమ్మతులు చేయించాలని సీజనల్ వ్యాధులనుండి ప్రజలను కాపాడడానికి మెరుగైన వైద్య సదుపాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బయ్యా అభిమన్యు టౌన్ కమిటీ సభ్యులు మంద నాగకృష్ణ నాయకులు కుక్కల ముత్తేష్ షాహేబీ జబ్బ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీ టాక్ ఆధ్వర్యంలో "సోయి"బీసీ ఉద్యమ సాహిత్యం పుస్తకావిష్కరణ



**వరంగల్, అక్షిత బ్యూరో:** కాకతీయ యూనివర్సిటీ బీసీ టీచర్స్ అసోసియేషన్ (బీసీ టాక్) ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీ ముందు డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్ రచించిన సోయి బీసీ ఉద్యమ సాహిత్యం అనే పుస్తకావిష్కరణ జరిగింది. పుస్తక రచయిత డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ 1990 లో మండల్ ఉద్యమం తర్వాత ఇప్పుడు జరుగుతున్నది మండల్ 2 అని..బీసీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడంతో పాటు రాజ్యాధికార దిశగా సాగాలని జ్ఞానాన్ని ప్రబోధించే పుస్తకమే ఈ సోయి అని వివరించాడు. ఈ కార్యక్రమంలో బీసీ టాక్ బాధ్యులు డాక్టర్ గడ్డం కృష్ణయ్య డాక్టర్ ఎర్ర బొజ్జు రమేష్ డాక్టర్ బ్రహ్మయ్య సతీష్ గౌడ్ డాక్టర్ శ్రీకాంత్ యాదవ్ డాక్టర్ సాంబశివరావు డాక్టర్ నాగయ్య డాక్టర్ ఉమాశంకర్ డాక్టర్ కృష్ణ సుమంత్ డాక్టర్ మహేందర్ డాక్టర్ శ్రీధర్ డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ శ్యామ్ సుందరాచారి డాక్టర్ గోపి డాక్టర్ మోహన్ డాక్టర్ మహేందర్ డాక్టర్ వి కుమార్ తదితరులు పాల్గొన్నారు

# విజయవంతంగా ముగిసిన అధునాతన ఎఫ్ డీపీ...

## డీప్ ఫేక్ టెక్నాలజీ సైబర్ భద్రతలపై సమగ్ర అవగాహన కల్పించిన పరిశ్రమ నిపుణులు



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:** గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం (సీఎస్ఈ) ఆధ్వర్యంలో 'సైబర్ భద్రతలో డీప్ ఫేక్ బెదిరింపులు:గుర్తింపు, నివారణ,నైతిక సవాళ్లు'అనే అంశంపై రెండు వారాల (12 రోజుల)అధునాతన అధ్యాపక వికాస కార్యక్రమం (ఎఫ్ డీపీ) శనివారం విజయవంతంగా ముగిసింది.అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) శిక్షణ,అభ్యాసం (ఏటీఏఎల్) అడ్వాన్స్ డ్ పథకం కింద ఆగస్టు 18-30 వరకు దీనిని ఏర్పాటు చేశారు.కృత్రిమ మేధస్సు (ఏఐ) సృష్టించిన సింథటిక్ మీడియా యొక్క పెరుగుతున్న ప్రమాదాలను ఎదుర్కోవడానికి అధ్యాపకులు, పరిశోధకులను అధునాతన జ్ఞానం,ఆచరణాత్మక నైపుణ్యాలతో సన్నద్ధం చేయడానికి ఈ ఎఫ్ డీపీని లక్ష్యించారు.డీప్ ఫేక్ జనరేషన్ మెకానిజమ్స్,సైబర్ మోసం, తప్పుడు సమాచారం,

దొంగతనాన్ని గుర్తించడం, ఏఐ ఆధారిత గుర్తింపు పద్ధతులు, ప్రతికూల రక్షణ వ్యూహాలు,నైతిక పరిశీలనలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.ఐఐటీ హైదరాబాదు, ట్రిబుల్ ఐటీ హైదరాబాదు, హైదరాబాదు విశ్వవిద్యాలయం, ఐబీఎం,గూగుల్,టెక్ మహీంద్రా, ఇతర ప్రముఖ ఐటీ సంస్థల ప్రముఖులు పలు నైపుణ్యాలపై ఉపన్యాసాలు,కేస్ స్టడీలు, ఆచరణాత్మక శిక్షణ ఇచ్చారు.డీప్ ఫేక్ ముప్పులకు వ్యతిరేకంగా సైబర్ భద్రతను బలోపేతం చేయడంపై ఇందులో



పాల్గొన్న వారికి విలువైన అంతర్దృష్టులను అందించారు.ఈ అధ్యాపక వికాస కార్యక్రమంలో భాగంగా నాలుగు పారిశ్రామిక సందర్శనలను కూడా ఏర్పాటు చేశారు.భారతదేశంలోని అతిపెద్ద ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థ అయిన టీ-హబ్, భారతదేశపు అతిపెద్ద ప్రొటోటైపింగ్ కేంద్రం టీ-వర్క్స్, ఐఐటీ హైదరాబాదులోని టెక్నాలజీ ఇన్నోవేషన్ సెంటర్ %-% అందులోని టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్ ఆన్ అటానమస్ నావిగేషన్ (టిహాన్) జీఎంఆర్ గ్రూపు ఆవిష్కరణ విభాగం జీఎంఆర్ ఇన్నోవెక్స్ లను సందర్శించి, అక్కడి ఆవిష్కరణలు,స్మార్ట్, స్థిరమైన మౌలిక సదుపాయాలపై విలువైన అనుభవాన్ని పొందారు.డీప్ ఫేక్ టెక్నాలజీల యొక్క సమగ్ర అవగాహన,గుర్తింపు పద్ధతులలో నైపుణ్యం,మెరుగైన సైబర్ భద్రతా అవగాహన,ప్రతిఘటనల అమలు,నైతిక,చట్టపరమైన దృక్పథాల గురించి తెలుసుకున్నారు.అలాగే పరిశోధన,పాఠ్యాంశాల అభివృద్ధి, పరిశ్రమ ఔచిత్యం కోసం అవకాశాలు వంటి కీలకమైన అంశాలపై పట్టు సాధించారు.ఎఫ్ డీపీ సమన్వయకర్త ప్రొఫెసర్ అక్కలక్ష్మి వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది.

# 30 ఏళ్ల సర్వీస్ అనంతరం నేడు పదవి విరమణ





**ఖమ్మం/అక్షిత బ్యూరో :** వృత్తి పట్ల అంకిత భావం, నిబద్ధత పారదర్శకత అతని సొంతం.12 ఏళ్ళు పాఠాలు బోధించే పంతులుగా 18 ఏళ్ళుగా ఉద్యోగులకు వేతనాలందించే ట్రెజరీ ఉద్యోగిగా విశిష్ట సేవలందించారు. అందరితో కలివిడిగా ఉంటూనే చక్కటి విధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తిస్తూ చక్కటి పేరు గడించారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేయడంతోనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రశంసలందుకుంద్రు. ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదు. ఉద్యోగిగా విరమణ తప్పితే ఊపిరి ఉన్నంత కాలం ప్రజలకు మరిన్ని సేవలందించడంలో అబ్దుల్ హాఫీజ్ అదే స్ఫూర్తి. ఒరవడితో ముందుకు సాగనున్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా వర రామచంద్రపురంలో ఓ సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించిన షేక్ అబ్దుల్ హాఫీజ్ ఉపాధ్యాయునిగా ట్రెజరీ అధికారిగా 30 ఏళ్ల ఉద్యోగ జీవితం పూర్తి చేసి నేడు విరమణ చేయుచున్నారు. ప్రాథమిక విద్య వర రామచంద్రాపురంలో పూర్తి చేయగా ఏడు నుండి పదవ తరగతి వరకు ఖమ్మం నయా బజార్ హైస్కూల్లో చదివారు. అనంతరం ఖమ్మం శాంతినగర్ ఎవిఎస్ఆర్ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. ఖమ్మం ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం పూర్తి చేసి ఉస్మానియా యూనివర్సిటీ షాద్ నగర్ కాలేజీలో బిఈడి చేసిన అనంతరం డీఎస్సీలో ఎస్జీటీగా ఎంపికైనారు. మొదట ఎస్జిటి ఉపాధ్యాయునిగా కొత్తగూడెం రామవరం ప్రాథమిక పాఠశాలలో పనిచేశారు. అనంతరం బదిలీపై ఖమ్మం మోమినాన్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేశారు. అనంతరం పదోన్నతితో స్కూల్ అసిస్టెంట్ గా కూసుమంచి మండలం నేలపట్లలో ఇంగ్లీష్ ఉపాధ్యాయునిగా పనిచేశారు. అదే సమయంలో గ్రూపు- 2 ఎంపికై ట్రెజరీ శాఖలో సీనియర్ అకౌంటెంట్ గా ఇల్లెందులో పనిచేశారు. పదోన్నతిపై మహబూబాబాద్ సబ్ ట్రెజరీ అధికారిగా జిల్లా కార్యాలయంలో అత్యధిక కాలం 8 ఏళ్లు పనిచేశారు. 2024 జులై లో నేలకొండపల్లి సబ్ ట్రెజరీగా బాధ్యతలు నిర్వర్తించారు. సరిగ్గా నేలకొండపల్లిలో సంవత్సరం పనిచేసి ఉద్యోగ ఉపాధ్యాయ రిటైర్డ్ ఉద్యోగుల అభిమానం చూరగున్నారు. 30 ఏళ్ల ఉద్యోగ జీవితంలో 12 ఏళ్లు ఉపాధ్యాయ వృత్తిలో 18 ఏళ్లు సబ్ ట్రెజరీ ఉద్యోగిగా విశేష సేవలు అందించారు.2025 ఆగస్టు 15న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రం అందుకుని పలువురికి ఆదర్శ ప్రాయుడుగా నిలిచారు.

## టీబీ ముక్త్ అభియాన్‌పై అవగాహన



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** టీబీ ముక్త్ అభియాన్ లో భాగంగా అవంతీపురం గురుకుల పాఠశాలలో క్షయ (టీబీ) వ్యాధి నిర్మూలన, తీవ్రత, ఎటువంటి లక్షణాలను కలిగి ఉంటుందని వస్తే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని మిర్యాలగూడ మండలం అవంతిపురం గురుకుల పాఠశాలలో శనివారం విద్యార్థులకు అవగాహన అలగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మొయిాద్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రఫీ కల్పించారు. వ్యాధి నిర్ములన గురించి తీసుకో వాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్ర మంలో హెచ్ఇ శ్యాంసుందర్ రెడ్డీ, సూపర్ వైజర్ మంగమ్మ, ఎంఎల్హెచ్పి శిరీష, హెచ్ఇ సత్యనారాయణ,ఎస్టిఎల్ఎస్ నాగిరెడ్డి, ఎఎన్ఎం ప్రేమలత,ఆశా వర్కర్ అధిలక్ష్మి పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటం



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రకాష్ నగర్లో వినాయకుని విగ్రహానికి శనివారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు ఎం.జగన్నాయక్ మాట్లాడుతూ అధికారంలోకి రాక ముందు విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ వేంటనే విడుదల చేస్తామని వక్ర బుద్ధి తో మాట్లాడి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నా కాంగ్రెస్ నాయకుల వక్ర బుద్ధి మార్చాలని వక్రతుండాయకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ , సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ కాస్మెటిక్ చార్జీలు విడుదల చేయాలని లేనిపక్షంలో వేలాది మంది విద్యార్థులను సమికరించి కాంగ్రెస్ ప్రభుత్వంపై చావోరేవో తెల్చుకుంటామని సెప్టెంబర్ 2న నల్లగొండ జిల్లాలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ఆందోళనలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో హర్షవర్ధన్ రెడ్డి తరుణ్ కార్తీక్ బాబు సాయి పాల్గొన్నారు.

## ఘనంగా రిటైర్డ్ ఉద్యోగుల జన్మదిన వేడుకలు



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** తిరుమలగిరి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్స్ భవన్ లో "ఆగస్టు మాసపు సామూహిక జన్మదిన వేడుకలు" ఘనంగా జరిగాయి. ఆగస్టు మాసంలో జన్మించిన ఎట్టెం రామచంద్రయ్య, లోకసాని ముకుంద రెడ్డి, విరుగు అనసూయమ్మ, లకావత్ రాజు, వడ్డే సాంబయ్య, పరావస్తు లక్ష్మమ్మలతో కేక్ కట్ చేయించి శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో పలువురు రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కరెంటు షాక్ తో మృతి చెందిన మొలుగూరి నరసయ్య కుటుంబాన్ని ఆదుకుంటాం

### మాజీ సర్పంచ్ రామిని విజయవర్ధన్ రెడ్డి



**నడిగూడెం, అక్షిత న్యూస్:** సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం రత్నవరం గ్రామంలో ఇటీవల కరెంటు షాక్ తో మృతి చెందిన మొలుగురి నర్సయ్య కుటుంబాన్ని ఏ సమయంలోనైనా ఆదుకుంటామని రత్నవరం గ్రామం మాజీ సర్పంచ్ రామిని విజయవర్ధన్ రెడ్డి వారికి తక్షణసాయంగా 10000 రూపాయలు ఇచ్చి వారి చిన్నపిల్లల చదువుల విషయంలో గానీ, కుటుంబ పోషణలో గాని, నేను ముందుంటానని నరసయ్య గ్రామంలో ఏ విషయంలోనైనా ముందుండి గ్రామానికి సేవ చేసిన వ్యక్తి, అతనిని గ్రామస్తులు ఎప్పటికీ మరచిపోకుండా గుర్తుపెట్టుకుంటారని అతను చిరస్మరణీయుడని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నందిగామ రామారావు, కాంపాటి ఉపేందర్, దాట్ల నాగేశ్వరరావు, కలకొండ వీరయ్య, గజ గంటి శ్యాం కుమార్, కాంపాటి ప్రతాప్, దున్న మీనయ్య,మొలుగురి సైదులు, మొలుగూరి కోటయ్య ఆదిమల్ల తిరపయ్య, మొలుగూరి సైదులు మొలుగూరి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డీసిఎంను ఢీ కొని జవాను మృతి



**సూర్యాపేట టౌన్, ఆగస్టు 30, అక్షిత న్యూస్:** ద్విచక్ర వాహనం పై వెళుతూ పక్కగా మరొక వాహనాన్ని దాటుతుండగా ఎదురుగా వస్తున్న డీసిఎం ను ఢీ కొట్టి జవాను మృతి చెందిన సంఘటన శనివారం సూర్యాపేట జిల్లా చివ్వెంల మండల పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...... ఆత్మకూర్ (ఎస్) మండలం ఏనుభాముల గ్రామానికి చెందిన కలకోట్ల శ్రీను (45) సిఆర్ పిఎఫ్ గా మణిపూర్ లో విధులు నిర్వహిస్తున్నాడు. సెలవులు తీసుకొని బుధవారం తన సొంత ఇంటికి వచ్చాడు. శనివారం తన బంధువుల దశ దిన కర్మకు వెళుతున్న క్రమంలో బిబిగుడెం వద్ద వాహనాన్ని ఓవర్ టేక్ చేస్తూ ఎదురుగా వస్తున్న డీసిఎం ను ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు.

## ఈటీపి ప్లాంట్‌కి అనుమతి ఇవ్వవద్దు

**నాగారం అక్షిత న్యూస్:** మండల పరిధిలోని ఈటూరు ఆవాస గ్రామం ప్రగతి నగర్ లో రఘురామ రైస్ ఇండస్ట్రీస్ యాజమాన్యం ఏర్పాటు చేసే ఈ టీ పీ ప్లాంట్ కి అనుమతి ఇవ్వవద్దని గ్రామస్తులు కోరారు. ఈ సందర్భంగా శనివారం గ్రామపంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ టి పి ప్లాంట్ నిర్మాణం సర్వే నంబర్ 127, 128, 138, భూమి లో ఏర్పాటు చేయాలని ప్రయత్నం చేస్తున్నారని అక్కడ ప్లాంట్ నిర్మాణం వలన వ్యర్థ నీరు నిల్వ ఉండి గ్రామంలోకి దుర్గంధం వ్యాపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇండస్ట్రీస్ నుండి వచ్చే వ్యర్థ నీటి దుర్గంధం వలన శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నామని వాపోయారు. ప్లాంట్ నిర్మాణం కొరకు ఇండస్ట్రీస్ వెనకాలే తగినంత స్థలం ఉన్నప్పటికీ నివాస ప్రాంతాల ప్రక్కన ఏర్పాటు చేయడంలో ఆంతర్యం ఏమిటనీ ప్రశ్నించారు. వ్యర్థ నీరు పంట పొలాలకు వదలడం వలన భూసారం దెబ్బతిని పంటలు పండక భూములు బీడు భూములుగా మారే ప్రమాదం ఉందని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రఘురాం ఇండస్ట్రీస్ యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈటీపీ ప్లాంట్ అనుమతిని నిలిపివేసి మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సిబి 125 హార్నెట్, షైన్ 100 డిఎక్స్ లను ఆవిష్కరించిన హెూండా మోటర్‌సైకిల్, స్కూటర్..

### తెలంగాణలో ద్విచక్ర వాహనం కొత్త మోడల్ హెూండా సిబి 125 హార్నెట్

### రూ. 1,12,000/-, హెూండా షైన్ 100 డి ఎక్స్ రూ. 75,950/-




**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** హెూండా మోటర్‌సైకిల్ , స్కూటర్‌ఇండియా(హెచ్‌ఎంఎస్‌ఐ) తమ తాజా ద్విచక్ర వాహన ఆవిష్కరణలు - సరికొత్త హెూండా సిబి 125 హార్నెట్ , హెూండా షైన్ 100 డి ఎక్స్ లను హైదరాబాద్ నగరంలో వైభవంగా విడుదల చేసింది. ఈ భారీ ఆవిష్కరణ కార్యక్రమం కూకట్‌పల్లిలోని నెక్సస్ మాల్‌లో హెచ్‌ఎంఎస్‌ఐ జోనల్ హెడ్ (సేల్స్) సునీల్ రెడ్డి, డీలర్ భాగస్వాములు, ఏరియా సేల్స్ , సర్వీస్ మేనేజర్లు కస్టమర్ల సమక్షంలో జరిగింది.భారతీయ కస్టమర్ల మారుతున్న ఆకాంక్షలకు అనుగుణంగా అత్యాధునిక డిజైన్, అధునాతన సాంకేతికత, ఉన్నతమైన సవారీ అనుభవాలనుఅందించడంలో తమ నిబద్ధతను హెచ్‌ఎంఎస్‌ఐ వెల్లడించింది . తదుపరి తరం రైడర్ల కోసం రూపొందించబడిన హెూండా సి బి 125 హార్నెట్, "రైడ్ యువర్ రిజ్" అనే యువత స్ఫూర్తిని ముందుకుతీసుకువెళ్తోంది. ఇది గోల్డెన్ యూ ఎస్ డి ఫ్రంట్ ఫోర్కులు, కీ-ఆన్-ట్యాంక్ ఇగ్నిషన్ సిస్టమ్, యూ ఎస్ బి ఛార్జింగ్ పోర్ట్ , చురుకైన హ్యాండ్లింగ్ కోసం 5-స్టెప్ అడ్జస్టబుల్ మోనో-షాక్ అబ్జార్బర్ వంటి ఫీచర్లను ఈ విభాగంలో మొట్టమొదటి సారిగా కలిగి వుంది. దాని స్పోర్టీ ఆకర్షణకు తోడు, సిబి 125 హార్నెట్ డి ఎల్ ఆర్ లతో కూడిన సిగ్నేచర్ ట్విన్ ఎల్ ఈడీ హెడ్‌ల్యాంప్, హై-మౌంటెడ్ టర్న్ ఇండికేటర్‌లు, సౌకర్యవంతమైన నావిగేషన్, కాల్స్ , ఎస్ఎంఎస్ హెచ్చరికల కోసం బ్లూటూత్-అనుసంధానిత హెూండా రోడ్‌సింక్‌తో 4.2-అంగుళాల ఎఫ్ టి పి డిస్ప్లేను కలిగి ఉంది.బ్రాండ్ యొక్క ఐకానిక్ కమ్యూటర్ వారసత్వం ముందుకు తీసుకెళ్తూ, హెూండా షైన్ 100 డి ఎక్స్ రోజువారీ రైడర్‌ల కోసం రూపొందించిన తాజా , ప్రీమియం డిజైన్‌ను తెస్తుంది. క్రోమ్ గార్నిషింగ్‌తో కొత్తగా స్టైల్ చేయబడిన హెడ్‌ల్యాంప్, బోల్డ్ బాడీ గ్రాఫిక్స్‌తో ఇంధన ట్యాంక్, పూర్తిగా బ్లాక్ ఇంజిన్ గ్రాబ్ రైల్ మరియు క్రోమ్ మఫ్లర్ కవర్ దీనిలో ప్రధాన ఆకర్షణలు. దీని పొడవైన, సౌకర్యవంతమైన సీటు దీనిని రైడర్ , పిలియన్ ఇద్దరికీ సరైన రోజువారీ సహచరుడిగా చేస్తుంది. ఈ భారీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని కారా ప్రొడక్షన్స్ ఘనంగా నిర్వహించింది.

## ఎరువుల కోసం బారులు తిరిగిన రైతులు



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని పలు ఫెర్టి లైజర్ షాపు ల ముందు రైతులు ఎరువుల కోసం యూరియా కోసం గత నాలుగు ఐదు గంటలుగా బారులు తీరారు. ఈ సీజన్లో వర్షాలు ఆలస్యంగా కోరడంతో రైతన్నలు తమ పంటలను సాగు చేయడం కోసం యూరియా తో పాటు ఎరువుల కోసం మున్సిపల్ కేంద్రానికి వచ్చి పడిగాపులు కాస్తున్నారు. అధికారులు మాత్రం యూరియా కొరత లేదని స్టాక్ ఉందని ప్రకటిస్తున్న వ్యాపారులు మాత్రం కృత్రిమ కొరతను సృష్టిస్తూ బ్లాక్ మార్కెట్కు తరలిస్తున్నారు. కొంతమంది వ్యాపారులు యూరియా స్టాక్ బోర్డులో రాయకుండా ఇతర ప్రాంతాలలో దాచిపెట్టి రైతులకు అధిక ధరలకు అమ్మడమే కాకుండా యూరియా తోపాటు పురుగుల మందు లేదా దుక్కి పిండి తీసుకుంటేనే యూరియా ఇస్తామని లింకు పెట్టడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అసలే ఈ సంవత్సరం వర్షాలు ఆలస్యంగా కురవడంతో పాటు రైతన్నలు కూడా తమ పంట పొలాలను వ్యవసాయ భూములను సాగు చేయడంలో వెనుకడుగు వేయడంతో పాటు వర్షాల కారణంగా రైతులందరూ ఒకేసారి సాగుకు సమాయాత్తం కావడంతో ఇదే ఆధునిక భావించిన వ్యాపారులు తమ ఇష్టానుసారంగా ఎరువులు పురుగు మందులు విత్తనాలను విక్రయిస్తున్నారు. స్థానిక వ్యవసాయ అధికారుల తో పాటు విజిలెన్స్ అధికారులు వచ్చే సమాచారాన్ని వ్యాపారులకు ముందే చేర వేయడంతో వారు జాగ్రత్త పడుతూ అధికారులకు మాత్రం తప్పుడు లెక్కలు చూపించి ఏదో నామమాత్రంగా తనిఖీలు నిర్వహిస్తుండం తో వ్యాపారులు ఆడింది ఆట పాడిన పాటగా నడుస్తున్నది స్థానిక వ్యవసాయ అధికారులు మాత్రం తనిఖీలు చేయకుండా కేవలం ఆఫీసుల కే పరిమితం అవుతున్నారు. రైతులు యూరియా కోసం గంటల కొద్ది నిరీక్షణ చేస్తున్న వారు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తు ఉండడంతో రైతులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ అధికారులతో పాటు మండల స్థాయి అధికారులు కూడా షాపులను ప్రతినిత్యం తనిఖీ చేయడంలో విఫలం అయ్యారు అనేది వాస్తవమని రైతులు తెలిపారు. గంటల తరబడి యూరియా కోసం బారులు తీరిన అధికారులు మాత్రం కనీసం స్పందించడం లేదని వారు తెలిపారు. ప్రభుత్వం మాత్రం యూరియా కొరత లేదని ప్రకటిస్తున్న మండల కేంద్రాల్లో మాత్రం యూరియా కొరతను సృష్టిస్తూ తమ ఇష్టానుసారంగా విక్రయించుకుంటు ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వ్యాపారుల షాపులను ప్రతినిత్యం తనిఖీ చేయాలని వారు కోరారు.

## ఆపదలో ఆదుకునే 108 అంబులెన్స్

### వనపర్తి జిల్లాలో 24 గంటలు సేవలు




**వనపర్తి అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లా వ్యాప్తంగా ప్రజలకు ప్రాణదాయకంగా 108 అంబులెన్స్‌లు సేవలందిస్తున్నాయి. జిల్లాలో ప్రస్తుతం 13 అంబులెన్స్‌లు పనిచేస్తూ రోడ్డు ప్రమాదాలు, గుండెపోటు, స్ట్రోక్, ప్రసవవేదన వంటి అత్యవసర పరిస్థితుల్లో రోగులను సకాలంలో ఆసుపత్రికి చేర్చి అనేక ప్రాణాలను రక్షిస్తున్నాయి.

ప్రతి వాహనంలో ఆక్సిజన్ సిలిండర్లు, కార్డియాక్ మానిటర్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు, అత్యవసర మందులు సిద్ధంగా ఉండడం, %జుమీ% సిబ్బంది అంకితభావంతో స్పందించడం వల్ల రోగుల ప్రాణరక్షణకు ఇది ప్రధాన ఆయుధంగా మారింది.

పేద, ధనవంతుడు అనే తేడా లేకుండా అందరికీ ఉచితంగా అందుతున్న ఈ సేవను ప్రజలు ప్రశంసిస్తున్నారు. "ఒక కాల్‌తో అంబులెన్స్ మా ఇంటి వద్దకు చేరుకోవడం జీవనాధారం" అని స్థానికులు పేర్కొన్నారు.

జిల్లా ఆరోగ్య అధికారులు తెలిపినట్లుగా, గత కొన్ని నెలల్లో వేలాది అత్యవసర కేసులకు 108 అంబులెన్స్ ద్వారా సహాయం అందించబడింది. గర్భిణీ స్త్రీల సురక్షిత ప్రసవాలు, రోడ్డు ప్రమాదాల ప్రాణరక్షణ, హృద్రోగులకు తక్షణ చికిత్సలో కీలకపాత్ర పోషించింది.

"ఒక కాల్ %-% ఒక ప్రాణం %-% ఒక ఆశ" అనే నినాదాన్ని నిజం చేస్తూ, వనపర్తి జిల్లాలో 108 అంబులెన్స్ సేవలు ప్రజలకు విశ్వాసం, భరోసా, జీవనాధారంగా నిలుస్తున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో సేవలను వినియోగించుకోవాలని జిల్లా మేనేజర్ మెహబూబ్ సూచించారు.